www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 అనంతపురం


శుక్రవారం 25 ఆగస్టు 2017

జయహే గణనాయకా!



కొలువుదీర్చడానికి విగ్రహాన్ని తీసుకెళ్తున్న భక్తులు

వివరాలు 12 లో



నేడు వినాయక చవితి

జిల్లాలో గణనాథుడి ఉత్సవాలకు సర్వం సిద్ధం

కిటకిట : పండుగ సామగ్రి కోసం వచ్చిన ప్రజలతో రద్దీగా ఉన్న అనంతపురంలోని పాతూరు మార్కెట్





విఘ్న నాయకుడు వినాయకుడు.. ఆయన పుట్టిన రోజు వేడుకే వినాయక చవితి. శుక్రవారం ఆ పర్వదినం. జిల్లా వ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలతో సందడి మొదలుకానుంది. ఉండ్రాళ్లయ్యాను కొలువుదీర్చడానికి అన్ని పట్టణాల్లో ఇప్పటికే మంటపాలు సిద్ధం చేశారు. అనంతపురం నగరంతోపాటు, వివిధ పట్టణాలు, పల్లెల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవ మూర్తులను ప్రతిష్ఠించనున్నారు. ఇప్పటికే వివిధ వాడల్లో, నాలుగు రోడ్ల కూడళ్లలో, కాలనీల్లో, అపార్టుమెంట్లలో వినాయక మంటపాలు ఏర్పాటు చేసి, విగ్రహాలను తెచ్చి సిద్ధం చేశారు. శుక్రవారం ఉదయం నుంచి శాస్త్రోక్తంగా పూజలు ఆరంభించనున్నారు. ఈ ఏడాది అనంతపురం నగరంలో వెయ్యికి పైగా విగ్రహాలు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మరో 700 విగ్రహాల వరకు నెలకొల్పుతున్నారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు కొనసాగేలా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.

వెంటాడిన సర్వర్ సమస్య

- మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అంతరాయం
- ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులకు తప్పని అవస్థలు
- శెట్టూరు, రొద్దంలో రోడ్డెక్కిన అన్నదాతలు
- వేరుశనగ కాయలు తీసుకున్న వారికి మొండిచేయి
- విత్తనకాయలు తీసుకున్నా.. వర్షాభావంతో సాగు చేయని దుస్థితి
- అయినా రైతుల మొర పట్టించుకోని అధికారులు

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీని సర్వర్ సమస్య వెంటాడుతోంది. గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకటించి ఆమేరకు ఆయా గ్రామాల రైతులు పంపిణీ కేంద్రాలకు రావాలని సూచించారు. దీంతో ఆయా గ్రామాల రైతులు మంగళవారం ఉదయం 8 గంటలకే పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. అయితే సర్వర్ సమస్య వారికి ఇబ్బంది కలిగించింది. మధ్యాహ్నం వరకు బాగానే పనిచేసినా.. మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సర్వర్ పూర్తిగా బంద్ అయింది. వరుసగా మూడో రోజు సర్వర్ సమస్య ఉత్పన్నం కావడంతో అటు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు మూడు గంటలపాటు క్యూలో నిల్చోలేక మహిళలు, వృద్ధులు అవస్థలు పడ్డారు.



రొద్దంలో ధర్నా చేస్తున్న రైతులు

వివరాలు 2 లో

క్విట్ ఇండియా చారిత్రక ఘట్టం

- అదే సంకల్పంతో అభివృద్ధికి పాటుపడదాం
- అధికారులు ఆ దిశగా పయనించాలి
- సంకల్ప పర్వ వేడుకల్లో మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత

16



మాట్లాడుతున్న మంత్రి కాలవ

అనంతను వణికిస్తున్న విషజ్వరాలు..

- ఆందోళనలో ప్రజలు..
- సర్వజనాస్పత్రికి రోగుల క్యూ..
- రోజూ 2000 మంది వస్తున్న వైనం..
- జ్వర పీడితులే అత్యధికం..
- ఆస్పత్రిలో సిబ్బంది కొరతతో ఇబ్బంది..
- ఎక్స్‌రే కోసం గంటల తరబడి నిరీక్షణ..



8

పెనుకొండ ఆర్ఐ ప్రభావతి సస్పెన్షన్

6

'ప్రత్యామ్నాయం' కోసం

రోడ్డెక్కిన అన్నదాతలు

వేరుశనగ తీసుకున్న రైతులకు మొండిచేయి

విత్తనకాయలు తీసుకున్నా.. సాగుచేయని రైతులు

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం బారులు తీరిన వైనం

కళ్యాణదుర్గం: ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులు రోడ్డెక్కిన ఉదంతమిది. వర్షాభావంతో వేరుశనగ పంట సాగుచేయలేని రైతులను ఆదుకునేందుకు వందశాతం సబ్సిడీతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ విత్తనాలందజేస్తున్న విషయం విదితమే. ఆ విత్తనాల కోసం అన్నదాతలు బా రులు తీరుతున్నారు. ఒక్కో రైతుకు 25కిలోల ఉలవలు, కొర్రలు, అలసందలు, 5కేజీల సజ్జలు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే మండల కేంద్రమైన శె ట్టూరులో గురువారం ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా విత్తన పంపిణీ చేపట్టారు. 25కిలోల ఉలవలకు గాను కేవలం 5కేజీలు మాత్రమే ఇస్తామని అధికారులు చెప్పడంతో రైతన్నలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటిదాకా 25కిలోలు చొప్పున ఇచ్చి, ఈ రోజు మాత్రం 5కిలోలే ఇస్తామనడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తూ పలు గ్రామాల రైతులు ఆందోళనబాట పట్టారు. విత్తన పంపిణీ కేం ద్రం వద్ద కొద్దిసేపు బైఠాయించి అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని.. ధర్నా చేపట్టారు. విత్తనం నిల్వలు తక్కువగా ఉన్నాయని, విత్తనాలు సరిపడినన్ని రాగానే అర్హులైన రైతులకు పంపిణీ చేస్తామని అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. కాగా, కేవలం 25కిలోల ఉలవలు మాత్రమే ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తీవ్ర వర్షాభావంతో వేరుశనగ విత్తనాలు సాగుచేయలేక, బీళ్లు పెట్టుకున్నామని, ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వకపోతే ఎలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. సాగు విస్తీర్ణంతో నిమిత్తం లేకుండా హెక్టారుకు 25కిలోల విత్తనాలు చొప్పున పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఉలవల పంపిణీకి సర్వర్ సమస్య

నిరసన తెలిపిన రైతులు

హిందూపురం టౌన్: ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చే స్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలయిన ఉలవలకు గురువారం కూడా సర్వర్ స మస్య తలెత్తడంతో రైతన్నలు ఆందోళన చేశారు. రెండో రోజు సర్వర్ మొరాయించడంతో వెనక్కు వెళ్లిన రైతులతోపాటు వందలాది ఇతర రైతులు గూడా గురువారం డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ఉదయం నుంచే ఉలవల కోసం బారులు తీరారు. మధ్యాహ్నం వరకు సాఫీగా సాగిన పంపిణీ అనంతరం సర్వర్ మొరాయించడంతో ఉదయం నుంచి క్యూలో నిల్చున్న రైతులు తీవ్ర నిరాశ చెందారు. రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడానికి వారు సిద్ధమవుతుండగా విషయం తెలుసుకున్న వన్‌టౌన్ సీఐ ఈదుర్‌బాషా, ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి వారికి సర్దిచెప్పారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రోజుకు రెండు పంచాయతీలు చొప్పున ఇవ్వాలని, ప్రతి రైతుకు 25కేజీలు చొప్పున సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో శనివారం నుంచి రెండు పంచాయతీలకు చొప్పున ఇస్తామని వ్యవసాయాధికారులు ఇమ్రాన్, శంకర్‌ప్రసాద్ హామీ ఇచ్చారు. అనంతరం రైతులను అక్కడి నుంచి పోలీసులు పంపించేశారు.

వెంటాడిన సర్వర్ సమస్య

మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అంతరాయం

రైతులకు తప్పని అవస్థలు

అనంతపురం కలెక్టరేట్: ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీని సర్వర్ సమస్య వెంటాడుతోంది. ఐదోరోజు గురువారం కూడా జిల్లా వ్యాప్తంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకటించి ఆమేరకు ఆయా గ్రామాల రైతులు పంపిణీ కేంద్రాలకు రావాలని సూచించారు. దీంతో ఆయా గ్రామాల రైతులు మంగళవారం ఉదయం 8 గంటలకే పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. అయితే సర్వర్ సమస్య వారికి ఇబ్బంది కలిగించింది. మధ్యాహ్నం వరకు బాగానే పని చేసినా.. మధ్యాహ్నం 1.30 నుంచి సాయం త్రం 4.30 గంటల వరకు సర్వర్ పూర్తిగా బంద్ అయింది. వరుసగా మూడో రోజు సర్వర్ సమస్య ఉత్పన్నం కావడంతో అటు రైతులు, ఇటు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు మూడు గంటలపాటు క్యూలో నిల్చోలేక మహిళలు, వృద్ధులు అవస్థలు పడ్డారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు శ్రద్ధ చూపకపోవడం మూలంగానే పదే పదే సర్వర్ డౌన్ అవుతోందనే అభిప్రాయాలు వ్యక్తవుతున్నాయి. దీనిపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు సర్వర్ బంద్ కావడంతో మరో మూడు గంటలు అదనంగా పంపిణీ కొనసాగించి రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు అందించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా 3277 మంది రైతులకు 477.9 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు అందించారు. ఇప్పటి వరకు 11,865 మంది రైతులకు 2162.96 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశారు. వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యామ్నాయ విత్త న పంపిణీ ఉండదని జేడీఏ శ్రీరామమూర్తి తెలిపారు. శనివారం నుంచి నిర్దేశించిన తేదీల్లో యథావిధిగా విత్తన పంపిణీ కొనసాగుతుందన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతుల ధర్నా

పంపిణీ చేయలేమంటూ అధికారుల నిరసన



రోడ్డుపై బైఠాయించిన మహిళా రైతులు

రొద్దం: ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాల కోసం గురువారం రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఉలవలు, అలసంద విత్తనాల కోసం మండలంలోని నలుమూలల నుంచి రైతులు, మహిళారైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మధ్యాహ్నం వరకు విత్తన పంపిణీ సజావుగా సాగింది. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి సర్వర్ పనిచేయలేదు. దీంతో ఉదయం నుంచి క్యూలో నిల్చుని అన్నపానీయాలు లేకుండా నిరీక్షించిన రైతులు వ్యవసాయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ పావగడ-పెనుకొండ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. వాహన రాకపోకలను స్తంభింపజేశారు. ప్రతిరోజూ మధ్యాహ్నం నుంచి సర్వర్ పనిచేయడం లేదంటూ వెనక్కు పంపుతారా అంటూ వ్యవసాయ సిబ్బందిని నిలదీశారు. దీంతో రైతులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇలా అయితే పంపిణీ చేయలేమంటూ వ్యవసాయశాఖ సిబ్బంది కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఉదయం 8గంటలనుంచి తిండి తిప్పలు లేకుండా పనిచేస్తున్నా రైతులకు కనికరం లేకతోతే ఎలా అని వాపోయారు.

పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులకు సర్దిచెప్పారు. జమేదార్ నరసింహులు, సిబ్బంది మనోహర్, వాహన రాకపోకలు యథావిధిగా కొనసాగేలా చూశారు. రైతులను రోడ్డుపై నుంచి కార్యాలయం వద్దకు తీసుకెళ్లి వ్యవసాయ సిబ్బందితో మాట్లాడారు. శనివారం పంపిణీ సక్రమంగా నిర్వహించేలా చూస్తామని చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. రైతులు శాంతించి తమ గ్రామాలకు వెళ్లిపోయారు.

శనివారం 8 కౌంటర్లు ఏర్పాటు చేస్తాం

శనివారం ఎనిమిది కౌంటర్లు ఏర్పాటుచేసి సక్రమంగా పంపిణీ జరిగేలా చూస్తామని ఏఈఓ మోహన్‌రెడ్డి, సిబ్బంది రైతులకు తెలియజేశారు.

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం తెల్లవారుజామున శ్రీసీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులకు ఊంజల సేవ నిర్వహిస్తారు. 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 25 శుక్రవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.



మినీ లోకం



మొరాయించిన సర్వర్

పెనుకొండ: సర్వర్ మొరాయించడంతో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీకి మూ డో రోజు కూడా అంతరాయం కలిగింది. రెండో రోజు సర్వర్ మొరాయించడంతో వెనక్కు వెళ్లిన రైతులతోపాటు వందలాది ఇతర రైతులు గురువారం వ్యవసాయ కార్యాలయానికి చేరుకుని బారులు తీరారు. మధ్యాహ్నం వరకు సాఫీగా సాగిన పంపిణీ అనంతరం సర్వర్ మొరాయించడంతో ఆగిపోయింది. దీంతో ఉదయం నుంచి క్యూలో నిల్చున్న రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. వీరికి 31న పంపిణీ చేస్తానని ఏఓ సోమశేఖర్ తెలిపారు. గురువారం 260 మంది రైతులకు 60క్వింటాళ్ల అలసందలు, 126మందికి 46క్వింటాళ్ల ఉలవలు పంపిణీ చేసినట్లు ఏఓ తెలిపారు. ఈనెల 28న రాంపురం, శెట్టిపల్లి, కొండంపల్లి, 29న అడదాకులపల్లి, పెనుకొండ, గోనిపేట, 30న గుట్టూరు, నాగలూరు, దుద్దేబండ, మావటూరు, ఎర్రమంచి, మునిమడుగు గ్రామాలకు పంపిణీ చేస్తామన్నారు.



విత్తనాల కోసం బారులుతీరిన మహిళా రైతులు

సాదాసీదాగా జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

అధికారుల ఉపోద్ఘాతాలకే సమయమంతా వృథా

బిల్లుల చెల్లింపులో ఆలస్యంపై సమాధానం కరువు

వ్యవసాయాధికారులను నిలదీసిన వైనం

కోరం లేక సాంఘిక సంక్షేమ సమావేశం వాయిదా

అనంతపురం జిల్లాపరిషత్తు: జిల్లాపరిషత్తు స్థాయీసంఘ సమావేశాలు గురువారం సాదాసీదాగా జరిగాయి. సభ్యులు స్థానిక సమస్యలపైనే నిలదీయడం, అధికారులు అదేస్థాయిలో సమాధానాలివ్వడం పరిపాటిగా మారింది. తాజా సమావేశంలో సభ్యులడిగిన ఉపాధి బిల్లులు, గ్రామాల్లో వేసిన బోర్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో ఆలస్యంపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోవడం గమనార్హం. దీన్ని బట్టి వివిధ శాఖల అధికారులు జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలను తక్కువ గా అంచనా వేస్తున్నారనే విషయం స్పష్టమవుతోంది. మరోవైపు ఉన్నతాధికారులు సంబంధింత అంశం గురించి మాట్లాడడానికి, చేపట్టిన అభివృద్ధి గు రించి చెప్పడానికే అధిక సమయం తీసుకుంటున్నారు. గురువారం జిల్లా పరిషత్‌లో ఆర్థిక, ప్రణాళిక, పనులు(స్థాయీ సంఘం-1,7), గ్రామీణాభివృద్ధి(స్థాయీ సంఘం-2), విద్య, వైద్యం(స్థాయీ సంఘం-4), వ్యవసాయం(స్థాయీ సంఘం-3), సాంఘిక సంక్షేమం(స్థాయీ సంఘం-6), స్త్రీ సంక్షేమం, పరిరక్షణ(స్థాయీ సంఘం-5) అంశాలపై సమావేశాలు ర్వహించారు. తొలుత జడ్పీ ఛైర్మన్ చమన్‌సాబ్ అధ్యక్షతన ఆర్థిక, ప్రణాళిక, పనుల అంశంపై నిర్వహించిన సమావేశంలో జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఉపోద్ఘాతాలకే సమయమంతా వృథా

సోమందేపల్లి జడ్పీటీసీ వెంకటరాముడు తాగునీటి సమస్యను లేవనెత్తారు. కంబదూరు జడ్పీటీసీ రామ్మోహన్‌చౌదరి మాట్లాడుతూ... మండల పరిధిలోని వైసీపల్లిలో తాగునీటి కోసం బోర్లు వేశామని, కానీ బిల్లులు రాలేదన్నారు. పరిగి జడ్పీటీసీ, మరో సభ్యుడు మాట్లాడుతూ... బోర్లకు వేసిన బిల్లుల సమస్యపైనే మాట్లాడారు. ఇందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నుంచి సరైన సమాధానం రాలేదు. స్థానిక సమస్యలకు పంచాయతీ నిధులు వాడుకోవాలన్నారు. అక్కడ అలాంటి పరిస్థితి లేదని సభ్యులు చెప్పడంతో... మాట్లాడి పరిష్కరిస్తానని ఎస్ఈ వివరించారు. కాగా.. సభ్యులడిగిన ప్రశ్నల సమయం కంటే.. ఎక్కువ సేపు ఆర్‌డబ్ల్యూఎస్ పనితీరు గురించి ఎస్ఈ చెప్పడం గమనార్హం. అక్కడున్న నలుగురు జడ్పీటీసీలకు అంత ఉపోద్ఘాతం అనవసరమేనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అనంతరం డ్వామా పీడీ నాగభూషణం కూడా అ దే రీతిలో... తమ శాఖ గురించి చెప్పుకొచ్చారు. అనంతరం కంబదూరు జడ్పీటీసీ రామ్మోహన్‌చౌదరి మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాల్లో ఉపాధి బిల్లులు త్వరగా అందుతున్నాయని, కానీ ఇక్కడ రెండు నెలల నుంచి ఒక్కోసారి ఐదునెలల వరకు ఎదురు చూడాల్సి వస్తోందన్నారు. ఇందుకు డ్వామా పీడీ పొం తన లేని సమాధానమిస్తూ.. ఉపన్యాసరీతిలో చెప్పుకురావడం గమనార్హం. ఆయన శాఖ అభివృద్ధి గురించే ఎక్కువగా మాట్లాడారు. అంతేకాక ఆ రెండు శాఖలతోనే ఆ సమావేశం ముగిసింది. అనంతరం గ్రామీణాభివృద్ధి అంశంపై జరిగిన సమావేశందీ ఇదే పరిస్థితి. గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కల(అవెన్యూ ప్లాంటేషన్) సమస్యపై సభ్యులు ప్రశ్నించారు. రెండు, మూడు పంచాయతీలకు ఒక ట్యాంకర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు స్పందిస్తూ... ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. అనంతరం విద్య, వైద్యం అంశంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలల ప్రహరీగోడలు, గ్యాస్ విధానం, ప్రభుత్వాసుపత్రుల్లో గర్భిణీల సమస్యలు తదితర అంశాలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. సమస్యల పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు సమాధానాలిచ్చారు.

వ్యవసాయంపై నిలదీత..

జడ్పీ వైస్‌ఛైర్మన్ సుభాషిణమ్మ అధ్యక్షతన వ్యవసాయం అంశంపై సమావేశం జరిగింది. ఇందులో వ్యవసాయాధికారుల తీరుపై సభ్యులు నిలదీశారు. చిలమత్తూరు జడ్పీటీసీ లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ... రెయిన్‌గన్స్‌తో అధికారులే లబ్ధిపొందుతున్నారన్నారు. ఏఓలపై పట్టు సాధించడంలేదని జేడీని ఉద్దేశించి అన్నారు. ఐదేళ్ల నుంచి పనిచేస్తున్నా సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదన్నారు. హార్టికల్చర్ తదితర సమస్యలపై సభ్యులు ప్రశ్నించారు.

సమావేశానికి ఎమ్మెల్సీ హాజరు

నార్పల జడ్పీటీసీ ఆలం శిరీష అధ్యక్షతన స్త్రీ సంక్షేమం, పరిరక్షణ అంశంపై జరిగిన సమావేశానికి ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి హాజరయ్యారు. జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలకు ఎమ్మెల్సీ స్థాయి ప్రజాప్రతినిధి హాజరు కావడం ఇదే తొలిసారి. సభ్యులు పలు సమస్యలపై ప్రశ్నించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ... ఐసీడీఎస్ అధికారులు అలసత్వం వీడి సమస్యలపై స్పందించాలన్నారు. ఉద్యోగులు, సిబ్బంది సరిగా ఉండడం లేదనే విమర్శలున్నాయన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

కోరం లేక సాంఘిక సంక్షేమ సమావేశం వాయిదా...

జడ్పీటీసీ యశోదాబాయి అధ్యక్షతన జరగాల్సిన సాంఘిక సంక్షేమ సమావేశం కోరం లేక వాయిదాపడింది. సభ్యులతో పాటు అధ్యక్షురాలూ సమావేశానికి గైర్హాజరయ్యారు. ఒకే సభ్యుడు హాజరు కావడంతో కోరం లేక సమావేశం వాయిదా వేశారు.

మేం ఒప్పుకోం

శింగనమల చెరువులో నిమజ్జనం వద్దు: విప్ యామినీబాల, మత్స్యకారులు

బుక్కరాయసముద్రం: శింగనమల చెరువులో వినాయక నిమజ్జనానికి తాము అంగీకరించే ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్ యామినీబాల, స్థానిక మత్స్యకా రులు స్పష్టం చేశారు. ఈ ఏడాది తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) కు నీరు విడుదల చేయకపోవడంతో వినాయక నిమజ్జనం చేయడానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు శింగనమల చెరువులో ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఈ చెరువులో నిమజ్జనం చేయవద్దని విప్ యామినీబాల, చెరువు మ త్స్యకారులు, చెరువు ఆయకట్టు సంఘాల సభ్యులు, శింగనమల మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చెరువులో ఇటీవలే 30లక్షల చేప పిల్లలను విడిచారన్నారు. ఇలాంటి సమయంలో నిమజ్జనం చేస్తే విషవాయువులతో నీరు కలుషితమై చేప పిల్లలు చనిపోతాయని మత్స్యకారులు తమ దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. చెరువులో నీళ్లు కూడా తక్కువగా ఉన్నాయన్నారు. ఇక్కడ నిమజ్జనానికి మండల ప్రజలు అంగీకరించడం లేదని, దీంతో వారికి తాను కూడా మద్దతు తెలుపుతున్నానన్నారు. పీఏబీఆర్, లేదా ఇతర చెరువుల్లో నిమజ్జనం చేసుకోవాలని పోలీసులకు, రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శింగనమల చెరువులో రూ.30 కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంకు నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలుగా ప్రభుత్వం నుంచి ఈ నెల 29న చెరువు పరిశీలనకు అధికారుల బృందం రానున్నదన్నారు. అదే రోజు నిమజ్జనం ఉంటే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. కాబట్టి జిల్లా అధికారులు గమనించి మరో చోట నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని కోరారు.

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR
ANANTAPURAMU - 515 002

e-procurement Notice

S. No.	NIT No.	Name of the work	ECV (Rs. in lakhs) Approx. Value
1.	09/JNTUA/Registrar/ 2017-18 Dated 07.08.2017	Repairs to Chitravathi Guest House in JNTUA, Ananthapuramu	5.00

Further details can be seen at e-procurement market place i.e., www.tender.apeprocurement.gov.in

REGISTRAR

పేదల అభ్యున్నతే ఆర్డీటీ లక్ష్యం

కళ్యాణదుర్గం రూరల్ : పేదల అభ్యున్నతి కోసమే ఆర్డీటీ సేవలు అందిస్తోందని ఆసంస్థ కన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ సాగరమూర్తి పేర్కొన్నారు. మండల పరిధిలోని కాపర్లపల్లిలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్మించిన పక్కా గృహాల ప్రారంభోత్సవానికి జడ్పీటీసీ కొల్లాపురప్ప, కన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ సాగరమూర్తి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అక్కులప్ప, రీజనల్ డైరెక్టర్ నారాయణరెడ్డి, స్పెయిన్ బృంద సభ్యులు పాల్గొన్నారు. మొదటగా స్పెయిన్ బృంద సభ్యులు లూయిపాశ్చర్ పక్కా గృహాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పేదల కోసం 70వేల ఇళ్లు నిర్మించి ఇచ్చామన్నారు. ఇంకా 8వేల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, త్వరలోనే వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎల్ లక్ష్మయ్య, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

కళ్యాణదుర్గం టౌన్: మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టి కృషితో ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయలంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి వేగాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని, అయితే వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. అనంతరం అజెండాలో ఐదు అంశాలను ప్రవేశపెట్టగా, వాటన్నింటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇదే తరుణంలో రోడ్ల విస్తరణలో భాగంగా ఎలాంటి పరిహారం పొందకుండా సొంత ఆస్తిని కోల్పోయిన కొందరు బాధితులు తమకు ము న్సిపల్ కాంప్లెక్స్‌లో దుకాణాల కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కాంప్లెక్స్ నిర్మాణంపై ఒక్క అడుగు కూడా ప్రగతి పడకపోవడంతో తాము రెండున్నరేళ్ల పాటు దుకాణాలను కోల్పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయని, హామీ మాత్రం అమలుకు నోచుకోవడం లేదని కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే వద్ద ఆవేదనను వెలిబుచ్చారు. అయితే ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ కూడా త్వరలోనే బాధితుల సమస్యను పరిష్కరిస్తామని, కోర్టు అవాంతరాల కారణంగా ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో ఆలస్యమవుతోందని వివరించారు. ఇదే తరుణంలో కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్ స్థానంలో హాజరైన భర్త బాధితులపై దురుసుగా ప్రవర్తించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా ఓ కౌన్సిల్ సమావేశంలో ఇలాగే వ్యవహరించి రసాభాసకు కారణమయ్యారన్న విమర్శలు కూడా ఉన్నాయి. అయితే ఎమ్మెల్యే హెచ్చరికలను బేఖాతరు చేస్తూ కౌన్సిలర్ భర్తలే కౌన్సిల్ సమావేశాల నుంచి కార్యాలయంలో కూడా హడావిడి చేస్తుండడంతో అధికారులు సైతం విసుగుచెందుతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో కొందరు కౌన్సిలర్లతో పాటు వారి భర్తలకు, వారి అనుచరులకు కార్యాలయంలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బంది నమస్కారం పెట్టలేదని మందలిస్తుండడం తో సిబ్బందిలో కూడా సహనం సన్నగిల్లుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలు త్వరగా ముగిసినా, స్వపక్షంలోనే విపక్షాలు, కోరం కోసం ఎదురుచూపులు, భర్తల దురుసు ప్రవర్తనలతో మున్సిపల్ పరిపాలన గాడి తప్పుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటాం

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 50, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : జయజానకి నాయక , **వెంకటేశ్వర** : నేనే రాజు నేను మంత్రి, **నూర్‌ముబారక్** : ఫిదా

పాఠశాల కరస్పాండెంట్లపై దాడి అమానుషం

బంద్ ప్రశాంతం: ఆర్డీఓకు వినతి



ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: కరస్పాండెంట్లపై దాడికి నిరసనగా గురువారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉద్దేశపూర్వకంగానే విద్యార్థి సంఘాలు దాడి చేశాయని, ఇది అమానుషమని ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకుడు రమేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం ప్రైవేట్ పా ఠశాలల యాజమాన్యం పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చారు.

అనంతరం వారు మాట్లాడుతూ కర్నూలులో విద్యార్థిని మృతికి పాఠశాల యాజమాన్యమే కారణమంటూ విద్యార్థి సంఘాలు అనవసరమైన రాద్ధాంతం చేసి సర్దిచెప్పబోయిన ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులపై దాడిచేయడం ఎంతవరకు న్యాయమన్నారు. అటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓ ఏఎస్ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం చైతన్యబాబు, జయం ఫణీంద్ర, జ్ఞానభారతి రమేష్‌బాబు, శివలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను గురువారం మూసివేశారు. కర్నూలు జిల్లాలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై విద్యార్థి సంఘాలు దాడులు చేయడం సమంజసం కాదని పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా పాఠశాలలపై దాడులు చేయడం మంచిది కాదని, దీంతో విద్యకు ఆటంకంగా మారుతాయన్నారు. పాఠశాలలపై దాడులు చేసే విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సభ్యులు అరుణ, రాజు, నారాయణస్వామి తదితరులు పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతన్నల క్యూ



విత్తనాల కోసం క్యూలో వేచిఉన్న రైతులు

కళ్యాణదుర్గం రూరల్ : సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వేరుశనగ సాగు వైపు మొగ్గుచూపని రైతులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీచేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాల కోసం క్యూ కడుతున్నారు. స్థానిక మార్కెట్ యార్డులో గురువారం పెద్దఎత్తున విత్తనం కోసం తరలివచ్చారు. 174మంది రైతులకు 43.5క్వింటాళ్ల ఉలవలు, 15మంది రైతులకు 3.75క్వింటాళ్ల పెసలు పంపిణీచేశారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రత్యామ్నాయ విత్తనాల సాగుతో లబ్ధి పొందవచ్చన్న వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు పెద్దఎత్తున పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకోవడం, యథావిధిగా సర్వర్ మొరాయించడంతో ఇబ్బందులు తప్పడం లేదు. శనివారం కళ్యాణదుర్గం రైతులకు విత్తనం పంపిణీ చేస్తామని ఏఓ జగదీష్ తెలిపారు.

అధికారుల తీరుపై మండిపడ్డ సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

శెట్టూరు: ట్రాన్స్‌కో అధికారులు వేలాది రూపాయలు చెల్లిస్తేనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని చెప్పిన ట్రాన్స్‌కో సిబ్బందిపై చర్యలు ఎందుకు చేపట్టలేదని ఐదుకల్లు సర్పంచ్ రామాంజినేయులు సర్వసభ్య సమావేశంలో తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిమ్మక్క అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఐదుకల్లు సర్పంచ్ మాట్లాడుతూ ఐదుకల్లులో పనిచేస్తున్న లైన్‌మెన్ రూ.5వేలు ఇస్తేనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేస్తామన్న పలుమార్లు ఏఈ నాగేంద్రబాబుకు ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు చేపట్టలేదని ఏఈను ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన ఏఈ మాట్లాడుతూ లైన్‌లైన్ అ క్రమాలపై ఇప్పటికే డీఈఈ దృష్టికి తీసుకెళ్లామన్నా రు. చింతర్లపల్లి ఎంపీటీసీ జయమ్మ మట్లాడుతూ తమ గ్రామంలో ఆరునెలలుగా తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. శ్రీరామిరెడ్డి నీటిని కూడా నాలుగు రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ప్రశ్నించారు. నిధులు మంజూరు కాగానే సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సుబ్బరాయుడు పేర్కొన్నారు. వైస్‌ఎంపీపీ బొమ్మయ్య మాట్లాడుతూ పంట పొలాలపై అడవి పందులు దాడులు చేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించే పరిహారం పంపిణీలో అటవీశాఖ అధికారులు ఆలస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు సమస్యలపై స మావేశంలో చర్చించి ముగించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంఈఓ శ్రీధర్, ఏపీఎం నీలారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి ఉమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చిరుతదాడిలో ఆవుదూడ మృతి

శెట్టూరు: మండల పరిధిలోని బొచ్చుపల్లిలో ఇంటి సమీపంలో కట్టేసిన లేగ దూడపై చిరుత దాడిచేసి చంపేసిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితురాలు చిత్తక్క తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఇంటి సమీపంలో ఆవు దూడను కట్టేసి నిద్రిస్తుండగా, రాత్రి సమయంలో చిరుత దూడపై దాడిచేసి చంపేసిందన్నారు. దీంతో తాను రూ. 8వేల వరకు ఆర్థికంగా నష్టపోయానని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు. వారం క్రితం గ్రామంలోని గొల్ల నాగప్పకు చెందిన గొర్రెల మందపై చిరుత దాడిచేసిన సంఘటన మరువక ముందే మరో లేగ దూడపై దాడిచేయడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు వన్యమృగాల బారినుంచి తమను కాపాడాలని కోరుతున్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామసభ

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామసభను నిర్వహించారు. తహసీల్దార్ వెంకటశేషు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు గ్రామసభను ఏర్పాటుచేసి గ్రామస్తులతో చర్చించారు. మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని, అలాగే ఆర్డీటీ వారు కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

భజన మందిరం కూల్చివేసిన వారిపై చర్యలు చేపట్టాలి

కుందుర్పి: హిందూపురంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కన్యకా పరమేశ్వరి అమ్మవారి ధ్వంసంచేయడంతో పాటు భజన మందిరం కూల్చిన వారిపై చర్యలు చేపట్టాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంజుండప్ప పేర్కొన్నారు. గురువారం ఆర్యవైశ్య సంఘం నాయకులు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఎంతో బాధాకరమన్నారు. ఇందుకు కారణమైన అదుపులోకి తీసుకుని శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్యులు రామాంజినేయులు, సుబ్బయ్య, మారుతి, సుబ్బు, నాగేంద్ర, గోవిందరాజులు, నాగరాజు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

భూ వివరాలు సరిచూసుకోండి

కళ్యాణదుర్గం రూరల్: రైతులకు సంబంధించిన భూ వివరాలను సరిచూసుకోవడానికి రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని మానిరేవు గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో భూ సర్వేకు సంబంధించి నాలుగు అర్జీలు, పాసు పుస్తకాల్లో పేర్ల నమోదు, తారుమారుకు సంబంధించి ఎనిమిది అర్జీలు, పాసుపుస్తకాల్లో యాజమాన్యం మార్పుకు సంబంధించి రెండు అర్జీలు వచ్చాయన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

కళ్యాణదుర్గం టౌన్: పట్టణంలోని వెంకటేశ్వర ధియేటర్ సమీపంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి అంగన్‌వాడీ కేంద్రం.1లో గురువారం సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మమత, మల్లేశ్వరి సంప్రదాయబద్ధంగా వారికి సామూహిక సీమంతాలను నిర్వహించి పూలు, పండ్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సాంప్రదాయాలకు, తల్లిబిడ్డల ఆరోగ్యానికి ఐసీడీఎస్ పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ఆందోళన


అధికారులతో వాగ్వాదానికి దిగిన రైతులు

శెట్టూరు: ప్రభుత్వం పంపిణీచేసే సబ్సిడీ వేరుశనగ తీసుకోని రైతులకు వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీచేస్తున్నారు. అయితే గత రెండు రోజుల పంపిణీలో విస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు 25కిలోల విత్తనాన్ని పంపిణీచేశారు. గురువారం మాత్రం విస్తీర్ణం బట్టి ఒక ఎకరాకు 5కిలోలు, 2ఎకరాలకు 10కేజీలు, ఆపైన ఉంటే 25కేజీలు అందజేస్తామని నిబంధనలు విధించడంతో ఆగ్రహించిన అన్నదాతలు ఒక్కసారిగా రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. సుమారు మూడు గంటలపాటు రోడ్డుపైనే నిరసన వ్యక్తం చేశారు. ధర్నా చేపట్టిన రైతులకు వైసీపీ నాయకులు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అధికారులకు ప్రణాళికలు లేకపోవడంతో రోజుకో నిబంధనలు విధిస్తూ రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలి చేసుకుని జీవనం సాగించే రైతులు పనులకు వెళ్లకుండా కార్యాలయానికి వస్తే సర్వర్ పనిచేయడం లేదని ఒకరోజు, స్టాకు లేదని మరో రోజు చెబితే ఏమిటని రైతులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఓ దిలీప్‌కుమార్ రైతుల వద్దకు చేరుకుని ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకే ప్రత్యామ్నాయ విత్తనాలను అందజేస్తామని తెలిపారు. అయితే రైతులు అందుకు ఒప్పుకోకపోవడంతో గందరగోళం నెలకొంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ విత్తనాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైసీపీ నాయకులు సోమనాథ్‌రెడ్డి, ఎంఎస్ హనుమంతరాయుడు, హరినాథ్‌రెడ్డి, ఆనందప్ప పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

మృతుడి కుటుంబానికి తక్షణ సాయం అందజేత

రాయదుర్గంరూరల్ : బొమ్మక్కపల్లి గ్రామానికి చెందిన రుద్రమ్మ (45) మృతి చెందడంతో తక్షణ సహాయంగా రూ.5 వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందించినట్లు ఏపీఎం నల్లప్ప తెలిపారు. గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామాంజనేయులు, సీసీ, వీవో లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో : ఉంతకల్లులో గురువారం మరణించిన లక్ష్మీ కుటుంబానికి చంద్రన్న బీమాను అందజేశారు. రాయదుర్గం ఏరియా కోఆర్డినేటర్ గంగాధర కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు అందజేసినట్లు తెలిపారు. గోవిందవాడ పోతి యర్రిస్వామి, కందేపల్లిలో అడివమ్మలు మృతి చెందగా వారి కుటుంబాలకు చంద్రన్న బీమా కింద తాత్కాలిక సహాయంగా రూ.5 వేలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీయం రియాజ్‌బేగ్, సీసీలు బాబయ్య, తిప్పేస్వామి, బ్యాంకు మిత్రలు పాల్గొన్నారు. మృతి చెందిన యర్రిస్వామి, అడివమ్మ కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం వైసీపీ నాయకులు ఎల్ దేవేంద్ర, చెరో రూ. వెయ్యి చొప్పున వారి కుటుంబాలకు అందజేశారు.

సమస్యల పరిష్కారానికే రైతు సేవలో రెవెన్యూ శాఖ


గ్రామసభకు హాజరైన ఆర్డీఓ రామారావు

కణేకల్లు: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను తీర్చేందుకే ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆర్డీవో రామారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పూలచెర్ల గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రెవెన్యూ శాఖకు సంబంధించి కొన్ని సమస్యలు అనేక ఏళ్లుగా పెండింగ్‌లో ఉంటాయని వాటిని తీర్చుకునేందుకు కొంతమంది కార్యాలయాలకు రాలేని పరిస్థితిలో ఉంటారన్నారు. అటువంటి వారి సమస్యలను వారి వద్దకే వచ్చి పరిష్కరించి న్యాయం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. అనంతరం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించగా పట్టాదారు పాస్ పుస్తకాలకు 2, అడంగల్‌లో సవరణ కోసం 2, భూ పంపిణీకి 2, సర్వేకు 2 వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీవాణి, ఆర్ఐ పోతన్న, వీఆర్వో వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు స్పందన

రాయదుర్గంరూరల్ : మండలంలోని నిరుద్యోగ యువతీయువకులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ రు ణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు మంచి స్పందన లభించింది. పట్టణంలో ని ఎంపీడీవో కార్యాలయం లో గురువారం ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యం లో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు చేశారు. మండలంలో ఎస్సీలకు 52, ఎస్టీలకు 8, బీసీలకు వంద, మైనార్టీలకు9, కాపు కార్పొరేషన్లకు 80 యూనిట్లు మొ త్తం 249 యూనిట్లకు 1100 మంది దరఖాస్తు చేసుకోగా 504 మంది హాజరయ్యారు.

బొమ్మనహాళ్‌లో : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో గంగన్న తెలిపారు. డీ హీరేహాళ్ మండల పరిధిలో గల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, సోమలాపురం గ్రామీణ బ్యాంకు, గొడిశెలపల్లి గ్రామీణ బ్యాంకు పరిధిలో 18 యూనిట్లకు ఇంటర్వ్యూలు చేశామన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాలకు పెరుగుతున్న డిమాండ్

కణేకల్లు : ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందిస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలకు డిమాండ్ పెరుగుతోంది. వర్షాలు కురుస్తుండటంతో రైతులు ప్రత్యామ్నాయ విత్తనాలు సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో విత్తనాల కోసం రైతులు క్యూ కడుతున్నారు. గురువారం మండలంలోని కణేకల్లు, కళేకుర్తి గ్రామాల రైతులకు విత్తన పంపిణీ జరగ్గా, 207 మంది రైతులు 23 క్వింటాళ్ల ఉలవలను, 23 క్వింటాళ్ల అలసందలను తీసుకున్నట్లు వ్యవసాయాధికారి శ్రీనివాసులు తెలిపారు.

ఆక్రమణలను తక్షణం తొలగించుకోవాలి

రాయదుర్గంటౌన్ : రోడ్డు విస్తరణలో భాగంగా ఇప్పటివరకు ఆక్రమణలను తొలగించుకోలేని గృహ యజమానులకు రెండో సారి నోటీసులు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మోతీ కృష్ణ తెలిపారు. కోతిగుట్ట, మొలకాల్మూరు బస్టాండు ప్రాంతాల్లో కొంతమంది ఇప్పటివరకు ఆక్రమణలు తొలగించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని తెలిపారు. తక్షణం ఆక్రమణలు తొలగించుకోవాలని నోటీసులో పేర్కొన్నామన్నారు. లేనిపక్షంలో ఆక్రమణలు తొలగించేందుకు అయిన ఖర్చును గృహ యజమానుల నుంచి వసూలు చేస్తామన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి నిరాకరణ

పోలీసు శాఖ తీరుపై ప్రజల ఆగ్రహం

కణేకల్లు : సమస్యాత్మక గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయరాదంటూ కణేకల్లు పోలీసులు పేర్కొనడంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆ శాఖపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వినాయక చవితి పండుగను ఉల్లాసంగా జరుపుకుని తమ ఆరాధ్యదైవమైన వినాయకుడిని ప్రతిష్ఠించుకుని తమ మొక్కులు తీర్చుకోవాలనే వారికి పోలీసు శాఖ పెట్టిన కండీషన్ అసంతృప్తిని మిగిల్చింది. మండలంలోని యర్రగుంట, హనకనహాళ్, పూలచెర్ల, హనుమాపురం, తుంబిగనూరు గ్రామాలను పోలీసులు సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఈ గ్రామాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషిద్ధమని, ప్రజలెవరూ వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకోకూడదని పోలీసులు ఆయా గ్రామస్థులకు సూచించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఒక్కసారిగా గ్రామంలోకి వెళ్లి విగ్రహాలు ఏర్పాటు చేసుకోరాదని చెప్పడంతో 400 మంది విద్యార్థులు యర్రగుంట ప్రధాన రహదారిపైకి వచ్చి తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని కళ్యాణదుర్గం డీఎస్పీ దృష్టికి కూడా తీసుకెళ్లగా ఆయన స్థానిక పోలీసు అధికారులతో సంప్రదించాలని సూచించారు. దీంతో నిర్వాహకులు మరలా ఎస్ఐను కలువగా విగ్రహాలు గ్రామంలో ఏర్పాటు చేసుకుని ఏవైనా సంఘటనలు జరిగితే తమకు సంబంధం లేదని మీరే బాధ్యులుగా ఉంటారని పేర్కొన్నట్లుగా నిర్వాహకులు చెబుతున్నారు. పోలీసులు ఇలాంటి నిబంధనలు పెట్టి విగ్రహాల ఏర్పాటుకు అడ్డు పడటం ఎంత వరకు సమంజసమని భక్తాదులు పోలీసు శాఖపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తున్నారు. దీనిపై ఎస్ఐ యువరాజును వివరణ కోరగా సమస్యాత్మక గ్రామాలైనందున విగ్రహాలు ఏర్పాటు చేసుకోరాదని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

మంత్రి చొరవతో విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు : ఐదు సమస్యాత్మక గ్రామాలైన యర్రగుంట, హనకనహాళ్, పూలచెర్ల, హనుమాపురం, తుంబిగనూరులలో వినాయక విగ్రహాలు ఏర్పాటుకు పోలీసులు అనుమతివ్వకపోవడంపై మంత్రి కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. ఏడాదికొకసారి వచ్చే పండగలో విగ్రహాల ఏర్పాటు అతిముఖ్యమని ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, ప్రజలు ఆయనకు తెలిపారు. మంత్రి స్పందించి కళ్యాణదుర్గం డీఎస్పీతో చర్చించి విగ్రహాల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా చూడాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో పెద్దమనుషుల వద్ద హామీ పత్రాలపై సంతకాలు తీసుకుని అనుమతివ్వాలని డీఎస్పీ స్థానిక ఎస్ఐను ఆదేశించారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు మార్గం సుగమం కావడంతో ఆయా గ్రామాల్లోని విగ్రహ ఏర్పాటు నిర్వాహకులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

చంద్రన్న బీమా పంపిణీ

కంబదూరు (గూళ్యం): టమోటా వ్యాన్ బోల్తా పడి ఓ రైతు మృతిచెందడంతో ఆ కుటుంబానికి చంద్రన్న బీమా ఆర్థికసాయాన్ని అందజేసి ఆదుకున్నారు. గూళ్యం గ్రామానికి చెందిన రైతు బోయ అంగడి బాబు (40) టమోటా వ్యాన్ బోల్తా పడి బుధవారం అర్ధరాత్రి సమయంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. దీంతో ఆ కుటుంబానికి చంద్రన్న బీమా కింద రూ. 5లక్షలు మంజూరైంది. అంత్యక్రియలకు తక్షణసాయం కింద రూ.5 వేల నగదును అందజేశారు. మిగిలిన మొత్తాన్ని చెక్కు రూపంలో త్వరలో అందజేస్తామని తెలిపారు. టీడీపీ పార్టీలో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొంది అకాలంగా మృతిచెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనిల్, మాజీ సర్పంచ్ కిష్టప్ప పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

కళ్యాణదుర్గం రూరల్: ఇటీవల జరిగిన ఉపాధ్యాయ కౌన్సిలింగ్‌లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామస్థులు, విద్యార్థులకు ఆత్మీయ సన్మానం ఏర్పాటుచేశారు. మండల పరిధిలోని నారాయణపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి గ్రామపెద్ద విశ్వనాథ్, ప్రధానోపాధ్యాయుడు అజంతుల్లాలు హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మల్లిపల్లిలో... మండల పరిధిలోని మల్లిపల్లి ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన మోతి కృష్ణారావు, తిప్పన్న, మారెన్నను ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిక్కన్న, డీలర్ బసవరాజులు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని సంతేకోనాపురం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన వెంకటేశ్ నాయక్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ సత్యనారాయణ, గ్రామస్థుల ఘనంగా సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు.

వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలి

కంబదూరు (జెక్కిరెడ్డిపల్లి): వారంలో ఒక రోజు డ్రైడే పాటించి ఇంటిలోని నీటి తొట్టెలను శుభ్రం చేయించుకోవాలని వైద్యాధికారిణి రంగవేణి తెలిపారు. గురువారం మండల పరిధిలోని జెక్కిరెడ్డిపల్లిలో ఇంటిలో ఉన్న నీటి తొట్టెలను శుభ్రం చేయించారు. ఇలా మంచినీటిని కూడా శుభ్రంగా ఉంచుకున్నట్లైతే వ్యాధులను అరికట్టేందుకు సాధ్యమవుతుందన్నారు.

ఘనంగా గౌరీవ్రతం

కళ్యాణదుర్గం రూరల్: గౌరి నోముల్లో భాగంగా పట్టణంలోని కోట వీధిలో గౌరి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతోనిర్వహించారు. స్థానిక బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం సామూహిక గౌరి వ్రతం చేపట్టారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేపట్టి వ్రతంలో పాల్గొని కుటుంబంలో శాంతి, సౌఖ్యాలు వర్ధిల్లాలని కోరుకున్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

- ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన పోలీసులు

కళ్యాణదుర్గం టౌన్: పర్యావరణ పరిరక్షణకు న ష్టం కలిగించే ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను కాకుం డా మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను ఏ ర్పాటుచేసి పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు తమవంతుగా సహకరించాలని పట్టణ ఎస్ఐ శంకర్‌రెడ్డి కో రారు. గురువా రం టీసర్కిల్ లో ప్రీతి ఎలక్ట్రానిక్స్ అండ్ సెక్యూరిటీ సిస్టమ్ నిర్వాహకులు రఘుయాదవ్ సహకారంతో వంద మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మా ట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరు భాగస్వామ్యులు కావాలని, ఆర్భాటాలకు పోయి పర్యావరణానికి హాని తలపెట్టరాదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు మంత్రుల వినాయక చవితి శుభాకాంక్షలు

అనంతపురం అర్బన్: జిల్లా ప్రజలకు మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా వారం రోజుల పాటు జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నా రు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలని గురువారం ఆకాంక్షించారు.

27, 28 తేదీల్లో ఎంటెక్, ఎంఫార్మ్ కౌన్సెలింగ్

ఎస్కేయూ: అనంతపురం జేఎన్‌టీయూ అడ్మిషన్స్ కార్యాలయంలో ఈనెల 27,28 తేదీల్లో ఎంటెక్, ఎంఫార్మ్ కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఎం విజయకుమార్ తెలిపారు. గేట్, జీప్యాట్ అర్హత సాధించిన విద్యార్థుల సర్టిఫికెట్లు పై రోజుల్లో వెరిఫికేషన్ చేయనున్నట్లు తెలి పారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి రసీదుతో హాజరుకావాలన్నారు. అలాగే సెప్టెంబర్ 1 నుంచి 7 వరకూ ఏపీ పీజీ ఈసెట్-2017 విద్యార్థులకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు www.sche.ap.gov.in/pgecet/gate వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

డిగ్రీ సప్లిమెంటరీ నోటిఫికేషన్ విడుదల

ఎస్కేయూ: డిగ్రీ సప్లిమెంటరీ నోటిఫికేషన్ గురువారం విడుదల చేసినట్లు ప రీక్షల విభాగం అధికారి సూర్యనారాయణ తెలిపారు. డిగ్రీ (బీఏ, బీకాం, బీబీఎం, బీసీఏ)ప్రథమ, ద్వితీయ, తృతీయ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పరీక్ష ఫీజు చెల్లించడానికి సెప్టెంబర్ 14 చివరి తేదీ అని, రూ.150 అపరాధ రుసుంతో 18 వరకూ, రూ.500 అపరాధ రుసుంతో 22 వరకూ చెల్లించవచ్చునన్నారు.. పరీక్ష ఫీజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించాలన్నారు. దరఖాస్తులు www.skugexams.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

పలు ప్రాంతాల్లో వర్షం

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం వర్షం కురిసింది. కదిరిలో తెల్లవారుజాము నుంచి ఉదయం 8 గంటల వరకు ఓ మోస్తరు వర్షం పడింది. కణేకల్లు, గుంతకల్లులోనూ ఓ మోస్తరు వర్షం కురిసింది. ధర్మవరం, రాయదుర్గంలో చిరుజల్లులు పడ్డాయి. బుధవారం జిల్లాలోని 51 మండలాల్లో వర్షం పడింది. 15 మండలాల్లో ఓ మోస్తరు వర్షం పడింది. ఆయా మండలాల్లో 11.4 మి.మీల నుంచి 26.8 మి.మీల వరకు వర్షపాతం నమోదైంది. మిగిలిన ప్రాంతాల్లో 9.2 మిమీలోపు వర్షపాతం నమోదైంది.

సినిమాగైడ్

అనంతపురం

గంగ	: అర్జున్‌రెడ్డి
గౌరి	: ఫిదా
గాయత్రి	: వీఐపీ-2
గౌతమి	: లై
త్రివేణి	: వివేకం
తరంగిణి	: ఆనందో బ్రహ్మ
తేజస్విణి	: ఏ జెంటిల్‌మెన్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: అర్జున్‌రెడ్డి
స్వప్న	: లయన్స్ గేట్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకీ నాయక
నీలిమా	: అమీ తుమీ

డీజీ లాకర్‌పై అవగాహన పెంపొందించాలి

పొదుపు సంఘాలు ప్రధాన పాత్ర పోషించాలి

వెలుగు సిబ్బందికి కలెక్టర్ ఆదేశం

అనంతపురం అర్బన్: డీజీ లాకర్ విధానం చాలా ఉపయోగకరమయిందని, దానిపై చదువుకున్నవారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ సూచించారు. ప్రశాంతి జిల్లా సమాఖ్య కార్యాలయంలో గురువారం జిల్లా సమాఖ్య లీడర్లు, వెలుగు సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్టిఫికెట్లు డీజీ లాకర్ సిస్టమ్‌లో ఆన్‌లైన్‌లో పొందుపరుచుకోవచ్చునన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఉం డవన్నారు. అందుకే దీనికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామన్నారు. అలాంటప్పుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో చదువుకున్న వారికి డీజీ లాకర్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో పొదుపు సంఘాల సభ్యులు ప్రధాన పాత్ర పో షించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ సమావేశం ఏర్పాటు చేసి ఎంత మంది విద్యార్థులు... ఎంత మంది చదువుకున్న వారున్నారో గుర్తించాలన్నారు. వారికి డీజీ లాకర్ సిస్టమ్‌పై వివరించి తమ సర్టిఫికెట్లు భద్రపరుచుకునేలా చూ డాలన్నారు. ఇందులో వెలుగు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రమామణి డీజీ లాకర్ విధానంపై వివరించారు. కార్యక్రమంలో జేసీ-2 ఖాజామొహిద్దీన్, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రామసుబ్బమ్మ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ ద్వారా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి నిర్వహించాలి..

వేల కోట్ల పెట్టుబడులతో పెద్దపెద్ద నగరాల్లో ప్రైవేట్ ఉద్యోగావకాశాల సమా చారం ఇచ్చేందుకు ఎక్స్ఛేంజీలు నడుస్తున్నాయన్నారు. డీఆర్‌డీఏ ద్వారా కూడా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ సమాచారాన్ని నిరుద్యోగులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో చదువుకున్న యువత విద్యార్హతల ఆధారంగా సమాచారం తయారు చేయాలన్నారు. ఉపాధి అవకాశాల వివరాలతో ఒక వెబ్‌సైట్ రూపొందించి అందులో డేటాబేస్‌తో అనుసంధానం చేయాలన్నారు. దీనివల్ల యువత తమ విద్యార్హతలకు సరిపోయే ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యువతకు ఏమైనా అనుమానాలుంటే నివృత్తి చేసేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కరువు జిల్లాలో అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారన్నారు. ఇలాంటి వాటివల్ల కొంత ప్రయోజనం కలుగుతుందని , వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్ ప్రశాంతం

డీఆర్వో, డీఈఓలకు వినతిపత్రం అందజేసిన కరస్పాండెంట్లు



డీఈఓకు వినతి పత్రం ఇస్తున్న ప్రైవేట్ స్కూల్స్ సంఘం నాయకులు

అనంతపురం అర్బన్: కర్నూలులో ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్‌పై నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాలల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గురువారం నగరంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. అయితే ఓ వర్గం పాఠశాలలు మాత్రం యథాతథంగా నడిచాయి. కాగా, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాకు భద్రత కల్పించే చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు కుసుమాపుల్లారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కరస్పాండెంట్లు డీఆర్వో మల్లీశ్వరి, డీఈఓ లక్ష్మీనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు రామిరెడ్డి, ఇక్బాల్, నాయుడు, సంజీవరెడ్డి, సుబ్బారెడ్డి, నాగరాజు, రవిశంకర్‌ప్రసాద్, రఘునాథరావు, శీనా, రవీంద్రనాథ్‌రెడ్డి, కృష్ణోజీరావు, జలీల్, రామ్మోహన్, రామ్మూర్తి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, నరేంద్ర, మహేంద్ర, లోకనాథ్, రామచంద్రారెడ్డి, లక్ష్మణ్‌రావు, శ్రీనివాసరెడ్డి, వరదరాజులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో సాంకేతిక విధానం అలవరుచుకోవాలి

జేసీ-2 ఖాజామొహిద్దీన్

అనంతపురం కలెక్టరేట్: వ్యవసాయంలో సాంకేతిక విధానం అలవరుచుకుంటేనే అధిక దిగుబడులు సాధించడం సాధ్యమని జేసీ-2 ఖాజామొహిద్దీన్ పే ర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏపీ ప్రాథమిక రంగ మిషన్ కింద రెండేళ్లలో సాధించిన ప్రగతిపై గురువారం సాయంత్రం వ్యవసాయ,అనుబంధ శాఖాధికారులతో ఆయన సమీక్షించారు. పెనుకొండ సమతా సంస్థ ద్వారా పరిచయం చేసిన ఈజీ ప్లాంటర్, ఆరోబిక్ మాధ్యం కల్చర్, ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్, ఎలకాజీ సెంటర్ ద్వారా ప్రవేశపెట్టిన త్రీ లేయర్స్ బ్యాగ్స్, సైకిల్ వీడర్ అండ్ సీడర్, రోవాటర్ సోయింగ్ విధానాలను మిగిలిన రైతులకు వివరించి ఆ మేరకు వ్యవసాయం, పంటల సాగులో వాడేలా చొరవ చూపాలన్నారు. పంట పెట్టుబడులు తగ్గించి అధిక దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఈ మేరకు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఏ శ్రీ రామమూర్తి, పశుసంవర్ధక శాఖ జేడీ సన్యాసిరావు, ఆత్మా పీడీ నాగన్న, ఇక్రిశాట్ శాస్త్రవేత్త సీఎస్ పవార్‌తోపాటు పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

తలాక్‌పై సుప్రీంకోర్టు

తీర్పు హర్షణీయం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి

అనంతపురం కలెక్టరేట్: త్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం మైనార్టీ మోర్చా నగరకమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మహిళలు త్రిపుల్ తలాక్‌కు సంబంధించిన సుప్రీం కోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆ నందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంకాల్‌రెడ్డితో పాటు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, మహిళా మోర్చా నగర అధ్యక్షురాలు షబానాబాను మాట్లాడుతూ.. ముస్లిం మహిళల సమస్యలు పరిష్కరించడంలో మోదీ ప్రభుత్వం ముందుంటుందన్నారు. త్రిపుల్ తలాక్ అంశం రాజ్యాంగ ధర్మాసనం ముందుకు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం ముస్లిం మహిళల హ క్కుల కోసం తన వాదనను పటిష్టంగా వినిపించిందన్నారు. దేశంలో ఎవరైతే వివక్షకు గురి అవుతున్నారో వారిపై సానుభూతితో కేంద్ర ప్రభుత్వం వ్యవహ రిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు లలిత్‌కుమార్, రత్నమయ్య, దాసరిరామ్మూర్తి, రజియా, వెంకటేశ్వరరావు, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

పెనుకొండ ఆర్ఐ ప్రభావతి సస్పెన్షన్

పెనుకొండ టౌన్: పెనుకొండ తహసీల్దార్ కార్యాలయంలో రూరల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ప్రభావతిని సస్పెండ్ చేస్తూ గురువారం కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. ఇటీవల భూముల పంపిణీ విషయంలో పట్టాల తారుమారు, భూకబ్జా తదితర వ్యవహారాలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఆమెపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. విచారణ అనంతరం ఆమెను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిసింది. ఈ విషయమై ఆర్డీఓ రామ్మూర్తి వివరణ కోరగా సస్పెన్షన్ చేసిన మాట వాస్తవమేనని, అయితే ఎందుకు సస్పెండ్ చేశారో వివరాలు తెలియవన్నారు.

ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశం వాయిదా

30న సమావేశం

అనంతపురం వైద్యం: ఈనెల 26వ తేదిన నిర్వహించాల్సిన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంను (ఐఏబీ) వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. కావున వాయిదా వేసిన ఐఏబీ సమావేశాన్ని తిరిగి ఈ నెల 30వ తేదిన మధ్యాహ్నాం 3గంటలకు స్థానిక జిల్లా కలెక్టర్ కార్యలయంలోని రెవెన్యూభవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కావున ఈ సమావేశానికి సంబధిత అధికారులు, సిబ్బంది తదితరులు తమకు సంబంధించిన నివేధికలతో హజరుకావాలని ఆయన తెలియజేశారు,

27న ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగుల సమావేశం

అనంతపురం అర్బన్: సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ)పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఆ సంఘం జేఏసీ అధ్యక్షుడు విజయ్, ప్రధాన కార్యదర్శి విజయశంకర్‌రెడ్డి తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని హెచ్చెల్సీ కాలనీలో గల వీకే భవన్‌లో సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఉద్యోగ భద్రత, హక్కులపై చర్చించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయించనున్నామన్నారు. కాబట్టి జిల్లాలో పనిచేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులందరూ హాజరుకావాలని వారు కోరారు.

28 నుంచి పనులు ఆపేస్తాం..!

రూ.10 కోట్ల బిల్లులు చెల్లించాల్సిందే

వచ్చే నెల 10 నుంచి నిరవధిక దీక్ష

కాంట్రాక్టర్ల హెచ్చరిక

అనంతపురం కార్పొరేషన్: తమకు చెల్లించాల్సిన రూ. 10 కోట్ల బిల్లులు చెల్లిచకపోయినా, తమ సమస్యలు పరిష్కరించకపోయినా ఈనెల 28వ తేదీ నుం చి అభివృద్ధి పనులన్నీ ఆపేస్తామని నగరపాలకసంస్థ కాంట్రాక్టర్లు తెగేసి చె ప్పారు. అలాగే వచ్చేనెల 10వ తేదీ నుంచి నిరవధిక నిరాహార దీక్షకు దిగుతామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థలో గురువారం ఆ అసోసియేషన్ నా యకులు కాంట్రాక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోగటం వేణుగోపాల్‌రెడ్డి, రత్నమయ్య, బాలకృష్ణ, శ్రీకాంత్, శివశంకరయ్య, వెంకటేషులు, నారప్ప మాట్లాడుతూ...కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కాంట్రాక్టర్లకు కమిషనర్ కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదన్నారు. ఆయన నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. 271 విచారణపనులకు సంబంధించిన బిల్లుల్లో అధికారులవి మినహా కాంట్రాక్టర్లవి చేయడం లేదన్నారు. ఏకంగా రూ. 9 కోట్ల పనుల బిల్లులు, మరో కోటి రూపాయల ఈఎండీ కలిపి రూ. 10 కోట్ల వరకూ చెల్లించాల్సి ఉందన్నా రు. అయినా కమిషనర్ గానీ, ఎస్ఈ గానీ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అధికారులు ఇటీవల రూ. 10 లక్షల పనిచేసిన కాంట్రాక్టర్ ఇస్మాయిల్‌కు చెందిన ఫైల్ కనిపించకుండా చేశారని, దీంతో ఆ కాంట్రాక్టర్ అప్పులు ఎక్కువై అజ్ఞాతంలోకి వెళ్లాల్సిన దుస్థితి పట్టిందన్నారు. ఏఈల కొరత వల్ల పనులు చేసి నాలుగు నెలలు పూర్తయినా..రికార్డు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటివరకూ పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 10 కోట్ల బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. లేని పక్షంలో ఈనెల 28వ తేదీ నుంచి అన్ని అభివృద్ధి పనులు చేయకుండా నిలిపివేస్తామన్నారు. అదేవిధంగా వచ్చేనెల 10వ తేదీ నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం సాయంత్రం ఈఈ నారాయణను ఆయన చాంబర్‌లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు సత్యనారాయణ, భాస్కర్‌నాయుడు, పుల్లారెడ్డి, కృష్ణమూర్తి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఈఈ నారాయణకు వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టర్లు

గంజాయి విక్రేత అరెస్టు

హిందూపురం టౌన్: హిందూపురం ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న భీమప్పను రూరల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం రాత్రి సర్కిల్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ సీఐ రాజగోపాల్‌నాయుడు వెల్లడించారు. తూమకుంట చెక్‌పోస్టుకు చెందిన భీమప్ప ఇతర ప్రాంతాల నుంచి గంజాయి తీసుకొచ్చి, హిందూపురం ప్రాంతంలో విక్రయిస్తుండేవాడు. రాబడిన సమాచారం మేరకు రూరల్ సీఐ రాజగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎస్‌ఐ జమాల్‌బాషా గురువారం సాయంత్రం తూమకుంట చెక్‌పోస్టులోని పెట్రోల్ బంక్ వద్ద భీమప్పను అదుపులోకి తీసుకుని, విచారించగా అతడి వద్ద అరకిలో గంజాయి పట్టుబడింది. దీంతో అతడిని అరెస్టు చేసినట్లు సీఐ వివరించారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

ఆంధ్రజ్యోతి, అనంతపురం/రొద్దం: జిల్లాలో వేర్వేరుచోట్ల గురువారం ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. అనంత నగరంలోని నాయక్‌నగర్‌కు చెందిన కాంట్రాక్టు ఉద్యోగి విజయ్‌కుమార్ నాయక్ (23) ఉరేసుకుని, మరణించాడు. ఇతడు మర్తాడు సబ్‌స్టేషన్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తుండేవాడు. మద్యానికి బానిసయ్యాడు. తన అలవాటు కారణంగా తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నాననే మనస్తాపంతో బుధవారం రాత్రి ఇంట్లోనే ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని, మరణించాడు. గురువారం ఉదయం గుర్తించి, శవాన్ని మార్చురీకి తరలించారు. టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తురకలాపట్నంలో యువకుడు..

రొద్దం మండలం తురకలాపట్నం గ్రామానికి చెందిన నిడిగేసి రామాంజినప్ప కుమారుడు మారుతి (35) గురువారం పురుగుల మందు తాగి, మరణించాడు. ఉదయం హిందూపురంలో కోడలు వివాహానికి వెళ్లొచ్చాడు. ఈ నేపథ్యంలో తన పొలంలో పురుగుల మందు తాగాడు. గుర్తించిన కుటుంబికులు అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఇతడికి భార్య గీత, ఇద్దరు కుమారులున్నారు. ఈ విషయంపై జమేదార్ నర్సింహులు మాట్లాడుతూ.. తమకు ఫిర్యాదు అందలేదన్నారు. విషయం తెలియడంతో సిబ్బందిని గ్రామానికి పంపామన్నారు. ఆత్మహత్యకు కారణాలు విచారణలో తేలాల్సి ఉందన్నారు.

డెంగీతో చిన్నారి మృతి



చిన్నారి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు

రొళ్ల: మండలంలోని బాజయ్యపాళ్యం గ్రామానికి చెందిన నాగరాజు, మంజుల దంపతుల కుమార్తె అమృత (2) డెంగీతో గురువారం మృతిచెందింది. చిన్నారి వారం రోజులుగా జ్వరంతో బాధపడుతుండేది. స్థానికంగా చికిత్సలు చేయించినా తగ్గకపోవడంతో బెంగుళూరు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షించి, డెంగీగా నిర్ధారించినట్లు కుటుంబికులు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి మరణించింది. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

విద్యార్థిని అదృశ్యం

గార్లదిన్నె: మండలంలోని కల్లూరు ఆర్‌ఎస్‌కు చెందిన విద్యార్థిని హరిప్రియ అదృశ్యమైనట్లు ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. కల్లూరు ఆర్‌ఎస్ గ్రామానికి చెందిన రామాంజనేయులు కుమార్తె హరిప్రియ అనంతపురం నగరంలోని ఓ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. హరిప్రియ ద్వితీయ సంవత్సరం ఫెయిల్ అవడంతో ఫీజు కట్టేందుకని బుధవారం ఇంటి నుంచి అనంతపురం వెళ్లింది. సాయంత్రం ఇంటికి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరాతీశారు. అచూకీ తెలియకపోవడంతో గురువారం రామాంజనేయులు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పాముకాటుతో చిన్నారి మృతి

శెట్టూరు: మండలంలోని ముచ్చెర్లపల్లికి చెందిన త్రిష (6) పాముకాటుతో బుధవారం రాత్రి మృతిచెందింది. బాలిక బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా పాము కాటేసింది. ఆలస్యంగా గుర్తించిన ఆస్పత్రికి తరలిచ్చేలోపే బాలిక మృతిచెందింది. దీంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

15 మందికి గాయాలు..

రాయదుర్గంరూరల్/ ఓబుళదేవరచెరువు/ శింగనమల/ తనకల్లు: జిల్లాలో రోడ్లు రక్తమోడాయి. గురువారం వేర్వే రు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందగా.. 15 మంది గాయపడ్డారు. ఆటోడ్రైవర్ నిర్లక్ష్యంతోపాటు అతివేగం నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామ సమీపంలో ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొనడంతో మారెంపల్లి గ్రామానికి చెందిన కురుబ హనుమంత (32) మృతి చెందగా.. బళ్లారి జిల్లా కురుగోడు గ్రామానికి చెందిన నాగరాజు, బాలుడు ఈశ్వర్, వేపరాల వాసి మారెన్న, ఆటో డ్రైవర్ దిలీప్ తీవ్రంగా గాయపడ్డారు. మారెమ్మ జాతర సందర్భంగా హనుమంత ఇంటికి బళ్లారి జిల్లా కురుగోడు గ్రామానికి చెందిన నాగరాజు, ఈశ్వర్ వచ్చారు. ఈశ్వర్‌కు అనారోగ్యంగా ఉండటంతో రాయదుర్గంలో చికిత్సలు చేయించుకుని, తిరిగి మారెంపల్లి గ్రామానికి ద్విచక్రవాహనంలో బయల్దేరారు. వేపరాల నుంచి రాయదుర్గం పట్టణానికి వస్తున్న ఆటో అతివేగంగా వచ్చి, బైక్‌ను ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంలో ప్రయాణిస్తున్న ఈశ్వర్, హనుమంత, నాగరాజుతో పాటు ఆటోలోని వేపరాల మారెన్న, డ్రైవర్ దిలీప్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో క్షతగాత్రులను రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో బళ్లారి విమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. అక్కడికి తీసుకెళ్తుండగా.. మార్గమధ్యలో హనుమంత మృతిచెందాడు. ఇతడికి భార్య శాంతమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ మహానంది తెలిపారు.



74 ఉడేగోళం వద్ద ప్రమాదంలో మృతి చెందిన హనుమంత, తీవ్రంగా గాయపడిన నాగరాజు, ఈశ్వర్

పండుగ సరుకులు తీసుకొస్తూ..

ఓబుళదేవరచెరువు మండలం మహమ్మదాబాద్ క్రాస్ వద్ద గురువారం ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో నందివారిపల్లికి చెందిన బయముతక రంగప్ప (57) మృతిచెందాడు. ఇతడు వినాయక చవితి పండుగకు సరుకులు తీసుకుని, ద్విచక్రవాహనంలో నందివారిపల్లికి బయల్దేరాడు. అమడగూరు వైపు నుంచి ఓడీసీ వస్తున్న లారీ ఢీ కొనడంతో రంగప్ప తీవ్రంగా గాయపడి, అక్కడికక్కడే మృతిచెందాడు. పండుగ పూట ఇంటి పెద్ద మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద స్థలం వద్ద బంధువుల రోదనలు కలచివేశాయి. రంగప్పకు భార్య గంగులమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గంగులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవాన్ని కదిరి ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

కూలీల ట్రాక్టర్ బోల్తా..

శింగనమల మండలం నిదనవాడ గ్రామంలో కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడి, 8 మంది గాయపడ్డారు. నిదనవాడ గ్రామ రైతుకు చెందిన వేరుశెనగ పంటను తొలగించేందుకు 25 మంది కూలీలు ట్రాక్టర్‌లో వెళ్లారు. పని ముగిశాక అదే ట్రాక్టర్‌లో ఇంటికి బయల్దేరారు. పొలం గట్టు వద్ద ట్రాక్టర్ బోల్తా పడటంతో అందులోని కూలీలు ఓబులమ్మ, ప్రమీళ, లక్ష్మీదేవి, శ్రీలక్ష్మీదేవి, జయమ్మ, నాగలక్ష్మి, ఓబులమ్మ, లక్ష్మిదేవి గాయపడ్డారు. వారిని అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. ట్రాక్టర్‌లో గడ్డి ఎక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది.

ఇంటర్ విద్యార్థి మృతి..

తనకల్లు మండలం తిరుమలయ్యగారిపల్లి సమీపంలో రాగన్నమిట్ట వద్ద గురువారం ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి జరిపిటి శ్రీనివాసులు (16) మృతిచెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. కదిరి పట్టణంలోని వేర్వేరు ప్రైవేటు కళాశాలల్లో డిగ్రీ చదువుతున్న శశికుమార్, సుప్రియ.. కదిరి నుంచి చెక్కవారిపల్లికి బయల్దేరారు. తనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న జరిపిటి శ్రీనివాసులు కొక్కంటి క్రాస్‌లో వేచి ఉండగా.. అతడిని బైక్‌లో ఎక్కించుకున్నాడు శశికుమార్. మిట్టవద్దకు వెళ్లగానే ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో నలుగురు గాయపడగా వారిని 108 వాహనంలో కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసులు మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన డేరంగుల శ్రీనివాసులును తిరుపతికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు తనకల్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రంగప్ప (ఫైల్), ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన మహిళలు

కేజీబీవీ స్వీపర్ ఆత్మహత్యాయత్నం

గార్లదిన్నె/అనంతపురం అర్బన్: గార్లదిన్నెలోని కస్తూర్బాగాధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ)లో స్వీపర్‌గా పనిచేస్తున్న అంజినమ్మ గురువారం పాఠశాలలో ఆత్మహత్యకు యత్నించింది. మండలంలోని సోమలదొడ్డి గ్రామానికి చెందిన అంజినమ్మ కొంతకాలంగా కేజీబీవీలో స్వీపర్‌గా పనిచేస్తోంది. రోజూ సోములదొడ్డి నుంచి పాఠశాలకు వస్తుండేది. ఈ నేపథ్యంలో గురువారం ఆమె కేజీబీవీలోనే పినాయిల్ తాగింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఓ నాగవేణి, సిబ్బంది.. అంజినమ్మను 108 వాహనంలో అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. విషయంపై ఎస్‌ఓ నాగవేణిని అడగ్గా.. పాఠశాలలో గదులను శుభ్రం చేయాలని చెప్పానన్నారు. స్వీపర్‌తో తమకు గొడవలు లేవన్నారు. అమె ఆత్మహత్యకు ఎందుకు యత్నించిందో తెలియదన్నారు.

విచారించి, చర్యలు: పీఓ

స్వీపర్ అంజినమ్మ ఆత్మహత్యాయత్నంపై విచారించి, చర్యలు తీసుకుంటామని ఎస్‌ఎస్‌ఏ పీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. పాఠశాల ప్రత్యేకాధికారితో గొడవ కారణంగానే స్వీపర్ పినాయిల్ తాగిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై పీఓ స్పందించారు. స్వీపర్ ఆత్మహత్యాయత్నంపై పూర్తిస్థాయిలో విచారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

మట్కాబీటర్ల అరెస్టు

తాడిపత్రిరూరల్: మండలంలోని గన్నెవారిపల్లి, పెద్దపొలమడ గ్రామాల్లో మట్కా నిర్వహిస్తున్న నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.64 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. అందిన సమాచారం మేరకు ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి.. సిబ్బందితో కలిసి సీఐ దాడులు చేశారు. మట్కా నిర్వహిస్తున్న మసూద్ వలి, మస్తాన్‌వలి, నాగచంద్ర, శివను అరెస్టు చేసి, వారి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.



నిందితుల అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్‌ఐ, సిబ్బంది

పులేరు మద్దమ్మ ఆలయంలో చోరీ

గోరంట్ల రూరల్: మండలంలోని పులేరు శ్రీమద్దమ్మ ఆలయంలో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు. బంగారు నగలతోపాటు హుండీలోని నగదు ఎత్తుకెళ్లారు. ఆలయ నిర్వాహకుడు రామచంద్రారెడ్డి ఫిర్యాదు మేరకు అమ్మవారి మెడలోని రెండు తులాల మాంగళ్యం చైను, రెండు ఇత్తడి గంటలు, నాలుగు దీపస్తంభాలు, హుండీ పగలకొట్టి అందులోని నగదు చోరీ చేశారు. తలుపు పగలకొట్టి ఆలయంలో ప్రవేశించి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. దీనిపై ఎస్‌ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీంతో తనిఖీలు నిర్వహించారు.

ఆర్టీసీ బస్సులో నగల అపహరణ

గోరంట్లకు చెందిన మాజీ డీలర్ నర్సింహారెడ్డి భార్య లక్ష్మీదేవమ్మ ఆర్టీసీ బస్సులో వస్తుండగా రూ.2.5 లక్షలు విలువచేసే బంగారు నగలను దుండగులు అపహరించారు. ఆమె బెంగళూరు నుంచి గురువారం బస్సులో గోరంట్లకు వస్తుండగా మార్గమధ్యలో కొందరు మహిళలు బస్సులో ఎక్కి ఆమె పక్కన కూర్చున్నారు. గుమ్మయ్యగారిపల్లి క్రాస్‌లో దిగి వెళ్లిపోయారు. గోరంట్లకు వచ్చిన తరువాత ఆమె బ్యాగులో చూసుకోగా అందులోని 30 గ్రాముల మాంగళ్యం చైను, 60 గ్రాముల నాలుగు బంగారు గాజులు కనిపించలేదు. దీంతో చోరీ అయినట్లు గ్రహించారు. అదే బ్యాగులో చిన్న బాక్సులోని కమ్మలు, జుంకీలు అలాగే ఉన్నాయి. పక్కన కూర్చున్న మహిళలే బ్యాగులోని నగలు చోరీ చేసి ఉంటారని లక్ష్మీదేవమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే గుమ్మయ్యగారిపల్లి కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అనంతపురం వైద్యం

సీజనల్ వ్యాధులతో సర్వజనాస్పత్రికి పరుగులు తీస్తున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ఓపీలు, వార్డులన్నీ రద్దీగా కనిపిస్తున్నాయి. రోగులతో ఎక్కడ చూసినా ఆస్పత్రి కిటకిటలాడుతోంది. అటు ఓపీ, ఇటు వార్డుల్లో రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. వారిలో అత్యధిక శాతం జ్వర పీడితులే ఉంటున్నారు. నగరంలోని పలు నర్సింగ్‌హోంలు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో కూడా జ్వర బాధితుల సంఖ్య ఎక్కువగానే ఉంది. దీన్ని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయినా జిల్లాలో వైద్య శాఖ, గ్రామ పంచాయతీ అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సర్వజనాస్పత్రి ఓపీకి కొన్నిరోజులుగా వచ్చిన రోగుల వివరాలివీ..

తేదీ	ఓపీ		మొత్తం
	మహిళలు	పురుషులు	
17	743	927	1670
18	702	884	1586
19	681	862	1543
21	902	1124	2026
22	886	1073	1959
23	706	922	1628



వ్యాక్సిన్ కోసం బారులు తీరిన తల్లిదండ్రులు

జిల్లా ప్రజలను విషజ్వరాలు వణికిస్తున్నాయి. సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండటంతో పట్టణ, గ్రామీణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తూ.. వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. దీంతో రోజురోజుకీ జ్వరపీడితుల సంఖ్య పెరుగుతోంది. ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏ ప్రాంతంలో చూసినా అపరిశుభ్రత తాండవిస్తుండటంతో దోమలు వ్యాప్తి చెంది, ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దీంతో చిన్నా పెద్దా, ఆడ, మగ తేడా లేకుండా ప్రతిఒక్కరూ జ్వరాల బారిన పడి, ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. అనంతపురం సర్వజనాస్పత్రికి వస్తున్న రోగుల సంఖ్యే ఇందుకు నిదర్శనం.

వామ్మో! జ్వరం



జ్వరాల ఓపీ వద్ద రోగుల నిరీక్షణ ↑

- అనంతను వణికిస్తున్న విషజ్వరాలు..
- ఆందోళనలో ప్రజలు..
- సర్వజనాస్పత్రికి రోగుల క్యూ..
- రోజూ 2000 మంది వస్తున్న వైనం..
- జ్వర పీడితులే అత్యధికం..
- జిల్లా అంతటా ఇదే పరిస్థితి..
- ఆస్పత్రిలో సిబ్బంది కొరతతో ఇబ్బంది..
- ఎక్స్‌రేల కోసం గంటల తరబడి నిరీక్షణ..

500 పడకలు...

1040 మంది రోగులు..

జిల్లా సర్వజనాస్పత్రిలో 500 పడకలుంటే ప్రస్తుతం అడ్మిషన్‌లో 1040 మంది రోగులున్నారు. పడకలు లేక ఒకే బెడ్డుపై ఇద్దరు, ముగ్గురు చొప్పున పడుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ప్రధానంగా లేబర్ వార్డు, గైనిక్, పోస్టునేటల్, ఎంఎం, ఎఫ్‌ఎం, ఎంఎస్ 1, 2, ఎఫ్ఎస్ 1, 2, చిన్నపిల్లల వార్డుల్లో పడకల కొరత తీవ్రంగా ఉంది. ఆస్పత్రిని 500 పడకల నుంచి 1000 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తామని ప్రభుత్వం, జిల్లా ప్రజాప్రతినిధులు పలుమార్లు హమీలిచ్చినా.. అవి అమలుకు నోచుకోవట్లేదు. దీంతో ఏటా జ్వరాల సీజన్‌లో రోగుల పరిస్థితి దయనీయంగా మారుతోంది.



చిన్నపిల్లల వార్డులో ఒకే పడకపై ముగ్గురు చిన్నారులు



పోస్టునేటల్ వార్డులో బాలింతల అవస్థలివీ..

సర్వజనాస్పత్రిలో ఎటు చూసినా జనం. 'బాబు నాయనా, మా పిల్లలు జ్వరం. ఎక్కడ చూసేది' అంటూ చేతిలో ఓపీ చీటీలు పట్టుకుని జ్వర పీడితులు తిరుగుతూ కనిపిస్తున్నారు. నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బుధవారం 1800 మంది బాధితులు జిల్లా ఆస్పత్రికి వచ్చారు. ఎవరినీ కదిలించినా.. వణికి పోతున్నారు. ఓపీలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. రోగులు బారులు తీరారు. ఒక్కసారిగా అధిక సంఖ్యలో రావడం, అదే రోజున హౌస్ సర్జన్లు సమ్మెలోకి వెళ్లడంతో చికిత్సలు అందక రోగులు నరకం చూశారు.

కొన్ని రోజులుగా సర్వజనాస్పత్రిలో అడ్మిషన్‌లో ఉన్న వారి వివరాలివీ..

తేదీ	అడ్మిషన్‌లో ఉన్నవారు మొత్తం	జ్వర పీడితులు				డెంగీ బారిన పడిన వారు			
		మొత్తం	స్త్రీ	పు	చిన్నారులు	మొత్తం	స్త్రీ	పు	చిన్నారులు
16	921	101	26	41	34	3	0	1	2
17	1013	130	40	50	40	3	1	1	1
18	1012	145	45	55	45	7	1	1	5
19	1043	144	45	53	46	10	3	3	4
21	1070	156	44	53	59	15	5	5	5
22	1097	165	47	55	63	8	3	2	3

లేబర్‌వార్డు వద్ద ఖాళీ ప్రదేశంలో సేద తీరుతున్న గర్భిణులు, రోగులు, బాలింతలు, చిన్నారులు



సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు..

జిల్లాలో విష జ్వరాలు ప్రబలుతుండడంతో అనంతపురం సర్వజనాస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆస్పత్రిలో సిబ్బంది లేకపోవడంతో పలు విభాగాల్లో చికిత్స అందక తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఓపీ కౌంటర్‌లో చీటీలు ఇచ్చే సిబ్బంది తక్కువగా ఉండడంతో క్యూలైన్లలో గంటల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. మందులిచ్చే విభాగంలో కూడా పరిస్థితి ఇలానే ఉంది.



ఎక్స్‌రే రూం వద్ద గుమికూడిన రోగులు

ముందుస్తు చర్యలేవీ?

ఏటా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో వైద్య, గ్రామ పంచాయతీ, ఐసీడీఎస్ సిబ్బంది, సంబంధి శాఖాధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తూతు మంత్రంగా ర్యాలీలు చేపట్టి, చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన కరపత్రాలను పూర్తిస్థాయిలో ప్రజలకు చేర్చట్లేదు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించట్లేదు. గ్రామ పంచాయతీల్లో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలున్నాయి. మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడంతో పలు చోట్ల అతిసారం ప్రబలుతోంది. దోమల నివారణకు గ్రామ పంచాయతీల్లో ఫాగింగ్, స్ప్రేయింగ్ తదితర నివారణ చర్యలు చేపట్టిన పాపాన పోలేదు. దీంతో స్థానికంగా పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, గ్రామీణ సబ్ సెంటర్లలో సరైన వైద్యం అందక జిల్లా కేంద్రానికి బారులు తీరుతున్నారు. సర్వజనాస్పత్రిలో పడకల కొరత తీవ్రంగా ఉంది. భారీగా తరలివస్తున్న రోగులు పడకలు లేక, ఇబ్బంది పడుతున్నారు.



ఎఫ్‌ఎం వార్డులో పడక కోసం బిడ్డతో నిరీక్షిస్తున్న రోగి

ఎక్స్‌రే తీయమంటే రేపు రమ్మంటున్నారు..



మా కూమారుడు కడపునొప్పితో రెండ్రోజుల క్రితం ఆస్పత్రిలో చేరాడు. ఎక్స్‌రే అవసరమని డాక్టర్లు పంపించారు. ఎక్స్‌రే కోసం ఇక్కడికి వస్తే.. 'సమయం లేదు.. సిబ్బంది లేరు.. రేపు రండి' అని వెనక్కి పంపుతున్నారు. ఉదయం నుంచి 12 గంటల వరకు ఎక్స్‌రే కోసం ఎదురు చూశాం.. చివరకు ఇలా చేయడం తగదు. అధికారులు తక్షణమే తగిన సిబ్బందిని నియమించాలి.

- ఎల్లమ్మ, రోగి బంధువు

మూడు గంటలైనా పట్టించుకోలే : లక్ష్మి, రోగి

ఉదయం 9 గంటలకు ఆస్పత్రికొచ్చా. 12 గంటలైనా ఎవ్వరూ పట్టించుకోలేదు. వార్డులోకొచ్చి, మూడు గంటలైంది. సెలైన్ బాటిల్ ఇచ్చారే తప్పా, ఎక్కించిన పాపాన పోలేదు. బెడ్డు కూడా లేదు. ఎఫ్‌ఎం వార్డులో చాలా మంది నా లాగే ఇబ్బందులు పడుతున్నారు. రోగం కన్నా, ఇక్కడి సమస్యలే తీవ్రంగా బాధిస్తున్నాయి.



ఎక్స్‌రే పొందాలంటే నరకమే

నా భార్యకు కనగానిపల్లి ప్రభుత్వాస్పత్రిలో ప్రసవమైంది. బాబు అనార్యోగంగా ఉండటంతో సోమవారం ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చాం. వైద్యుల సూచన మేరకు ఎక్స్‌రే కోసం వచ్చాం. కనీసం చిన్నారి అని కూడా చూడకుండా గంటల తరబడి నిరీక్షించేలా చేశారు. చివరకు సిబ్బందితో వాగ్వాదం చేస్తే తప్పా.. ఎక్స్ రే తీయ్యలేదు. నా పరిస్థితే కాదు.. ఇక్కడికొచ్చే అందరి పరిస్థితి ఇలాగే ఉంది. రోగులకు న్యాయం చేయాలి.



- శివ, చిన్నారి తండ్రి

జిల్లా కేంద్రంలోని సర్వజనాస్పత్రికెళ్తే.. పట్టించుకునే దిక్కుండడు. అంబులెన్స్‌లో రోగిని తీసుకెళ్లినా.. భుజాలమీదో, వీల్‌చైర్‌లోనో, స్ట్రెచర్‌పైనో.. వేసుకుని, బంధువులే తీసుకెళ్లాలి. అక్కడి నుంచి వార్డులకు కూడా అదే పరిస్థితి. వార్డుల నుంచి వైద్య పరీక్షలు, ఎక్స్‌రేలకు సైతం ఇలానే తీసుకెళ్లాలి. ఎవరి వీల్ చైర్ వారే తోసుకెళ్లాలి. ఎవరి స్ట్రెచర్ వారే లాక్కెళ్లాలి. ఎందుకంటే ఆస్పత్రిలో ఎఫ్ఎన్‌ఓలు, ఎంఎన్‌ఓలు కరువయ్యారు. ఉన్న కొద్దిమంది కూడా, మందులు, గుడ్డలు తీసుకెళ్తూ.. రోగులను తరలించడం తమ పని కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు కళ్లు మూసుకుని, తిరుగాడుతున్నారు.

అనంతపురం వైద్యం



వీల్‌చైర్‌లో రోగిని తీసుకెళ్తున్న బంధువు

ఎవరి స్ట్రెచర్..

సర్వజనాస్పత్రిలో ఎఫ్ఎన్ఓ, ఎంఎన్ఓల కొరత..

స్ట్రెచర్, వీల్ చైర్లను బంధువులు తీసుకెళ్లాల్సిందే..

అధికారుల్లో కనిపించని చలనం..



వాళ్లే తోసుకెళ్లాలి!

ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులను ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓల కొరత కారణంగా వారి బంధువులే తీసుకెళ్లాల్సి వస్తోంది. ఆస్పత్రిలో అడ్మిట్ అయిన రోగులను ఎక్స్‌రే, స్కానింగ్ తదితర పరీక్షలకు తీసుకెళ్లాల్సి వస్తే.. తగిన సిబ్బంది లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో రోగి బంధవులే ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓల అవతారమెత్తుతున్నారు. మరికొందరైతే మరీ దారుణం. వీల్‌చైర్లు, స్ట్రెచర్లు లేకపోవడంతో బంధువులు ఎత్తుకుని.. చేతులతో పట్టుకుని, తీసుకెళ్తున్నారు. వృద్ధులు కర్రల సాయంతో వెళ్తుండటం శోచనీయం. సర్వజనాస్పత్రిలో 500 పడకలకు గాను, 150 మంది ఎంఎన్ఓలు, ఎఫ్ఎన్ఓలు అవసరం. కేవలం 30 మంది మాత్రమే ఉన్నారు. వారు కూడా వేర్వేరు పనుల్లో ఎక్కువగా నిమగ్నమై ఉంటున్నారు. పోస్టులను భర్తీ చేయాలని ఎప్పట్నుంచో కోరుతున్నా.. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా.. ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులను బంధువులు తీసుకెళ్తుంటే.. చూస్తున్నారే తప్పా.. స్పందించట్లేదు. దీంతో రోగులను వీల్ చైర్లు, స్ట్రెచర్లపై బంధువలే తీసుకెళ్లడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇప్పటికైనా ఆస్పత్రి ఉన్నతాధికారులు తగిన సిబ్బందిని నియమించాలని రోగులు కోరుతున్నారు.



ఇలాంటివి నిత్యకృత్యం: రోగిని భుజాలపై మోసుకెళ్తున్న దృశ్యం

సర్వజనాస్పత్రికెళ్తే..
ఎవరి చావు వారిదే..
ఏమని అడగరు..
ఎవ్వరూ పట్టించుకోరు..

అంబులెన్స్‌లో రోగిని
తీసుకెళ్లినా..
ఎంఎన్‌ఓలు,
ఎఫ్ఎన్‌ఓలుండరు..
వీల్ చైర్లు, స్ట్రెచర్లు..
ఉండొచ్చు.. ఉండక పోవొచ్చు..

రోగిని భుజాలపై
ఎత్తుకుని వెళ్తున్నా..
ఆ కష్టం ఎవ్వరికీ కనిపించదు..
వీల్ చైర్‌లో వేసుకుని, ఏడ్చు
కుంటూ వెళ్తున్నా..
ఆ గుండె రోదన
ఎవ్వరికీ వినిపించదు..
స్ట్రెచర్‌పై వేసుకుని,
మహిళలే తోసుకెళ్తున్నా..
ఏ ఒక్కరూ సాయపడరు..
పండు ముసలోళ్లు.. పడుతూ..
లేస్తూ.. వస్తున్నా..
అయ్యో..! పాపం
అనే వారు కూడా ఉండరు..

రోగులు, వారి బంధువులు..
ఇన్ని బాధలు పడుతున్నా..
ఉన్న కొద్దిమంది ఎఫ్ఎన్‌ఓలు,
ఎంఎన్‌ఓలు..
తాపీగా వీల్ చైర్‌లో మందులు
మోసుకెళ్తుంటారు..
పక్కనే చచ్చిపోతున్నా...
వాళ్లకు పట్టదు..

ఏమిటీ దుర్మార్గం?
ఇది ఆస్పత్రేనా?
ఇక్కడ మనుషులే ఉన్నారా?
మానవత్వమనేది ఉందా?

ఉంటే.. వీల్ చైర్లు బంధువులు..
ఎందుకు తోసుకెళ్తారు?
స్ట్రెచర్లు.. మహిళలు
ఎందుకు లాక్కెళ్తారు?



వీరిపైనా.. కనికరం చూపరేం?: కర్ర సాయంతో వస్తున్న వృద్ధుడు





వీల్‌చైర్‌పై రోగిని తీసుకెళ్తున్న బంధువులు



మహిళలైనా.. లాక్కెళ్లాల్సిందే: స్ట్రెచర్‌పై రోగిని తీసుకెళ్తున్న దృశ్యం



వెండి వినాయకుడిని ఊరేగిస్తున్న దృశ్యం

కొలువుదీరిన వెండి వినాయకుడు

గుంతకల్లు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని అవోపా వినాయక ఉత్సవ సమితి నాయకులు వెండి వినాయకుడిని శ్రీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో కొలువుదీర్చారు. గురువారం ఉదయం ఎస్‌బీహెచ్ లాకర్ నుంచి రజత గణేశుడిని అవోపా రాష్ట్ర అధ్యక్షుడు పువ్వాడి చంద్రశేఖర్ ఇంటికి చేర్చి, పూజలు చేయించారు. అక్కడ స్వామివారిని సాయంత్రం 4-00 గంటలకు పుష్పాలతో అలంకరించి, ఊరేగింపు ప్రారంభించారు. ఊరేగింపు స్వామివారి శాశ్వత ఊంజల దాత భాస్కర రంగయ్య ఇంటి వద్దకెళ్లగా, ఆయన రజత పుష్పాలతో ఆహ్వానం పలిచారు. అనంతరం అక్కడి నుంచి మేళతాళాలతో స్వామివారిని శ్రీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయానికి చేర్చారు. ఆలయంలో సాయంత్రం 6 గంటలకు వెండి వినాయకుడిని సంప్రదాయ బద్ధంగా పంచగంగలతో అభిషేకించారు. అనంతరం ఊంజలసేవ, అష్టదళ పాదపద్మార్చన, మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ, అవోపా, వాసవీ క్లబ్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



వెండి వినాయకుడి ప్రతిమ

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
   a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
   b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
   c) The base colour of the note is Fluorescent Blue.
   d) All the above e) None of the above
2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
   a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
   c) RS.10 lakhs d) Rs.15 Lakhs
   e) None of these
3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between __________**
   a) 2 days b) 3 days
   c) seven days to one year
   d) 4 days e) 5 days
4. **What is "Repo"?**
   a) Reasonable interest rate
   b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
   c) Responsible interest rate
   d) Rounding interest rate
   e) None of these
5. **What is "Reverse Repo" ?**
   a) It is Bank Rate
   b) It is Marginal Standing Facility
   c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
   d) It is Cash reserve e) None of these
6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
   a) Collateral selection,
   b) Payment and settlement,
   c) Custody and management
   d) All the above e) None of these
7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
   a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
   d) 1 lakh e) None of these
8. **When Economic Survey Vol.2 was released?**
   a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
   c) August 12, 2017 d) March 1, 2017
   e) None of these
9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
   a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
   b) Profits c) Donations
   d) Humanitarian help e) None of these
10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
   a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
   b) CPC c) Cr.P.C. d) IPC
   e) None of these
11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
   a) Soft Power: Incredible India 2.0;

BANK PO/ CLERKS EXAM SPECIAL

   b) Education and Skill Development;
   c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
   d) Digital India; New India by 2022
   e) All the above
12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
   a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
   c) Vinod Rai d) AravindPanagariya
   e) None of these
13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to ter ms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?**
   a) Finance Minister
   b) Minister for Road Transport & Highways
   c) Minister of Administrative Department
   d) All the above e) None of these
14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
   a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%
15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large borrowers?**
   a) Borrowers of Rs.1 Crore
   b) Borrowers of Rs.2 Crore
   c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
   d) Borrowers of Rs.3 Lakhs
   e) None of these
16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
   a) A single window
   b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
   c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
   d) All the above e) None of these
17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
   a) 180 days (extendable by a further 90 days)
   b) 30 days c) 15 days d) 20 days e) 5 days
18. **When Asset Quality Review (AQR) exercise as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
   a) 2014-15 b) 2015-16 c) 2011-12
   d) 2010-11 e) None of these
19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
   a) City
   b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
   c) Civil d) Cash e) Count
20. **In the abbreviation WALR, the letter W stands for what?**
   a) Week
   b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
   c) Weak d) Worst e) None of these
21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
   a) Trusts b) Financial Institutions
   c) Autonomous bodies
   d) NGOs e) None of these
22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Deri vatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
   a) Issuers b) Investors
   c) Issuing and Paying Agents (IPAs)
   d) All the above e) None of these
23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
   a) Companies
   b) Non-Banking Finance Companies (NBFCs)
   c) All India Financial Institutions (AIFIs)
   d) All the above
   e) None of these
24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
   a) Social culture b) Credit culture
   c) Judicial d) Philosophical
   e)None of these
25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
   a) 15th August, 2017
   b) 17th August, 2017
   c) 25th August 2017 d) 9thAugust , 2017
   e) None of these
26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
   a) People purchasing gold
   b) People adopting the use of smart devise swiping for purchases they make.
   c) People purchasing silver
   d) People purchasing vehicles
   e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d 2) b 3) c 4) b 5) c 6) d 7) b 8) c 9) a 10) a 11) e 12) a 13) d 14) b 15) c 16) d 17) a 18) b 19) b 20) b 21) b 22) d 23) d 24) b 25) c 26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 32

పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్‌ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7

అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్‌ఎస్/ ఎల్‌ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3

చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001

వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 101

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7

అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.

వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

దరఖాస్తు ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 10

క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్

అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లిష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.

వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3

చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331

వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?


సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర
24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్లి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	20) డి	27) ఎ	34) సి
1) డి	7) ఎ	14) సి	21) బి	28) సి	35) సి
2) సి	8) బి	15) బి	22) ఎ	29) బి	36) డి
3) బి	9) ఎ	16) ఎ	23) డి	30) సి	37) డి
4) సి	10) బి	17) బి	24) సి	31) సి	38) సి
5) బి	11) ఎ	18) డి	25) సి	32) డి	39) ఎ
6) ఎ	12) సి	19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

'చవితి' సందడి


వినాయకులతో సెల్ఫీ

గణనాథా .. గణేషా..!
ఏడాదికి ఒక్కసారి వచ్చే
నీ పండగంటే పిల్లా పాపలందరికీ సంబరమే
రంగుల రంగుల విగ్రహాలను కొలువుదీర్చి
విద్యుత్ కాంతుల హంగులు చేకూర్చి
రకరకాల పుష్పాలతో అలంకరించి
వివిధ పిండి వంటలు సమర్పించి
దండిగా దండాలు పెట్టి
చల్లనయ్యవని.. మమ్మల్ని చల్లగా చూస్తావని
ఎన్నో ఆశలతో అర్చించేము
ఏడాదికొకసారి వస్తావు
మా ఆతిథ్యము స్వీకరించి వెళ్తావు
కానీ నువ్వు మాకు చేసిన మేలేంది..?
వస్తూ వస్తూ మీ నాన్ననడిగి
గంగమ్మను నేలకు తీసుకురావచ్చుగా..
మూషికవాహనం అధిరోహించి
మేఘాలపై తేలియాడుతూ వచ్చే నీవు
మొయిలు తల్లికి చెప్పొచ్చుగా
మా కరువుసీమపై కాసింత కరుణ చూపమని
మా శక్తికొద్ది పూజించిన మేము
నిన్ను నిమజ్జనం చేయకుండా
ఒట్టి చెరువులు, బావుల్లో పడేయాలంటే
గుండె తరుక్కుపోతొందయ్యా..!
ఉండ్రాళ్లు ఊడ్చేసి పోవడమేనా...
మాకు కాసింత ఉపకారం చేసేది ఏమైనా ఉందా?
ఉప్పు పప్పు దగ్గర నుంచి..
విద్యా వైద్యం దాకా ప్రతిది పిరిమై
సామాన్యులు సచ్చిపోతున్నారు
కాస్త అవి తగ్గే మార్గం చూపు స్వామి
పల్లె నుంచి పట్నం దాకా అన్నీ వెతలే
కష్టాలు కడతేర్చి.. విఘ్నాలు తొలగించి
ఎల్లరకు ఆనందం
అందించవయ్యా గౌరీ తనయా!

కొనుగోలుదారులతో కిక్కిరిసిన దుకాణాలు
వాడవాడలా వెలిసిన వినాయక మండపాలు
నేడే వినాయక చవితి



అనంతపురం టౌన్: నగరంలో వినాయక చవితి ఉత్సవాల సందడి ఘనంగా ప్రారంభమైంది.. వినాయక ప్రతిమలు, పూజా సామగ్రి కొనుగోలుదారులతో దుకాణాలు, నగర వీధులు కిక్కిరిసాయి. ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెంకొంది. వాడవాడలా వినాయక మండపాలు వెలిశాయి. మండపాల్లో వినాయక ప్రతిమలను కొలువుదీరుస్తున్నారు. వినాయకుడిని కొలువుదీర్చేందుకు పలు ప్రాంతాల్లో భారీ సెట్టింగులతో ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలో గణేష ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసే గణనాథుడి మండపానికి ఎంతో ప్రత్యేకత ఉంది. శుక్రవారం నిర్వహించే వినాయక చవితి వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాలన్నీ భక్తులతో కిటకిటలాడనున్నాయి.


పండుగ సరుకుల కొనుగోలుదారులతో కిక్కిరిసిన పాతూరు

సందడే... సందడి..

ఆది దేవుడైన వినాయక చవితి వేడుకలను జరుపుకునేందుకు ప్రజల షాపింగ్‌లతో మార్కెట్లన్నీ సందడిగా మారాయి. గురువారం పాతూరులోని కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాలతోపాటు క్లాక్‌టవర్, నడిమివంక, తదితర ప్రాంతాలు జనాలతో కిక్కిరిసిపోయాయి. పండుగ సామగ్రి కొనుగోళ్లతో ప్రజలు బిజీగా సాగారు. కాగా కొనుగోలుదారులతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

యథావిధిగా కూరగాయల ధరలు

వినాయక చవితి పండుగ నేపథ్యంలో నిత్యావసరాల ధరలు గతంలో కంటే ఈసారి యథావిధిగా వున్నాయి. గతంలో పండుగ దగ్గరపడే కొద్దీ ధరలు రెట్టింపు అయ్యేది.. లేదా ఎంతో కొంత అయినా పెరిగేవి. కానీ ఈ ఏడాది దాదాపుగా కూరగాయల ధరలన్నీ నిలకడగానే ఉన్నాయి. పచ్చి మిర్చి కిలో రూ.40 వుండగా ప్రస్తుతం రూ.20లకు చేరుకుంది. రూ.20 ఉన్న టమోటా ధర రెట్టింయి అయి రూ.40లకు చేరుకుంది. ఇక క్యారెట్ రూ.40, ముల్లంగి రూ.40, కాకర రూ.20, అదేవిధంగా బీర, బెండకాయ, బీన్స్, చిక్కుడు తదితర ధరలు యథాతథంగా ఉన్నాయి.

రూ.500 పెట్టినా సంచి నిండడం లేదు



పండుగ అనేది ప్రతి ఇంట్లో తప్పకుండా జరుపుకునేది. కూరగాయల కోసం రూ.500 నోటు తీసుకెళితే కనీసం సగం సంచి కూడా రావడంలేదు. మూడేళ్ల క్రితం రూ.150లకు వచ్చేవి. ప్రస్తుతం రూ.500 పెట్టినా సంపూర్ణంగా పండుగ చేసుకోలేని పరిస్థితి. ప్రభుత్వ ధరలను అదుపు చేయాలి.

మంజుల, గృహిణి

ధరలు అదుపు చేయాలి



నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు నానాటికీ పెరిగిపోతున్నాయి. మధ్య తరగతి ప్రజలు పండుగలు జరుపుకోలేని పరిస్థితి. ప్రభుత్వం స్పందించి ధరలు అదుపులోకి తేవాలి. పూజా సామగ్రికే రూ.300లకు పైగా వెచ్చించాల్సి ఉంది.

- గౌతమి, గృహిణి


రెండో రోడ్డులో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మిరెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సిబ్బంది


మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ సరిపూటి రమణ



విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో...

మట్టి ప్రతిమలే వినియోగించాలి: ఎస్పీ

అనంతపురం టౌన్: వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి వినాయక ప్రతిమలే వినియోగించాలని, పర్యావరణానికి హాని కలిగించే (పీవోపీ)ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల కంటే మట్టితో తయారు చేసిన ప్రతిమలే శ్రేయస్కరమని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం టీటీడీ హిందూ ధర్మ ప్రచార మండలి ఆధ్వర్యంలో శ్రీపాద వారి సహకారంతో సరోజిని రోడ్డులో ప్రాద వేణు అధ్యక్షతన మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన ప్రతిమలతో పర్యావరణానికి ఎటువంటి ముప్పు ఉండదన్నారు. అనంతరం దాదాపు 2 వేల మందికి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్తీక్, ధర్మప్రచార మండలి జిల్లా కార్యదర్శి నాగేశ్వరి, ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ, టీడీపీ నాయకుడు సింగవరం రవీంద్రనాయుడు, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే 27వ డివిజన్‌లోనూ కార్పొరేటర్ సరిపూటి రమణ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో..

రెండో రోడ్డులో ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ లక్ష్మిరెడ్డి చేతులమీదుగా వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోఆర్డినేటర్లు రమేష్‌బాబు, మమత, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సాయి అప్నా గ్రూప్స్ ఆధ్వర్యంలో...

హౌసింగ్‌బోర్డులోని సాయి అప్నా గ్రూప్స్ కార్యాలయంలో నిర్వాహకుడు చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో...

మొదటి రోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దాదాపు 1000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.


మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్, శ్రీపాద వేణు


సప్తగిరి సర్కిల్‌లో విద్యుత్ వెలుగులు


అప్రెంటిస్ నియామకానికి నోటిఫికేషన్ జారీ

రాయదుర్గంటౌన్ : రాష్ట్రంలోని పురపాలక సంఘం కార్యాలయాల్లో టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసేందుకు డిప్లమో అప్రెంటిస్ నియామకానికి నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణ తెలిపారు. దరఖాస్తుదారులు ఏప్రిల్ 1, 2017 నాటికి 18 సంవత్సరాలు వయసుతోపాటు ఎస్ఎస్‌సీ, తత్సమానపరీక్షలో ఉత్తీర్ణులై డిప్లమో సివిల్ ఇంజనీరింగ్ కోర్స్ 2013 సంవత్సరం తరువాత ఉత్తీర్ణత పొందిన వారు అర్హులని పేర్కొన్నారు. డిప్లమో కోర్సులో మెరిట్ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి గలవారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.డీటీసీపీ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతపురం, చిత్తూరు, కర్నూలు, వైఎస్సార్ జిల్లా మొత్తం 74 పోస్టులు ఉన్నట్లు తెలిపారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శుక్రవారం రాయదుర్గంలో ఉంటారు. పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను దర్శించుకుంటారు.



రాయదుర్గం : మధు : వివేకం
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్‌వీ సినిమాక్స్ : లై
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : పిదా
ఉద్దేహాళ్ : తాజ్ : జయ జానకి నాయక

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

రాయదుర్గంరూరల్ : చదం గొల్లలదొడ్డి గ్రామంలో ఎనిమిదేళ్లుగా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు శివశంకరప్ప, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రమాదేవిలకు గురువారం హెచ్ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలు వేసి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగనాథ, పరమేశ్వరప్ప, కారుమంచి, గణేష్, ఎంపీటీసీ యర్రమ్మ, గ్రామస్థులు నాగప్ప, బాగూరప్ప, ఈరణ్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కానికే రెవెన్యూ గ్రామసభలు

రాయదుర్గంరూరల్ : రైతుల చిన్న చిన్న భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. గురువారం పట్టణంలోని మారెమ్మ గుడి వద్ద వాల్మీకి కళ్యాణ మంటపంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆరు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూసమస్యల పరిష్కారానికి రెండు, అడంగల్ సవరణకు నాలుగు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో గోవిందరాజులు, రైతులు పాల్గొన్నారు.

డీ హీరేహాళ్‌లో : మండలంలోని లింగమనహళ్లి, జాజురకల్లు గ్రామాల్లో గురువారం రెవెన్యూ శాఖ గ్రామ సభలు నిర్వహించింది. తహసీల్దార్ ఖలీజున్ కుబ్రా, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు. గ్రామసభలకు ఎనిమిది దరఖాస్తులు రాగా వాటిలో ఆరు దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. ఆదేవిధంగా ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తహసీల్దార్ ప్రజలకు సూచించారు.

బొమ్మనహాళ్‌లో : గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని ఆర్ఐ ఎం.ఎం వీరేష్ అన్నారు. గురువారం బొల్లనగుడ్డం, దర్గాహొన్నూరులలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. 1బి అడంగల్, ఆన్‌లైన్ తదితర రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు వంశీ కృష్ణ, పెన్నోబులేసు, సర్పంచ్ కేశప్ప, ఎంపీటీసీ గోపాల్, రైతులు పాల్గొన్నారు.

బాస్ ఆజ్ఞతో కదిలిన పోలీసు యంత్రాంగం

వందకు పైగా వాహనాల సీజ్

రాయదుర్గం : జిల్లా బాస్ సీరియస్‌గా ఆదేశాలు జారీ చేసిన వెంటనే ఉలిక్కిపడ్డ పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా రోడ్డెక్కి ద్విచక్రవాహనదారులపై కొరడా ఝుళిపించారు. గురువారం రాయదుర్గం మండలంలోని ఉడేగోళం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడి, ఒకరు మృతి చెందడంతో జిల్లా ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లైసెన్సులు లేకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపటం లాంటి వాటితోనే ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిపై ఎందుకింత నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహించడంతో సర్కిల్‌లోని ఐదు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐలు తమ సిబ్బందితో తనిఖీలు ప్రారంభించారు. గురువారం సాయంత్రం నిర్వహించిన తనిఖీల్లో వందకు పైగా ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ద్విచక్రవాహనదారులు గగ్గోలు పెడుతున్నారు.



పోలీస్ స్టేషన్ ఎదుట ఉంచిన సీజ్ చేసిన వాహనాలు

వినాయక చవితి సందడి !

- 300 చోట్ల మంటపాల ఏర్పాటు
- శాంతిభద్రతలపై పోలీసుల పర్యవేక్షణ
- నిమజ్జనానికి వెంటాడుతున్న నీటి సమస్య

రాయదుర్గం : జైజై...గణేశా... జైకొట్టు గణేశా... అభయమివ్వు బొజ్జ గణేశా.. అంటూ వాడవాడల్లో వినాయక చవితి సందడి ఊపందుకుంది. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోను బొజ్జగణపయ్యల ప్రతిష్టకు మంటపాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసి విద్యుద్దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే మంటపాల ఏర్పాటు ప్రక్రియను పూర్తిచేసిన గణేశ భక్తమండలిలు వినాయక కొలువు కోసం నిరీక్షిస్తున్నారు. భారీ ఎత్తున కొలువుదీరే ప్రాంతాల్లో మాత్రం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశారు. పోలీసుల అనుమతిని తీసుకుని ప్రతిష్ఠిస్తున్న వినాయకులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ వస్తున్నారు. ప్రధానంగా అనుమతి లేకుండా కొలువు దీర్చుతున్న చోట మాత్రం పోలీసులే వెళ్లి హెచ్చరించి వస్తున్నారు. వాడవాడల్లో ఏర్పాటు చేసిన మంటపాల్లో ప్రసాద వినియోగాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళిక రూపకల్పన చేశారు. నియోజకవర్గంలో 300 దాకా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నట్లు తెలుస్తోంది.

బజార్లో వ్యాపారాల రద్దీ : వినాయక చవితి పండుగ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా సాగుతోంది. ముఖ్యంగా పట్టణంలో వ్యాపార దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. పండుగ వాతావరణం వేడెక్కుతోంది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు అంగళ్ల ముందు రద్దీ ఏమాత్రం తగ్గలేదు. ఎలక్కాయలు, చెరుకు గడలతో పాటు చిన్న చిన్న బొజ్జగణపయ్య విగ్రహాల వ్యాపారస్తులు మాత్రం గతంతో వ్యాపారాన్ని పోల్చితే తక్కువేనని నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



వినాయక ప్రతిష్ఠకు సిద్ధమైన మంటపం



పండ్లు కొనుగోలు చేస్తున్న దృశ్యం

నిరంతరం పోలీసు పర్యవేక్షణ : నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాల ప్రతిష్ఠ మంటపాల వద్ద పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతోంది. పోలీసుల కనుసన్నల్లో ప్రతిష్ఠలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు శాంతిభద్రతల పట్ల అప్రమత్తంగా ఉంటున్నారు. ఈ యేడాది సమస్యాత్మకంగా వున్న గ్రామాల్లో విగ్రహాల ప్రతిష్ఠకు పోలీసులు అనుమతులు ఇవ్వడంలేదు.

వినాయకునికి నిమజ్జన కష్టాలు : వినాయక చవితి పండుగను ఘనంగా జరిపినప్పటికీ నిమజ్జనానికి నీటి సమస్య వెంటాడుతోంది. గతంలో తుంగభద్ర ఎగువకాలువకు ఈపాటికి నీరు విడుదల అయివుండేవి. దీంతో నిమజ్జనానికి అంతగా సమస్య వుండేది కాదు. ఈ యేడాది హెచ్చెల్సీకి నీటి విడుదల కాకపోవడంతో కాలువలో చుక్కనీరు కూడా లేవు. నిమజ్జనం సమయానికి వర్షాలు కురిసి కుంటలు నిండుతాయనే ఆశతో నిర్వాహకులు నిరీక్షిస్తున్నారు.

విద్యాసంస్థల నిర్వాహకులపై దాడులు అమానుషం

రాయదుర్గంటౌన్ : ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులపై విద్యార్థి సంఘాల నాయకులు దాడులకు పాల్పడటం అమానుషమని ఆ సంఘం అధ్యక్షుడు రామనాథం పేర్కొన్నారు. కర్నూలు కట్టమంచి ప్రైవేటు పాఠశాల ప్రధాన కార్యదర్శి పుల్లయ్యపై విద్యార్థి సంఘాల నాయకుల దాడిని నిరసిస్తూ గురువారం ప్రైవేటు పాఠశాలలు బంద్ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారుల్లో నిరసన ర్యాలీ చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నాగరాజుకు, సీఐ చలపతిరావులకు వినతిపత్రాలను అందించారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యజమానులు బీఐ ప్రభాకర్, బానుమూర్తి, అయూబ్‌ఖాన్, బాబు, రామాంజనేయులు పాల్గొన్నారు.



సీఐకు వినతిపత్రం అందిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు

వినాయక చవితి ప్రశాంతంగా జరిగేలా చూడండి

రాయదుర్గంటౌన్ : వినాయక చవితి ఉత్సవాలు పట్టణంలో ప్రశాంతంగా జరిగేలా అధికారులు చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి కోరారు. పురపాలక సంఘం కార్యాలయంలోని ఆమె చాంబర్‌లో గురువారం వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం ఎక్కడ నిర్వహించాలన్న అంశంపై చర్చించారు. కార్యక్రమంలో కమిషనర్ మోతీకృష్ణ, సీఐ చలపతిరావు, ఎస్ఐ మహానంది, విద్యుత్ శాఖ ఏఈ నారాయణస్వామి, డిప్యూటీ తహసీల్దార్ బసవకుమార్, మున్సిపల్ డీఈ పోరాళ్ల సురేష్, ఏఈ వీరేష్, వైస్ చైర్మన్ నల్లపూల వెంకటేశులు, కౌన్సిలర్లు ముచ్చుగి నాగరాజు, పోరాళ్ల పురుషోత్తమ్, కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, టీడీపీ నాయకుడు లోకేష్ పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసుకోకుండా చూడాలని సీఐని కోరారు. ముఖ్యంగా ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా చూడాలన్నారు. వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించిన మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలకు చోటు చేసుకోకుండా చూడాలని ఆ శాఖ ఏఈని కోరారు. అనంతరం విగ్రహాల నిమజ్జనం కోసం అనువైన స్థలం పరిశీలించారు. కణేకల్లు రోడ్డులోని ఎంసీపీ లేఔట్ 1,2లను పరిశీలించారు.

కోడిగుడ్ల పరిశీలన : పట్టణంలోని మున్సిపల్ ప్రభుత్వ ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు పాఠశాలలో గురువారం ప్రభుత్వం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సరఫరా చేస్తున్న కోడిగుడ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కమిషనర్ మోతీకృష్ణ పరిశీలించారు. ప్రభుత్వం సరఫరా చేసిన కోడిగుడ్లు నాసిరకంగా ఉన్నాయని ఏజెన్సీ నిర్వాహకురాలు విజయలక్ష్మీ ఫిర్యాదు చేయడంతో వారు పరిశీలించారు. కోడిగుడ్లలో పురుగులు కనిపించాయి. అయితే ఈ నెల 6వ తేదీన ఏజెన్సీ నిర్వాహకులకు ప్రభుత్వం కోడిగుడ్లు సరఫరా చేసింది. ట్రాన్స్‌పోర్ట్ చేసిన సమయంలో పగిలిపోయి ఉన్న కోడిగుడ్లు గుర్తించకపోవడంతో వాటిలో మాత్రం పురుగులు ఉన్నట్లు తెలుస్తోందని చైర్‌పర్సన్ అన్నారు. పురుగులున్న కోడిగుడ్లను వెనక్కు ఇచ్చి వాటి స్థానంలో నాణ్యమైనవి సరఫరా అయ్యే విధంగా చూస్తామని తెలిపారు.



అధికారులతో చర్చిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

ఆర్టీసీ ఆధ్వర్యంలో పార్సిల్ కొరియర్ సర్వీస్

రాయదుర్గంటౌన్ : ఏఎన్ఎల్ పార్సిల్ కొరియర్ సర్వీస్ కాలపరిమితి శనివారంతో ముగుస్తుండటంతో ఆర్టీసీ ఆధ్వర్యంలో పార్సిల్ కొరియర్ సర్వీస్‌లు నడుపుతామని డీఎం మద్దిలేటి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బస్సు టాప్‌పైన, డిక్కీల్లోను, లగేజిలను తరలిస్తామన్నారు. వారంలో సోమ, మంగళవారం రెండు రోజుల పాటు ప్రత్యేకంగా రెండు గూడ్స్ వెహికల్స్ నడుపుతున్నట్లు తెలిపారు. రాజమండ్రి వరకు ట్రాన్స్‌పోర్ట్ సేవలను కల్పిస్తున్నట్లు తెలిపారు. పార్సిల్‌లు, కొరియర్లు పంపాలనుకున్న వారు కార్గో ఏజెంట్ నాగరాజును సంప్రదించాలని సూచించారు. అవసరమైతే 7382863229 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీల్లో విద్య



పసుపు పచ్చ దుస్తులతో చిన్నారుల ప్రదర్శన

రాయదుర్గంటౌన్ : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ ప్రీస్కూల్స్‌లో చిన్నారులకు విద్యను అందిస్తున్నట్లు సీడీపీవో సరోజమ్మ తెలిపారు. పట్టణంలోని కుంబారుగుండ్ల వీధిలోని మున్సిపాలిటీ ప్రీస్కూల్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఎల్లో బ్లూమ్ డేను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఐసీడీఎస్ సీడీపీవో సరోజమ్మ, సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీ టీచర్లు సునంద, అరుందతి, ప్రమీళమ్మ, చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులకు పసుపు రంగుల దుస్తులతో వివిధ వేషాధారణలు సిద్ధం చేసి ఆ రంగు ప్రాముఖ్యతను వివరించారు.

పంపాపతి స్వామి మృతికి సంతాపం

బొమ్మనహాళ్ : ప్రముఖ గురువు కర్ణాటక సంగీత విద్వాంసుడు పంపాపతి వడియార్ స్వామి మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. గోవిందవాడకు చెందిన పంపాపతి స్వామి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కురుబ సంఘం గురువైన ఆయన మృతిచెందారని తెలియగానే మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, రాయదుర్గం కురుబ సంఘం అధ్యక్షుడు హనుమంతు, కృష్ణమీన, ఎస్కే మల్లికార్జున, కే హనుమంతు స్వామి మృతదేహాన్ని సందర్శించి పుష్పమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు.

పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వధ్యేయం

అవినీతికి తావివ్వకండి

మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయలసీమ జిల్లాల హౌసింగ్ అధికారులతో సమీక్ష



మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం జిల్లాపరిషత్తు: గూడులేని నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని గ్రామీణ గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం(డీపీఆర్‌సీ)లో రాయలసీమ జిల్లాల అధికారులతో గురువారం గృహనిర్మాణ ప్రాంతీయసదస్సు జరిగింది. దీనికి మంత్రితో పాటు గృహ నిర్మాణ శాఖ ఎండీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కలను ప్రభుత్వం నిజం చేస్తోందన్నారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం కింద 2016-17వ సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల గృహాలు కేటాయించగా 1,99,768మందికి మంజూరు ఉత్తర్వులు ఇచ్చామ న్నారు. ఇందులో 1,63,716 ఇళ్లకు గ్రౌండింగ్ చేశారన్నారు. రాయలసీమ జి ల్లాల వారీగా చూస్తే చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో మొత్తం 60,185గృహాలు కేటాయించగా, 60,059మందికి మంజూరు ఉత్తర్వు లు ఇచ్చారని, ఇందులో 43,577ఇళ్లకు గ్రౌండింగ్ చేశారన్నారు. అనంతపురం జిల్లాలో 17,400మంది లబ్ధిదారులకు గృహాలు కేటాయించి, 17,352మందికి మంజూరు ఉత్తర్వులు ఇచ్చి, 99.72శాతం సాధించారన్నారు. ఇందులో 12,766 గృహాలకు గ్రౌండింగ్ చేశారన్నారు. అలాగే చిత్తూరు జిల్లాలో 15,600ఇళ్ల కేటాయింపులకు గాను వందశాతం మంజూరు ఉత్వర్వులు ఇచ్చి 7,895గృహాలకు గ్రౌండింగ్ చేశారన్నారు. కర్నూలు జిల్లాలో 16,623 గృహాలకు గాను 16,545 గృహాలకు మంజూరు ఉత్తర్వులు అందాయని, 10,903 ఇళ్లకు గ్రౌండింగ్ చేశారన్నారు. 2017-18, 2018-19సంవత్సరాల్లో నిర్మించనున్న గృహాలకు అర్హులైన లబ్ధిదారులను వేగవంతంగా గుర్తించాలన్నారు. వీటిలో చిత్తూరు జిల్లాలో 26,750 ఇళ్లు కేటాయించగా 22,367మంది లబ్ధిదారులను గుర్తించి, 19,094 మందికి మంజూరు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. కడప జిల్లాలో 21,350ఇళ్లు కేటాయించగా.. 16,907మందిని గుర్తించి, 12,186 మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. అనంతపురం జిల్లాలో 31,978 ఇళ్లు కేటాయించగా 6,630 మంది లబ్ధిదారులను గుర్తించి, వారందరికీ మంజూరు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. కర్నూలు జిల్లాలో 33వేల ఇళ్లు కేటాయించగా 14,949 మంది లబ్ధిదారులను గుర్తించి 14,943 మందికి మంజూరు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. వీటిలో 2016-17సంవత్సరానికి సంబంధించిన ఇళ్లను వచ్చే సెప్టెంబర్ 15వ తేదీలోగా వందశాతం గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే 2017-18, 2018-19సంవత్సరాలకు సంబంధించి సెప్టెంబర్ 15లోగా 100శాతం లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ 30నాటికి గ్రౌండింగ్ జరగాలని ఆదేశించారు. ప్రీ-ఎన్టీఆర్ హౌసింగ్ విభాగంలో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం రూ.25వేలు చొప్పున మంజూరు చేసిందని, వాటి నిర్మాణాలు పూర్తి చేసి దసరా పండుగకు గృహ ప్రవేశం చేయించాలని ఆదేశించారు. అవినీతికి తావులేకుండా అధికారులందరూ పారదర్శకంగా పనిచేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. గృహనిర్మాణ శాఖ ఎండీ కాంతిలాల్ దండే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రెండేళ్లలో 10లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారలందరూ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు వందశాతం గ్రౌండింగ్ చేసి పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ... రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి స్వయంగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ జిల్లాలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి అధికారులందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. ఇక పై ఏ కారణాలూ చూపకుండా తగినంతమంది సిబ్బందిని కేటాయించామన్నారు. ఈ నేపథ్యంలో పురోగతి సాధించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ-2 సయ్యద్ ఖాజామోహిద్దీన్, గృహనిర్మాణ శాఖ రాష్ట్ర అధికారులు శ్రీరాములు, మల్లికార్జునరావు, వెంకటరెడ్డి, సీమ జిల్లాల పీడీలు ప్రసాద్, వెంకటేశ్వర్‌రెడ్డి, ధనుంజయుడు, ఎస్‌వీఆర్ ప్రసాద్‌తో పాటు పలువురు ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

స్టైపెండ్ చెల్లించే వరకు విధుల్లో చేరం

స్టాఫ్‌నర్సులు సహకరించేలా చూడాలి

కొనసాగుతున్న జూనియర్ డాక్టర్ల నిరసన

అనంతపురం వైద్యం : ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న జూనియర్ వైద్యుల పెండింగ్ స్టైపెండ్‌ను చెల్లించేంత వరకూ విధుల్లో చేరేదిలేదని జూనియర్ డాక్టర్లు భీష్మించారు. స్థానిక సర్వజనాస్పత్రిలోని ఓపీ విభాగం ఎదుట గురువారం నల్లబ్యాడ్జిలు ధరించి, ప్లకార్డులు చేతపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో 24 గంటలూ అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నా... గత 5 నెలలుగా స్టైపెండ్‌ను పెండింగ్‌లో ఉంచడం తగదన్నారు. పలువార్డుల్లో కొందరు స్టాఫ్‌నర్సులు, నర్సులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తుండటంతో వారి పనులు కూడా తామే చేయాల్సిన పరిస్థితి తలెత్తిందని వాపోయారు. స్టైఫండ్ కోసం అధికారులకు పలుమార్లు వినతిపత్రం అందజేసినా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. సకాలంతో స్టైపెండ్ వేతనాలను అందించకపోవడంతో ఖర్చులకు డబ్బుల్లేక ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారి పరిస్థితి మరింత దారుణంగా ఉందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డుల్లో స్టాఫ్‌నర్సులు, నర్సులు రోగులకు అందించే సేవల్లో సహకరించేలా చూడాలని, పెండింగ్ స్టైపెండ్‌ను తక్షణమే చెల్లించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ వైద్యులు పాల్గొన్నారు.



ఆసుపత్రి ఓపీ విభాగం ఎదుట బైఠాయించిన జూనియర్ డాక్టర్లు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7 (శుక్రవారం)

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,సమావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7 (శనివారం)

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితులను సమీక్షించుకుంటారు. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలకు అనుకూలం. క్లెయిములు మంజూరవుతాయి. యోగ ధ్యానాలపై దృష్టి పెడతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. బదిలీలు, సీట్ల మార్పిడి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. హోటల్, క్యాటరింగ్, ఔషధ రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వాయిదాపడుతున్న ఆర్థిక వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇల్లు మార్పు, స్థలసేకరణకు నిధులు సర్దుబాటవుతాయి. గృహరుణాలు మంజూరుకు, వాయిదాల చెల్లింపులకు అనుకూలం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. సోదరీసోదరుల విషయాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూలం. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. మొండి బకాయిలు వసూలవుతాయి. గతంలో మీరు చేసిన కృషికి ఫలితం అందుకుంటారు. ఫొటోగ్రఫీ, గ్రానైట్, మత్స్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన వ్యవహారాల్లో స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. యూనియన్లు, సహకార సంఘాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పూర్వానుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తిపరమైన చర్చలు, ప్రయాణాలకు అనుకూలం. బందుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.



మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.





మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :


- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.

రంగులద్దండి





ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



క్విట్ ఇండియా చారిత్రక ఘట్టం

అదే సంకల్పంతో అభివృద్ధికి పాటుపడదాం

అధికారులు ఆ దిశగా పయనించాలి

సంకల్ప పర్వ వేడుకల్లో మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత





మాట్లాడుతున్న మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు

అనంతపురం జిల్లాపరిషత్తు: స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమానికి ఎంతో ప్రాధాన్యముందని, అదే సంకల్పంతో అభివృద్ధికి పాటుపడదామని మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత పిలుపునిచ్చారు. అధికారులు ఆ దిశగా పయనించి అందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించే లా సంకల్పం తీసుకోవాలన్నారు. సంకల్ప పర్వ వేడుకల సందర్భంగా గురువారం జిల్లాపరిషత్ సమావేశపు హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ చమన్‌సాబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామీణ గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, కలెక్టర్ వీరపాండ్యన్ హాజరయ్యారు. ముందుగా జాతిపిత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకఘట్టమన్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో వ్యాపారులు, విద్యార్థులు, సకల జనులు ఉద్యమించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది నుంచి 2020వరకు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ తాగునీరు, ఉ ద్యోగాల కల్పన, అందరికీ మరుగుదొడ్లు, గృహాలు, రోడ్లు తదితర సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో సంకల్పం తీసుకోవాలని ప్రధాని పిలుపునిచ్చిన విషయం గుర్తుచేశారు. భారత ప్రధాని ఆలోచనలకు అనుగుణంగానే ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు 2020నాటికి దేశంలోని మూడు అగ్రగామి రాష్ట్రాల్లో మన రాష్ట్రాన్ని ఒకటిగా, 2029 నాటికి అత్యుత్తమ రాష్ట్రంగా, 2050నాటికి ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలున్న రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారన్నారు. ఇప్పటికీ మరుగుదొడ్లు, రక్షిత మంచినీరు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయన్నారు. భూగర్భజలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో భూమి మీద పడిన ప్రతి వర్షపు చుక్కను భూమిలో నిక్షిప్తం చేసేవిధంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే జిల్లాలో 86వేల పంటకుంటలను నిర్మించామన్నారు. ఈ ఏడాదికి లక్ష పంటకుంటలు పూర్తి చేసే లక్ష్యంతో ముందుకెళతామన్నారు. ప్రతి ఏడాదీ ఒక లక్ష్యం నిర్దేశించుకుని సంకల్ప సిద్ధితో ముందుకెళుతున్నామన్నారు. నియోజకవర్గం, మండలం, గ్రా మం, జిల్లా అభివృద్ధికి రాష్ట్ర నాయకుల తోడ్పాటుతో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. కరువు జిల్లాలో హంద్రీనీవా, పీఏబీఆర్ ద్వారా అన్ని చెరువులకూ నీరిచ్చే సంకల్పంతో విజయవంతంగా కార్యక్రమాన్ని ముం దుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రతి గ్రామానికీ సీసీ రోడ్లు వేయాలనే సంకల్పం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రధానమంత్రి ఆశీస్సులతో అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకెళుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే తరాలకు మంచి జరగాలనే ఉద్దేశంతోనే ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారన్నారు. తద్వారానే స్వాతం త్ర్యం లభించిందన్నారు. ఈ 70ఏళ్ల స్వాతంత్ర్య భారతావనిలో చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించుకోలేకపోతున్నామన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. రాబోయే రెండేళ్లలో తాగునీటి సమస్య పరిష్కరించేలా అధికారులందరూ సంకల్పం తీసుకోవాలన్నారు. అ నంతరం జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ సూర్యనారాయణ సర్వ సంకల్పంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ సుభాషిణమ్మ, జిల్లా అధికారులు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

‘ఉత్త గ్యాస్’పై

కలెక్టర్ సీరియస్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురం అర్బన్: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి గ్యాస్ వినియో గించకపోవడంపై కలెక్టర్ వీరపాండ్యన్ సీరియస్ అయ్యారు. ‘పొగలేని బువ్వకు కాసుల కష్టాలు.. బడుల్లో ఉత్త గ్యాస్’ శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై గురువారం ఆయన స్పందించారు. వెంటనే జిల్లాలోని పాఠశాలల వివరాలతో పాటు మధ్యాహ్న భోజనానికి గ్యాస్ కొనుగోలు చేయని పాఠశాలల సమాచారం తెలియజేయాలని విద్యాశాఖను ఆదేశించా రు. అంతేకాకుండా బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుంచి గ్యాస్ ఎందుకు వినియోగించడం లేదో వివరణ తీసుకోవాలని ఆదేశించారు. దీంతో ఆ పాఠశాల హెచ్‌ఎం జిల్లా విద్యాశాఖకు వివరణ ఇచిచ్చారు. ఇంకోవైపు జిల్లాలోని గ్యాస్ కనెక్షన్లు, సమస్యల గురించి జిల్లా విద్యాశాఖ కలెక్టర్‌కు నివేదికలు అందజేసింది. ప్రతి పాఠశాలలోనూ గ్యాస్‌పైనే మధ్యాహ్న భోజనం తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

తుంగభద్ర జలాశయ సమాచారం

24-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1619.37	1617.91
సామర్థ్యం (టీఎంసీలు)	56. 54	52.75
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	23, 675	8, 786
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	800	8, 478



కొండకమర్లలో నిండిన

చెక్‌డ్యాంలు, చెరువులు



పెద్ద వంకలో ప్రవహిస్తున్న నీరు

ఓబుళదేవరచెరువు: మండలంలోని కొండకమర్లలో గురువారం తెల్లవారు జా మున కురిసిన భారీ వర్షానికి చెక్‌డ్యాంలు, ఫారంపాండ్లతో పాటు కొండకమర్ల పెద్ద చెరువుకు నీళ్లు చేరాయి. ఈ నెలలో రెండుసార్లు భారీ వర్షాలు కురవడంతో పెద్దచెరువుకు సగానికి పైగా నీళ్లు చేరాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పెద్దవంక, చెక్‌డ్యాంలు, ఫారంపాండ్లు చాలా రోజుల తర్వాత జలకళ సంతరించుకున్నాయి. వర్షం కురవడంతో ప్రధాన వీధులు జలమయమయ్యాయి. వర్షానికి ఓడీసీలోని వెలుగు కార్యాలయం ఎదుట కదిరి-హిందూపురం ప్రధాన ర హదారిపై నీరు నిల్వ ఉండడంతో ఆ నీటి మీదుగానే పాదచారులు, వాహనాలు వెళ్లాల్సి వచ్చింది. కొండకమర్లలో 53 ఎంఎం, ఓడీ చెరువులో 16.2 ఎంఎం వర్షపాతం నమోదయినట్లు ఏఎస్‌ఓ గంగాధర్ తెలిపారు. కొండకమర్లలో ఈ నెలలోనే రెండు సార్లు భారీ వర్షం కురవడంతో భూగర్భ జలాలు పెరిగాయని పలువురు రైతులు పేర్కొంటున్నారు.



కొండకమర్లలో నిండిన చెక్‌డ్యాం

ఉరవకొండలో భారీ వర్షం

ఉరవకొండ: మండల కేంద్రమైన ఉరవకొండలో బుధవారం రాత్రి సుమారు గంట పాటు భారీ వర్షం కురిసింది. 12 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఉరవకొండలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చాబాల, హోతూ రు మార్గాల్లోని వంకలు ప్రవహించాయి. వెలుగొండ సమీపంలోని హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువలోకి భారీగా వ ర్షపునీరు వచ్చి చేరింది. నీటి కుంటలు జలకళ సం తరించుకున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట లు కళకళలాడుతున్నాయి. ప్రత్యా మ్నా య విత్తనాలు వేసుకోవడానికి రైతులు సిద్ధమవుతున్నారు.



డిస్ట్రిబ్యూటరీ కాలువలోకి చేరిన వర్షపునీరు

27న తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెపై సమీక్ష

అనంతపురం సప్తగిరిసర్కిల్ :గ్రామీణ తపాలా ఉద్యోగులు ఈ నెల 22న సమ్మె విరమించిన నేపథ్యంలో ఈ నెల 27న విజయవాడలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని రాష్ట్ర కార్యవర్గసభ్యులు, బ్రాంచుల కార్యదర్శులు హాజరుకావాలన్నారు.





ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి మట్టి వినాయక ప్రతిమను అందజేస్తున్న సాయిసంస్థ సిబ్బంది, కేఎస్ఎన్ విద్యార్థినుల ర్యాలీ, మట్టి ప్రతిమలు అందజేస్తున్న కార్పొరేటర్

మట్టి వినాయక ప్రతిమలే పవిత్రం : ఎమ్మెల్యే

అనంతపురం టౌన్ : మట్టి వినాయక ప్రతిమలు ఎంతో పవిత్రమైనవని, పర్యావరణ ప్రగతికి శ్రేష్టమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు గురువారం సాయిసంస్థ ఆధ్వర్యంలో స్థానికంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. తొలి విగ్రహాన్ని పర్యావరణ ప్రేమికుడైన ఎమ్మెల్యే కు అందించారు. ప్రకృతి రక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు సాయిసంస్థ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ, సాయిసంస్థ అధ్యక్షుడు విజయసాయికుమార్, ఏఓ కిరణ్‌కుమార్, సిబ్బంది రాఘవేంద్ర, నగేష్ పాల్గొన్నారు.

రిషిత స్కూల్‌లో...

అనంతపురం అర్బన్ : నగరంలోని శాంతినగర్ రిషిత స్కూల్లో మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థుల చేత తయారు చేయించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి ప్రతిమలను చేయించి పిల్లలకు తెలియజేశారు. అనంతరం ప్రతిమలను ఇళ్లకు పంపించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సరోజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్‌వైఎఫ్ ర్యాలీ

వినాయక చవితిని కాలుష్య రహితంగా నిర్వహించుకోవాలని రాయల్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గురువారం స్థానిక టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ కొనసాగింది. మట్టి ప్రతిమలను పండుగకు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌వైఎఫ్ నాయకులు నరేంద్ర, రాజేష్,వరుణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో...

స్థానిక ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రిన్సిపాల్ రంగస్వామి ఈ నిర్ణయం తీసుకున్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బందికి గురువారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఏకో క్లబ్ సభ్యులు శ్రీదేవి, సలీంబాషా, జయరామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీధర్, సూపరిండెంట్ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో

ఎస్కేయూ : మట్టి వినాయక విగ్రహాలు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల బాటనీ అధ్యాపకురాలు విష్ణుప్రియ సూచించారు. ఏకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులతో మట్టి విగ్రహాల వాడకం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం 21 రకాల మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏకోక్లబ్ సభ్యులు వనజ, మంజుల, ప్రిన్సిపాల్ కల్యాణి, జయలక్ష్మి, మహదేవరెడ్డి, రమణ, అన్నపూర్ణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల ఆధ్వర్యంలో...

అనంతపురం కార్పొరేషన్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పలువురు కార్పొరేటర్లు నగరంలోని పలు డివిజన్లలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

గురువారం కార్పొరేటర్లు సద్దల హేమలత, సరిపూటి రమణ, నటేష్ చౌదరి తమ డివిజన్లలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎకో ఫ్రెండ్లీ గణే ష్ అయిన మట్టి వినాయక విగ్రహాలను పూజించాలన్న సంకల్పంతో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెన్నప్ప, నాగభూషణం, సరిపూటి శ్రీకాంత్, సద్దల శేఖర్, సాయి కిరణ్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వీరభద్రయ్యకు ప్రొఫెసర్‌గా పదోన్నతి

- కర్నూలుకు బదిలీ

అనంతపురం వైద్యం: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని జనరల్ మెడిసిన్ విభాగంలో పనిచేస్తున్న అసోసియేటివ్ ప్రొఫెసర్ డాక్టర్ వీరభద్రయ్యకు ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. విజయవాడలో ఆ శాఖ ఉన్నతాధికారులు గురువారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించారు. దీంతో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి నుంచి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి పదోన్నతిపై జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్‌గా ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

'ఆర్టీసీ అధికారుల వ్యవహారశైలి మారాలి'

అనంతపురం సప్తగిరిసర్కిల్: రీజియన్‌లోని ఆర్టీసీ అధికారుల వ్యవహార శైలి మారాలని ఎంప్లాయీస్ యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి కొండయ్య పేర్కొన్నారు. గురువారం కళ్యాణదుర్గం, ధర్మవరం డిపో మేనేజర్ల వ్యవహార శైలిని నిరసిస్తూ స్థానిక డిపో ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి రవీంద్ర, గ్యారేజీ కార్యదర్శి పీకే కుమార్, ముత్యాలు, రత్నం, ఇస్మాయిల్, వెంకటేశ్, కెఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'రుణ వసూలుకు చట్టపరమైన చర్యలు'

అనంతపురం ప్రెస్‌క్లబ్: రుణ వసూలుకు పరిష్కార దిశగా సిండికేట్ బ్యాంక్ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లుగా బ్యాంక్ అనంతపురం రీజనల్ మేనేజర్ కురమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఉన్న అన్ని నిరర్థక ఆస్తులకు సంబంధించిన తనఖాలను స్వాధీనం చేసుకుంటామన్నారు. బకాయిలు వసూలు చేసి రైతులు, వ్యాపారులకు రుణవితరణ చేసి జిల్లా అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ నెల29న జరిగే సిండ్ బృహత్ అదాలత్‌ను పారుబాకీదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

అంగన్‌వాడీలకు రూ.6 లక్షల నగదు అందజేత

అనంతపురం కార్పొరేషన్ : అంగన్‌వాడీల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప పేర్కొన్నారు. నగరంలో ఉన్న 122 అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి వారు నగరపాలక సంస్థ నుంచి రూ.6 లక్షల నగదును అందజేశారు. గురువారం మేయర్ స్వరూప ఛాంబర్‌లో ఎమ్మెల్యే, మేయర్ చేతుల మీదుగా ఒక్కో సెంటర్‌కు రూ.5 వేల చొప్పున చెక్కును అందించారు. అన్న అమృత హస్తం పథకానికి అవసరమైన వంట సామాగ్రి కొనుగోలుకు నగర పాలక సంస్థ నుంచి ఈ మొత్తం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

నిరాడంబరుడు నరసింహులు

సంతాప సభలో ఎమ్మెల్యే



సంతాప సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం కార్పొరేషన్ : దివంగత 34వ డివిజన్ కార్పొరేటర్ నరసింహులు వివాదరహితుడు, నిరాడంబరుడని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన కార్పొరేటర్ నరసింహులు సంతాప సభను గురువారం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ నరసింహులు ఏనాడూ కోపగించుకున్న సందర్భం లేదన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం, పార్టీపరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గంపన్న, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఆదినారాయణ, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి : సీపీఎం

అనంతపురం వైద్యం : వ్యవసాయ కూలీ పనికి వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ బోల్తాపడి గాయాలపాలైన నిదనవాడ కూలీలకు మెరుగైన వైద్యమందించాలని రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఓబుల, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ డిమాండ్ చేశారు. స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని గురువారం పరామర్శించారు. వైద్యసేవలపై అడిగి తెలుసుకున్నారు. బాధితులందరూ వ్యవసాయ కూలీ పనులు చేసుకునే పేదలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి నాగేంద్రకమార్, జిల్లా కమిటీ సభ్యులు వీహెచ్‌రాముడు పాల్గొన్నారు.

27 నుంచి పూర్తి స్థాయిలో సరుకు రవాణా

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఆర్టీసీలో సరుకు రవాణాను ఈ నెల 27 నుంచి పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కార్గో పార్శల్ సర్వీస్ డీఎం వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో డిప్యూటీ సీటీఎం గోపాల్‌రెడ్డి, అనంతపురం డీఎం బాలచంద్రుడుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ నెల26తో ఆర్టీసీతో ఏఎన్ఎల్ కుదుర్చుకున్న ఒప్పందం ముగుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో పార్శల్ సర్వీస్ మొత్తం ఆర్టీసీనే నిర్వహిస్తుందన్నారు. సరుకు రవాణాను రాష్ట్రంలోని ఏ జిల్లాలకైనా పంపించవచ్చన్నారు.ఇతర రాష్ట్రాలైన బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు కూడా ఆర్టీసీ స్వయంగా సరుకును రవాణా చేసేందుకు సిద్ధమైందన్నారు. సిబ్బంది, కంప్యూటరీకరణ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు.

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం ఢీ - ఇద్దరికి గాయాలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగర శివారులోని కళ్యాణదుర్గం రోడ్డులో గురువారం తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం ఢీకొన్న ప్రమాదంలో అనంతపురం రూరల్ మండలం కామారుపల్లికి చెందిన రామకృష్ణానాయక్, బావమరిది గోపాల్‌నాయక్ గాయపడ్డారు. వీరు ద్విచక్రవాహనంలో కళ్యాణదుర్గానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీయూడబ్ల్యుజే సభ్యత్వ నమోదు ప్రారంభం

అనంతపురం ప్రెస్‌క్లబ్ : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 25 మంది జర్నలిస్టులు సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ సభ్యత్వం తీసుకున్న వారికే సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

29న ఎస్టీయూ ధర్నా

అనంతపురం అర్బన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 29న ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి రామన్న తెలిపారు. కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసనకు జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

జిల్లా మానవ హక్కుల సంఘం జాయింట్ సెక్రటరీగా అనిల్ కుమార్



నియామక పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

అనంతపురం ప్రెస్‌క్లబ్ : జాతీయ మానవ హక్కుల సంఘం అనంతపురం జిల్లా జాయింట్ సెక్రటరీగా అనిల్ కుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు బీజీఎం రెడ్డి నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం నగరంలోని సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం బీసీ కులాల సంక్షేమ సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా అనిల్‌కుమార్ సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు నజీర్ అహమ్మద్, మునీరా, యాసర్, సెక్‌సలీం, సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.

27న ఇస్లామీ పరిచయ సదస్సు



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

అనంతపురం ప్రెస్‌క్లబ్ : ఈ నెల 27వ తేదీన నగరంలోని అశోక్ నగర్ అంబేద్కర్ భవన్‌లో దావతే ఇస్లామీ ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో ఇస్లామీ పరిచయ సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకుడు మహమ్మద్ షాకీర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మోద్దీన్ హాజరై మాట్లాడారు. సదస్సులో ముస్లిం మతపెద్దలు, మౌలాలీలు ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఖురాన్ సందేశాన్ని ఇస్తారని తెలిపారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు అంజాద్ అత్తార్, జునైద్ అత్తార్, షఫి అత్తార్, బాబా అత్తార్, యూనస్ అత్తార్ పాల్గొన్నారు.

'అగ్రవర్ణాల ముసుగులో అణచివేత తగదు'

అనంతపురం ప్రెస్‌క్లబ్ : అగ్రవర్ణాలుగా ఓసీలు అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జీ కరుణాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరికి సమాన అవకాశాలు, సమన్యాయం కల్పించాలన్న రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించారన్నారు. కులం, మతం పేరుతో విడదీసి రిజర్వేషన్లు కల్పించడం బాధాకరమన్నారు. ఓసీల అభివృద్ధికి జాతీయ ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బుర్రా జయవర్ధన్‌రెడ్డి, మురారీ రాము, మంజునాథ్ చౌదరి, సమర పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఆంధ్రజ్యోతి అనంతపురం :ప్రేమ విఫలమై నగరంలోని ప్రకాష్‌రోడ్డులో నివాసముంటున్న యువకుడు డేవిడ్ స్థానిక లక్ష్మినగర్ సమీపంలో గురువారం రైలు కింద పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలతో పడి ఉన్న యువకున్ని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి అనంతపురం
శుక్రవారం 25, ఆగస్టు 2017

బ్యాంకు ప్రతిష్టను దెబ్బతీయడానికే విచారణ





ధర్నాలో మాట్లాడుతున్న రుషేంద్ర బాబు, హాజరైన ఉద్యోగులు

- కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిూస్ అసోసియేషన్
- డీసీఓ కార్యాలయం ఎదుట మహాధర్నా

అనంతపురం సప్తగిరిసర్కిల్ : నాబార్డ్ నిబంధనల మేరకు పారదర్శకంగా నడుస్తున్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రతిష్టతను దెబ్బతీయడానికే విచారణలు చేపడుతున్నారని ఏపీ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిూస్ అసోసియేషన్ నాయకులు ఆరోపించారు. డీసీసీ బ్యాంకు పట్ల సహకార సంఘాల రిజిస్ట్రార్ అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం స్థానిక డీసీఓ (జిల్లా సహకార శాఖ అధికారి) కార్యాలయం ఎదుట మహాధర్నా చేపట్టారు. తొలుత ఏడీసీసీ బ్యాంకు నుంచి టవర్‌క్లాక్ మీదుగా డీసీఓ కార్యాలయం వరకూ ర్యాలీ చేపట్టారు. అనంతరం మహాధర్నాలో జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం అధ్యక్షుడు రుషేంద్ర బాబు మాట్లాడారు. జిల్లాలో బ్యాంకు ప్రారంభం నుంచి ఎంతో పారదర్శకంగా రైతులు, చేనేత, ఇతర సభ్యులు, ఖాతాదారులకు సేవలు అందిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ఆరోపణలూ లేకున్నా విచారణల ముసుగులో బ్యాంకు గౌరవానికి, ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. ఏకపక్షంగా కొనసాగుతున్న సెక్షన్ 51 విచారణ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా విచారణ పేరుతో పిలుస్తున్నారన్నారు. అనుమతి లేకుండా సమన్లు జారీ చేశారన్నారు. విచారణ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీసీసీబీఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్‌కే ప్రసాద్, ఐఏసీబీఈఎఫ్ వైస్ ప్రెసిడెంట్ ఏవీ కొండారెడ్డి, టీసీసీబీఈఏ ప్రధాన కార్యదర్శి జనార్దన్, విజయవాడ ఏపీసీసీబీఈఏ వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నప్రసాద్, రంగబాబు, గుంటూరు ఏఐటీయూసీ, ఏపీసీసీబీఈఏ అడ్వైజరీ రాధాక్రిష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ బాలాజీ ప్రసాద్, కాకినాడ వైస్ ప్రెసిడెంట్ రామారావు, ప్రతాప్‌రెడ్డి, ఒంగోల్ వైస్ ప్రెసిడెంట్ రంగస్వామి రెడ్డి, కర్నూలు జిల్లా కార్యదర్శి మూర్తి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి, ఏఐటీయూసీ వెంకటేష్, జిల్లా ఏడీసీసీ బ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్‌రెడ్డి, జానకీరామ్‌రెడ్డి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా చిత్తూరు జిల్లా తిరుపతి సిటీ M.R.పల్లి, న్యూ బాలాజీ కాలనీ K.K.అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం : 202 నందు నివాసించుచున్న D.RAMADASS, S/O LATE D.BHEEMAPPA అనువారు క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని నా క్లైంట్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, సాయినగర్ శాఖ వారికీ ఆయకం వుంచి రుణం పొందుటకు వచ్చియున్నారు. అయితే సదరి D.RAMADASS, S/O LATE D.BHEEMAPPA అనువారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధిన తన పేరునగల ఒరిజినల్ విక్రయ పత్రము అనగా తేది : 18-03-1998(డాక్యుమెంట్ నెంబర్ : 1610/1998) మరియు ఒక ఒరిజినల్ లింకు విక్రయ పత్రము తేదీ : 25-10-1983 (డాక్యుమెంట్ నెంబర్ : 8245/1983) సయెద్ ఆమీర్ బాష పేరునగల పత్రము తన వద్ద లేవని సదరి పత్రములను తాను పొగొట్టుకున్నానని, సదరి విషయమై తాను పోలీస్ స్టేషన్ వారికీ ఫిర్యాదు చేసి వారి నుండి ఒక సర్టిఫికేట్‌ను కూడా పొందివున్నానని కావున ప్రస్తుతము తన వద్ద నకలు పత్రములు మాత్రమే వున్నావనీ అని తెలిపియున్నారు.

కావున ఎవరికైన క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని గురించి ఎలాంటి విక్రయములు గాని, తకరరులు గాని, ఆయకలు గాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజులు లోపు నాకు గాని, నా క్లైంట్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, సాయినగర్ శాఖ వారికీ గాని తెలుపగోరుచున్నాను. పై తెలిపిన గడువు లోపల షెడ్యూలు దాఖల ఆస్తిని గురించి ఎలాంటి అక్షేపణలు రానిచో నా క్లైంట్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. మెయిన్ బ్రాంచ్, సాయినగర్‌శాఖ వారు పై తెలిపిన ఒరిజినల్ పత్రము యొక్క నకలు పత్రములు తీసుకొని సదరి D.RAMADASS, S/O LATE D.BHEEMAPPA గారికి రుణము మంజూరు చేయుదురని తెల్పడమైనది.

షెడ్యూలు : అనంతపురము రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ అనంతపురము అర్బన్ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నారాయణపురం గ్రామం పొలం సదరి పంచాయత్ ఏరియాలో గల దాని వివరం

Sy.No	A.C.		A.C.	A.C.	H.S.	Plot No
190	8.13	పైకి	8.06పైకి	0.05	0.020	64
189	13.38					
	21.51					

చెక్కుబంది : ఫ్లాట్‌నెం .43, దక్షిణం : ఫ్లాట్ నెం. 63, పడమర : 30 అడుగుల రోడ్డు, ఉత్తరం : చిలకల వెంకటేశ్వర్లు ఫ్లాట్ నెం : 65.
కొలతలు : తూర్పు – పడమర : 66 అడుగులు,
ఉత్తరం – దక్షిణం : 33 అడుగులు

ఇట్లు : హెచ్. రామస్వామి (అడ్వకేట్)
మూడవ రోడ్డు, అనంతపురము. సెల్ : 94408 57943.

అండర్-16 అంతర్ జిల్లా క్రికెట్ టోర్నీ

కడప జట్టు 128 ఆలౌట్... అనంతపురం 96/7

అనంతపురం స్పోర్ట్స్ : గుంటూరు జిల్లా నరసారావుపేటలో జరుగుతున్న ఆంధ్రా అండర్-16 అంతర్ జిల్లా క్రికెట్ టోర్నీలో నాల్గవ మ్యాచులో అనంతపురం, కడప జట్లు గురువారం రెండో రోజు పోటీ పడ్డాయి. మొదటి రోజు వర్షం కారణంగా జరగలేదు. రెండో రోజు ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన అనంతపురం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. కడప జట్టు 128 పరుగులు చేసి ఆలౌటయ్యారు. అనంతపురం బౌలర్లలో స్పిన్నర్లు మీరజ్‌కుమార్ లెగ్ స్పిన్‌తో 5 వికెట్లు, కామిల్ లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం రెండో రోజు ఆట ముగిసే సమయానికి అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 96 పరుగులకే 7 వికెట్లు కోల్పోయారు. జట్టులో యోగానంద 37 పరుగులు చేశారు. వర్షంతో మ్యాచ్ ముగిసింది.

అనంత స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులకు

స్పెయిన్ వైద్యుల దంత చికిత్స

అనంతపురం స్పోర్ట్స్ : అనంత స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు, ఉద్యోగులకు స్పెయిన్ వైద్యులు గురువారం చికిత్స చేశారు. దాదాపు 15 మంది వైద్యుల బృందం 116 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. జిల్లాలో అధికంగా ఫ్లోరైడ్ ఉండటం వల్ల పంటి గారకు స్కేలింగ్, పలువురికి రూట్ కెనాల్ చికిత్స చేశారు. ఆర్డీటీకి విచ్చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఏడాది అనంతపురానికి విచ్చేస్తామన్నారు. కార్యక్రమంలో స్పెయిన్ వైద్యులు తానియా, రోసియో, బైట్రిజ్, ఎలీనా, సిలియా, ఆర్డీటీ హెల్త్ కో-ఆర్డినేటర్ శివన్న, స్పానిష్ ట్రాన్స్‌లేటర్ క్రిష్ణయ్య, స్పోర్ట్స్ సెంటర్ మేనేజర్ సురేంద్ర పాల్గొన్నారు.

26, 27 తేదీల్లో యోగా శిక్షణ

ధర్మవరంఅర్బన్: సత్యసాయి ధ్యానమండలి అంతర్జాతీయ ఆధ్యాత్మిక యోగా ప్రచార, పరిశోధనా సంస్థ పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ ఆశీస్సులతో వెంకటేశ్వర్లు గురూజీ ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీలలో ఉచిత ధ్యాన, వైద్య, యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 26న సాయంత్రం 5-30గంటలకు స్థానిక బీఎస్ఆర్ బాలుర ఉన్నతపాఠశాలలో, 27న సాయంత్రం శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో ఈ ఉచిత ధ్యాన, వైద్య, యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం పది రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

టీడీపీ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

-ఆదర్శ బాలికల హాస్టల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల

ధర్మవరం: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే విద్యతో పాటు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థినుల కోసం రూ.1.46 కోట్లతో నిర్మించిన హాస్టల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆదర్శపాఠశాల స్థితిగతులను ప్రిన్సిపాల్ సతీశ్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ సెక్షన్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉందా అని అడగటంతో బాగుందని సమాధానం ఇచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక బడ్జెట్ కేటాయించడం జ రిగిందన్నారు. విభజన తరువాత రాష్ట్రం లోటుబడ్జెట్ లో ఉన్నా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారన్నారు. ప్రతి ఆడపిల్ల చదవడానికి ప్రోత్సహిస్తూ సైకిళ్లను కూడా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థినుల కోసం ప్రత్యేక హాస్టల్‌ను ఏర్పాటు చేసి అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పాఠశాలలో అభివృద్ధి కోసం రూ.30 లక్షల ప్రతిపాదనలు పంపామని, ఈ ఏడాదిలోపు ఆ సౌకర్యాలన్నీ కల్పిస్తామన్నారు. పాఠశాలలో 75 మంది 10వ తరగతి విద్యార్థులు ఉన్నారని, వీరిలో కనీసం 25 మంది అయినా 10కి 10 సాధించాలన్నారు. ఇటువంటి విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున బహుమతులు అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. త్వరలో బీసీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చే యడానికి రూ.43 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, 25 ఎకరాల స్థలాన్ని కూడా సిద్ధం చేశామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు బీరే గోపాలకృష్ణ, కమతం కాటమయ్య, జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, స్థానిక కౌన్సిలర్ యజ్ఞె అలివేలమ్మ, ప్రిన్సిపాల్ సతీశ్, బ్రాహ్మణ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ శ్యామరావు, నాయకులు దంపెట్ల వలి, బొట్టు శీనా, పఠాన్‌బాబుఖాన్, రామచంద్ర పాల్గొన్నారు.

తాడిమర్రి: పదవ తరగతి పరీక్షల్లో వందశాతం మార్కులు సాధించే ప్రతి విద్యార్థికి రూ.10 వేల బహుమతి అందిస్తామని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అన్నారు. తాడిమర్రి ఉన్నతపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాలకు చేరుకున్న ఆయన సరస్వతి, గాంధీ విగ్ర హాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. ఆ తరువాత జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకుని చదివిస్తుంటారు, వారి ఆశలకు అనుగుణంగా మీరు చదివి వారి కలలను సాకారం చేయాలని తెలిపారు. ఆ తరువాత నిడిగల్లుకు చెందిన లింగానాయుడు, నర్సయ్య తాడిమర్రి ఉన్నతపాఠశాలకు అందించిన ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఆ తరువాత పిన్నధరి సర్పంచ్ విశ్వనాథ్ అందించిన 45 వేల విలువైన వంటపాత్రలను ఆ గ్రామ పంచాయతీ పరిధిలోని 8 అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేశారు. తాడిమర్రి, నిడిగల్లు గ్రామ పంచాయతీల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వెంకటమ్మ, వైస్‌ఎంపీపీ రాజశేఖర్, కన్వీనర్ సాయి, డిప్యూటీ తహసీల్దార్ కలీల్, ఏఓ కాత్యాయని, ఈఓఆర్డీ గంగావతి, సర్పంచ్‌లు విశ్వనాథ్, నరసింహుడు, హర్షితారామ్మోహన్, టీడీపీ నా యకులు ధనుంజయ, రామానాయుడు, కేశవరెడ్డి, రాము, మధుసూదన్‌రెడ్డి, మల్లి, పక్కీరారెడ్డి, రంగయ్య, భూ షణ, వెంగమనాయుడు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల, అంగన్‌వాడీలకు వంటపాత్రలు అందజేస్తున్న దృశ్యం

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

-ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శుక్రవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్నారు.

-ఉదయాన్నే ధర్మవరం చేరుకుని పలుప్రాంతాల్లో వినాయక విగ్రహాలను దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 30, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్దార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** శమంతకమణి, **లక్ష్మీచక్రవర్తి:** రాక్షసి, **వరలక్ష్మి:** లై, **విజయలక్ష్మి:** నిన్నుకోరి, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, అర్జున్‌రెడ్డి, వివేకం, ఆనందోబ్రహ్మ

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

బీరువా వితరణ

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని మార్కెట్‌యార్డ్ సమీపంలోఉన్న శివభగవాన్ రమణమహర్షి ఆశ్రమానికి బ్యాంక్ఆఫ్ బరోడా మేనేజర్ క్రిష్ణమోహన్ గురువారం బీరువా వితరణ చేశారు. క్రిష్ణమోహన్ పుట్టిన రోజు సందర్భంగా రూ.8వేలు విలువ చేసే బీరువాను ఆశ్రమానికి వితరణ చేశారు. పుట్టిన రోజు ఏదో ఒక సేవ చేయాలని ఆశ్రమానికి బీరువాను వితరణ చేశానని మేనేజర్ తెలిపారు. దాతకు ఆశ్రమ వ్యవస్థాపకులు చిప్పలవెంకప్ప, సభ్యులు సేపూరి రమణ, గడ్డంమురళి, జింకానారాయణస్వామి, జింకా చిన్నిక్రిష్ణ, అన్నం హరీష్, సురేశ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

29న సబ్సిడీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

ధర్మవరంఅర్బన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 29న మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపుకార్పొరేషన్ కింద సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతోందని మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూకు ఆన్‌లైన్‌లో దరఖాస్తూ చేసుకున్న వారు తప్పక హాజరుకావాలన్నారు. ఎస్సీ కింద 127 యూనిట్లు, ఎస్టీలకు 16 యూనిట్లు, బీసీలకు 50యూనిట్లు, మైనార్టీలకు 67, క్రిష్టియన్ మైనార్టీలకు 06 యూనిట్లు, కాపులకు 75 యూనిట్లు, బీసీలకు 8 యూనిట్లు ఉన్నాయన్నారు.

ధర్మవరంరూరల్: సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు ఈ నెల 29 మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటరాముడు గురువారం తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తు పత్రాలతో పాటు ఆధార్, రేషన్‌కార్డు, ఇతర ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావలన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయన్నారు. దాదాపు ఈ ఏడాది మండలానికి అన్ని కార్పొరేషన్లకు కలిపి 253 యూనిట్లు మంజూరు కాగా వీటిలో ఎస్సీ 47, ఎస్టీ 13, బీసీ 100, మైనార్టీ 13, కాపులకు 80 యూనిట్లు దక్కాయన్నారు.

నెట్‌వర్క్ సమస్యతో సతమతమవుతున్న బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు

ముదిగుబ్బ: బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సక్రమంగా పనిచేయకపోవడంతో మూగబోతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్‌లో ఎక్కువ మంది వినియోగదారులు ఉన్నారు. కానీ సంస్థ అందుకు అనుగుణంగా సేవలు అందించలేకపోతోంది. ముదిగుబ్బలోని పాతవూరు తదితర ప్రాంతాల్లో సిగ్నల్స్ అందక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంకేపల్లి వద్ద జాతీయరహదారి పక్కన మైక్రో టవర్ ఉన్నా ఆ ప్రదేశంలోనే సిగ్నల్స్ అందకపోవడం గమనార్హం. మండలంలోని జేకే.పల్లి, సంకేపల్లి, బుడ్డంపల్లితండా, గుంజేపల్లి తదితర ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ పనిచేయకపోవడంతో వినియోగదారులు వేరే ఆపరేటర్లను ఆశ్రయిస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ ఇప్పటికీ సరైన సేవలు అందించకపోతే వినియోగదారు సంఖ్య మరింతగా తగ్గే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

గేట్ మీటింగ్‌లో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు



గేట్‌మీటింగ్ నిర్వహిస్తున్న ఈయూ నాయకులు

ధర్మవరంఅర్బన్: ధర్మవరం డిపోలో అపరిష్కృతంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్‌నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక డిపో ఎదుట ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు గేట్‌మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈయూ నాయకులు మాట్లాడుతూ...ధర్మవరం డిపోలో అవకతవకలన్నీ డ్యూటీ చట్టాలను ఏకపక్షంగా కౌన్సిలింగ్ చేసి, అమలు చేస్తున్న చార్టులన్నీ రద్దుచేయాలని, కృష్ణాపుష్కరాల్లో డబుల్ డ్యూటీలు చేసిన కార్మికులకు రావాల్సిన మొత్తం చెల్లించాలని, రెండు సంవత్సరాలు వెట్టిచాకిరి చేయించిన ఓటీ ఆలవెన్స్ చెల్లించాలని, కళ్యాణదుర్గం డీఎం యూనియన్ పక్షపాతవైఖరి మానుకోకపోతే అతన్ని వెంటనే సస్పెండ్‌చేయాలని డిమాండ్ చేశారు. ఈ గేట్ మీ టింగ్‌లో జోనల్‌నాయకులు బాబన్న, రీజనల్ నాయకులు నరసింహు లు, పీఎన్ రమేశ్, డిపో అధ్యక్ష, కార్యర్శులు ముస్తాఫా, నరసింహులు, సూరీడు, సుమోశీన తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి: ధర్మవరం ఆర్టీసీ డిపోలో నెలకొన్న కార్మికులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు విన్నవించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణను ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరసింహులు, ముస్తాఫా, ఈశ్వరయ్య, సూరీడు, సుమోశీన తదితరులు కలిసి డిపోలో నెలకొన్న సమస్యలను విన్నవించారు.

ఎంఆర్ టీకాపై అవగాహన కల్పించాలి

ధర్మవరం: ఎంఆర్ టీకాను వేయించుకోవడంలో పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 15 సంవత్సరాల్లోపు గల పిల్లలకు వ్యాక్సిన్ వేసేలా చైతన్యవంతుల్ని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ యుగంధర్ పేర్కొన్నారు. ఎంఆర్ టీకా వేయించుకోవడం వల్ల ప్రమాదాలు ముంచుకొస్తాయని కొందరు మెసేజ్ ఇస్తున్నారని, అటువంటి మెసేజ్‌లను నమ్మవద్దన్నారు. ఇప్పటి వరకు దాదాపు 20 వేల మందికి టీకాలు వేశామని, మరో 15 వేల మందికి వేయాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ శంకరనాయుడు, సిబ్బంది వేణుగోపాల్‌తో పా టు వైద్య సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మవరం:ఎం-ఆర్ టీకాను వేయించడం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తితో పాటు రెండురకాల జబ్బులు కూడా మటుమాయం అవుతాయని కౌన్సిలర్ అంబటిబద్రి పేర్కొన్నారు. పట్టణంలోని 14వ వార్డులో గల అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొంది.

ధర్మవరంఅర్బన్: తల్లిదండ్రులు పిల్లలకు తప్పని సరిగా మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ యుగంధర్ సూచించారు. పట్టణంలోని కాకతీయ, లయోల, భాష్యం, పాఠశాలలు, జడ్పీబాలికల ఉన్నతపాఠశాలతోపాటు 12 పాఠశాలల్లో నూ, 12 అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను వైద్యసిబ్బంది వేశారు. ఈ కార్యక్రమాన్నిడిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు ఉమామహేశ్వరి, హర్ష, చెన్నారెడ్డి, ప్రతిభ, నారాయణస్వామి పాల్గొన్నారు.

కేహెచ్ డిగ్రీ కళాశాలలో శ్రమదానం

ధర్మవరంఅర్బన్: స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో గురువారం ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ శ్రమదానం చేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆపీసర్ క్రిష్ణయ్య ఆధ్వర్యంలో వాలెంటీర్లు కళాశాల క్రీడామైదానంలో ముళ్లకంపలను, బండరాళ్లను, పిచ్చిమొక్కలను తొలగించారు.ఈనెల 29న కళాశాలలోఇంటర్ కాలేజియేట్ గ్రూప్-ఏ టోర్నమెంట్ మూడురోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా కళాశాల క్రీడామైదానాన్ని శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేశ్, వైస్‌ప్రిన్సిపల్ చాంద్ బాషా,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆపీసర్ క్రిష్ణయ్య, సీనియర్ అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి,విశ్వనాథ్‌రెడ్డిడ, శశాంకమౌళి, పుష్పవతమ్మ, ఉషారాణి,జీవన్‌కుమార్, కిరణ్‌కుమార్, ఖాదర్‌వలీ, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు అన్నదానం

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని లింగశెట్టిపాలెం వీధిలో శ్రీ సిద్ధిసమేత గరుడవాహన వినాయక విగ్రహం ఏర్పాటు సందర్భంగా శనివారం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వరసిద్ధి వినాయక ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ పేర్కొంది. లింగశెట్టిపాలెంలో వినాయకచవితిని పురస్కరించుకుని పెద్దఎత్తున విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు పూజాకార్యక్రమంతో వినాయకుడిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నదన కార్యక్రమానికి రూ.100 చొప్పున విరాళం ఇచ్చిన దాతలపై 27వ తేదీన లక్కీడ్రా తీస్తామని, అందులో ఎంపికైన వారికి స్వామివారి చెంతన ఉంచిన లడ్డుప్రసాదాన్ని అప్పగిస్తామన్నారు.

వెలవెలబోయిన ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కేంద్రం

బత్తలపల్లి: ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు పడక చాలా మంది రైతులు వేరుశనగ పంటను సాగు చేయలేదు. దీంతో అటువంటి రైతుల కోసం ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే ఈ పంపిణీ కేంద్రాలకు రైతులు రాక వెలవెలబోతున్నాయి. రైతులు ఆసక్తి చూపకపోవడానికి ప్రధాన కారణం..ప్రత్యామాయ పంటల విత్తనాలకు, ఇన్‌పుట్ సబ్సిడీకి లింకు పెట్టడమేనని తెలుస్తోంది. ఈకార్యక్రమంలో ఏఓ పెన్నయ్య, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై దాడులు

19 మద్యంబాటిళ్లు స్వాధీనం...ఇరువురి అరెస్టు

ముదిగుబ్బ: మండలంలోని ఈదుపల్లిలో బెల్ట్ దుకాణాలపై డాడి చేసి 19 మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇద్దర్ని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ సీఐ నర్సానాయుడు తెలిపారు. ముదిగుబ్బ మండలంలో దాడులు నిర్వహించగా, ఈదులపల్లిలో రామిరెడ్డి వద్ద 10 బాటిళ్లు, తిరుపాలు వద్ద 9 బాటిళ్లను స్వాధీన చేసుకుని, వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

ధర్మవరంరూరల్: రైతుల భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం చేపట్టిందని తహసీల్దార్ మహబుబ్‌బాషా తెలిపారు. మండల పరిధిలోని కుణుతూరు గ్రామంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 13 ఫిర్యాదులు వచ్చినట్టు, వాటిలో 6 ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించినట్టు తహసీల్దార్ తెలిపారు. మిగిలిన వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తరువాతనే పరిష్కరించబడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, వీఆర్ఓ లక్ష్మీనరసమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఒంటరి బ్రాహ్మణ మహిళలకు పింఛన్ సౌకర్యం

ధర్మవరంఅర్బన్: ఒంటరి బ్రాహ్మణ మహిళలకు, వృద్ధాశ్రమంలో ఉన్న బ్రాహ్మణులకు ఏపీ బ్రాహ్మణల వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా కశ్యప పథకం కింద పింఛన్ సౌకర్యం కల్పిస్తున్నట్టు బ్రాహ్మణసంఘం రాష్ట్ర డైరెక్టర్ శ్యామరావు ఓ ప్రకటనలో తెలిపారు. వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబునాయుడు బ్రాహ్మణుల పింఛన్ కోసం రెండు పథకాలను ప్రవేశపెట్టడం ఆనందకరమన్నారు. అర్హులైన బ్రాహ్మణులకు ఈ రెండు పథకాల కింద నెలకు రూ.3 వేలు చొప్పున పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే వారు ఈనెల 31లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848316957 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ఎరువుల దుకాణాల్లో బయోమెట్రిక్ అమలు పరచాలి

ముదిగుబ్బ: ఎరువుల దుకాణాల్లో డీబీటీ పద్ధతి ద్వారా బయోమెట్రిక్ విధానాన్ని అవలంభించాలని ఏఓ మల్లేశ్‌కుమార్ తెలిపారు. గు రువారం ముదిగుబ్బలోని ఎరువుల దుకాణాల్లో బయోమెట్రిక్ ద్వారా ఎరువుల కొనుగోళ్లపై అవగాహన క ల్పించారు. రైతుల ఆ ధార్ నెంబర్ ద్వారా అమ్మకాలు జరగాలన్నారు. యూరియా, డీఏపీ, సూపర్ తదితర ఎరువులను బయోమెట్రిక్ విధానంతోనే రైతులకు అమ్మకాలు జరపాలన్నారు. ఈకార్యక్రమంలో మలిశెట్టి కృష్ణయ్య, కృష్ణం నాగరాజు, మహబూబ్‌పీరా, నాగార్జున, నాగరాజు, అనూష తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లిలో 11.4 మి.మీ వర్షపాతం

బత్తలపల్లి: మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి పలు చోట్ల వర్షం కురిసింది. దీంతో పూర్తిగా ఎండిపోతున్న పంటలకు ఈ వర్షం కాస్త ఊపిరి పోసింది. బుధవారం రాత్రి కురిసిన వర్షం 11.4. మి.మీ వర్షపాతంగా నమోదైనట్టు తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. వేరుశనగపంట సాగు చేసిన రెండునెలల తరువాత వర్షం వచ్చిందని, దీనివల్ల పంటకు ఏమంత ఉపయోగం ఉండదని పలువురు రైతులు అంటున్నారు.

కిక్కిరిసిన మార్కెట్

పూజా సామగ్రి కోసం తరలివచ్చిన జనం

ధర్మవరంరూరల్: వినాయకచవితి పండుగని పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రధానకూడళ్లు కిటకిటలాడాయి. శుక్రవారం చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ నేపథ్యంలో గురువారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలవాసులు ధర్మవరం ప్రధాన కూడళ్ల చేరుకున్నారు. పూజలకు అవసరమైన సామగ్రితో పాటు పిండివంటలకు అవసరమైన సరుకులు, దుస్తులు ఇలా తమకు కావాల్సిన వాటిని కొనుగోళ్లు చేయడానికి ప్రధానంగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకోవడంతో జనంతో ఆ ప్రాంతం కిక్కిరిసింది. అలాగే మంటపాలను ఏర్పాటు చేసిన వారు భారీ విగ్రహాలను కొనుగోలు చేసి ఎడ్లబండ్లు, వ్యాన్లలో తరలించడం కనిపించింది. పండుగ పనుల్లో యువత, చిన్నారులు ఉల్లాసంగా పాల్గొన్నారు. శుక్ర వారం ఉదయాన్నే మండపాల్లో వేదపండితులచే విగ్రహాలను ప్రతిష్ఠించి చవితి ఉత్సవాలను ప్రారంభించారు. అయితే మట్టి వినాయకులనే కొని పర్యావరణాన్ని కాపాడాలని చాలా ప్రచార మాధ్యమాలు, స్వచ్ఛంద సంస్థలు ఎన్ని ప్రకటనలు చేసినా ఈ ఏడాది కూడా భారీ విగ్రహాలనే (రసాయనిక పదార్థాల తయారీ) అధికంగా కొనుగోలు చేశారు. కొద్దిపాటి జనం మాత్రమే మట్టి విగ్రహాలను కొనుగోలు చేశారు.

ముదిగుబ్బ: వినాయకచవితిని పురస్కరించుకుని సరుకులను కొనుగోలు చేయడానికి గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. దీంతో ముదిగుబ్బ పట్టణంలో జాతర వాతావరణం నెలకొంది. తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడానికి ప్రజలు అధికంగా తరలిరావడంతో దుకాణాలు కిక్కిరిసాయి. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో ఏఎస్ఐ భాస్కర్‌రాజు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనుగోళ్లు తగ్గలేదు. వినాయకుడి మంటపాల్లోకి అవసరమైన చెఱకు, పత్రి, పండ్లు, పూలు తదితర వాటిని ఎక్కువగా కొనుగోలు చేశారు.

వాడవడలా వినాయక మంటపాలు

వినాయకచవితి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడానికి గ్రామస్థులు సరంజామా సిద్ధం చేశారు. అందులో భా గంగా విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్లలో, ఆటోల లో తరలించుకుపోతున్నారు. ముదిగుబ్బ, కదిరి, పులివెందుల తదితర ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలను కొనుగోలు చేసుకుని తమ గ్రామాలకు తీసుకెళ్లి మంటపాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించారు.





వినాయక విగ్రహాలు, పూజసామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు

ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు -ఎమ్మెల్యే గోనుగుంట్ల

ధర్మవరం: నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, చేనేతలు, కార్మిక, కర్షకులకు ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వినాయకచవితి పండుగను ప్రతి ఒక్కరు బాగా జరుపుకుని ఇంటిల్లిపాది ఆనందంగా ఉం డాలన్నారు. గణనాయకుడిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే ఆ ఇంటి విఘ్నాలు తొలగిపోయి సకలశుభాలు కలుగుతాయన్నారు.

పేదలకు ఓ వరం.. చంద్రన్న బీమా: ఎమ్మెల్యే

ధర్మవరంఅర్బన్: చంద్రన్న బీమా పేదలకు ఓ వరంలాంటిదని ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం చంద్రన్న బీమా చెక్కులను ఆయన అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సహజ మరణం కింద ఒక్కొక్కరికి రూ30వేలు చొప్పున 33 మందికి రూ.9.90లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన 7మందికి రూ.12.25లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోనుగుంట్ల మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి దాకా చంద్రన్న బీమా కింద దాదాపు రూ.3కోట్లు చెల్లించినట్టు తెలిపారు. అదేవిధంగా ఇంటి స్థలం లేనివారికి ఇళ్ల పట్టాలను ఇవ్వడానికి ఇప్పటికే 875 ఎకరాలస్థలాన్ని సేకరించడం జరిగిందన్నారు.మొత్తం 24వేలదాకా ఇళ్లు లేని నిరుపేదలకు త్వరలో పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్ చైర్మన్ కమతంకాటమయ్య, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, బ్రాహ్మణవెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్యామరావు, వెలుగు ఏరియాకో ఆర్డినేటర్ ఈశ్వరయ్య, ఏపీఎం శ్రీరాములు, నాయకులు కేహెచ్ ప్రకాశ్, మా ర్కెట్ రహీం, గంధమనేని నారాయణస్వామి పాల్గొన్నారు.



బీమా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సమైక్య శంఖారావానికి తరలిరండి

ముదిగుబ్బ: సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27న అనంతపురంలో జరిగే సమైక్య శంఖారావానికి తరలిరావాలని జేఏసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.బాబ్జాన్ పిలుపునిచ్చారు. గురువారం ముదిగుబ్బలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...విడివిడి పోరాటాలతో ఎలాంటి ఉత్తమ ఫలితాలు రావని, అన్ని విభాగాల ఉద్యోగులు ఒకే తాటిపైకి వచ్చి సమైక్యంగా పోరాటాలు చేస్తే డిమాండ్లను సాధించుకోవచ్చన్నారు.

అందుకోసమే జిల్లాలో సమైక్య శంఖారావం పేరుతో బహిరంగ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని, ముదిగుబ్బ మండల ఉద్యోగులు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. రాష్ట్ర నాయకులు తదితరులు హాజరై వీ టిపై చర్చిస్తారన్నారు. సమైక్య శంఖారావానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రా ములు, భారతి, అబీద తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇక పట్టాదారు పాసుపుస్తకం సులభం

మీ సేవా కేంద్రాల్లోనే లభ్యం.. ఇబ్బందులకు చెక్..

ధర్మవరంఅర్బన్: అన్నదాతల కష్టాలు తీర్చేందుకు అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమున్నత నిర్ణయం తీసుకుంది. రైతులకు పట్టాదారుపాసుపుస్తకాలు జారీని సులభతరం చేసే విధానానికి శ్రీకారం చుట్టారు. కేవలం 15 నిమిషాల వ్యవధిలో రైతులకు పాస్‌పుస్తకం ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మీ సేవా కేంద్రానికి వెళ్లి పాసుపుస్తకం పొందేలా మార్గదర్శకాలు దూపొందించారు. ఇందుకోసం జీఓఎంఎస్‌నెంబర్ 209ని విడుదల చేసింది. ఆ ప్రకారం రైతులు తమ భూములకు సంబంధించి సులభంగా మీ సేవా కేంద్రాల్లోనే భూమి హక్కుపత్రాలనుపొందవచ్చు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను తహసీల్దార్ కార్యాలయాలకు రెవెన్యూశాఖ కమిషనర్ నుంచి వచ్చాయి. రైతులకు భూమి హక్కు పత్రాలను ఏప్రాతిపదికన ప్రచురించి ఇవ్వాలనే విషయాలపై మీ సేవా కేంద్రాలకు ప్ర భుత్వం గైడ్‌లైన్స్‌జారీ చేసింది. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న తరువాత అప్రూవల్ అయితే పాస్‌పుస్తకం ప్రింటింగ్ కోసం వెళ్లేది. నెలల తరబడి పాసుపుస్తకాలు వచ్చేవికావు. ఒక వేళ పాసుపుస్తకాలు వచ్చినా రెవెన్యూ సిబ్బంది వాటిని తిరిగి రైతులకు ఇవ్వడానికి తమ చేతివాటం చూపిస్తుండేవా రు. ఇటువంటి విదానాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం స్వచ్ఛ సేవా కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చింది. మీ సేవా కేంద్రాల్లో ప్రింటింగ్ ఆఫ్ టైటిల్ డీడ్, పట్టాదారు పాసుపుస్తకం అనే సేవను ప్రారంభించింది. ఈ పాసు పుస్తకాన్ని 13 భద్రతా నిబంధనలతో తయారు చేసింది.



పాసుపుస్తకం తీసుకుంటున్న రైతు

పాస్‌పుస్తకాన్ని ఇలా పొందవచ్చు: ప్రభుత్వం కొత్తగా అమలులోకి తీసుకొచ్చిన ఈ సర్వీసు ద్వారా టైటిల్ డీడ్, పట్టాదారుపాస్ పుస్తకం పొందాలంటే దరఖాస్తు చేసుకున్న రైతు ఇప్పటికే రెవెన్యూ రికార్డుల్లో ఖా తాదారుడై ఉండాలి. ఈ పుస్తకం పొందాలనుకునే ఖాతాదారుని పేరు వెబ్‌ల్యాండ్ అడంగల్‌కు చెందిన12కాలం లో రైతు పేరు తప్పని సరిగగా ఉండాలి. రైతులు తమ భూములను ఆధార్‌కార్డుతోపాటు మొబైల్ నెంబర్, తమ భూమి ఖాతాకు అనుసంధానం చేయించుకోవాల్సి ఉంటుంది. మీ సేవలో రూ.35 సర్వీసు రుసుం జమచేయాల్సి ఉంటుంది. దరఖాస్తులో పేరు, ఆధార్, మొబైల్ నెంబర్, వెబ్‌ల్యాండ్ ఖాతానెంబర్, జిల్లా, మండలం, గ్రామం, సర్వే నెంబర్ భూవిస్తీర్ణం లాంటి విషయాలను పొందుపరచాలి. దరఖాస్తుదారుడు తన దరఖాస్తుతోపాటు తాను ఇచ్చే సమాచారం అవాస్తవం అయితే అధికారులు తనపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు బాధ్యత వహిస్తానంటూ డిక్లరేషన్ ఇవ్వాలి. అన్ని వివరాలు పూర్తిచేసిన తరువాత మీ సేవ నిర్వాహకులు టైటిల్‌డీడ్, పట్టాదారుపాసుపుస్తకాన్ని ప్రింట్ చేసి అందిస్తారు.

రక్తదానంపై అపోహలు వీడండి : జేవీవీ

గుంతకల్లుటౌన్: రక్తదానంతో ఏలాంటి ప్రమాదం లేదని, అపోహలు వీడాలని జేవీవీ(జన విజ్ఞాన వేదిక) రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. కొన కొండ్ల రోడ్డులోని ఎస్‌వీఐఎస్ ఎంబీఏ, ఎంసీఏ కళాశా లలో గురువారం జేవీవీ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగ హన, రక్తనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఎలాంటి అందోళన చెందకుండా రక్తదానం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకుడు మంజునాథ్, ప్రిన్సిపాల్ ఓంకార్, విద్యార్థి సంఘం నాయకుడు మహేష్‌గుప్త, ఆధ్యాపకులు, విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు.

స్థలం ఉన్నా ప్రయోజనం సున్నా

అద్దెభవనంలోనే ప్రభుత్వ ఐటీఐ
కళాశాల స్థలంలో అక్రమార్కుల తవ్వకాలు
భవన నిర్మాణ పనుల ప్రారంభమెన్నడో..?

గుంతకల్లుటౌన్: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళా శాలను అద్దె భవనంలో నడుపుతుండటంతో విద్యా ర్థులకు అసౌకర్యంగా మారింది. కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించినా ని ధుల కేటాయింపు జరగలేదు. దీంతో ఆ స్థలంలో కొం దరు మట్టిని అక్రమంగా తవ్వుకుని అమ్ముకుంటు న్నారు. నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ ఐటీఐ ఏర్పా టు చేయాలన్న ఉద్ధేశ్యంతో 2008 నవంబరులో మిల్లు పాఠశాలపైన భవనాన్ని అద్దెకు తీసుకుని కళాశాలను ప్రారంభించారు. కళాశాలలో డీజిల్ మెకానిక్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, సివిల్, మోటార్‌మెకానిక్ కోర్సులు ఉ న్నాయి. ప్రస్తుతం 240 మంది విద్యార్థులు ఈ కోర్సు లు అభ్యసిస్తున్నారు. ఐటీఐ అద్దె భవనానికి నెలకు రూ. 28,116 చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. అయితే 2017 జనవరి నుంచి జూలై వరకు అద్దె చెల్లించడా నికి బడ్జెట్టు మంజూరు కాలేదు. ప్రభుత్వం ఐటీఐకు



అద్దెభవనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఐటీఐ

సొంత భవన నిర్మాణం కొరకు 2010 జనవరి 10వ తేదీన దోనిముక్కల రోడ్డులోని ఇందిరమ్మ కాలనీలో సర్వే నంబరు 548-3బీలో 5.02 ఎకరాలను కేటాయిం చింది. ఏడేళ్లు అవుతున్నా సొంతభవన నిర్మాణ పను లు ప్రారంభించ లేదు. దీంతో ఆ స్థలంలో కొందరు అక్రమార్కులు మట్టిని తవ్వుకుని అమ్ముకుంటున్నా రెవెన్యూ, పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారు. ఆ స్థలంలో మట్టిని తరలించడంలో పెద్ద పెద్ద బండ రాళ్లు మాత్రమే మిగిలాయి. అధికారులు చొరవ చూ పి ప్రభుత్వ ఐటీఐ స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయా ల్సిన అవసరముంది. ప్రజా ప్రతినిధులు వెంటనే



కళాశాల స్థలంలో మట్టిని తవ్విన దుండగులు


ఐటీఐ సొంత భవన నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం : కరీం, ప్రిన్సిపాల్, ఐటీఐ

ఐటీఐ స్థలంలో భవన నిర్మాణ పనులు ప్రారంభించ డానికి ఉపాధి శిక్షణ శాఖకు ప్రతిపాదనలు పంపాము. భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు, గుంతలను మట్టితో పూడ్చడానికి రూ. 40 లక్షలు అంచనావేసి నివేదిక అంద జేశాము. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందిన వెంటనే భవన నిర్మాణ పనులు చేపడతాము. మట్టిని అ క్రమంగా తవ్వుతున్న విషయాన్ని పోలీసులు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాము.

లోకల్ గైడ్

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 30, మిరప రూ. 30, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 20, క్యారెట్ రూ. 40, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : జయ జానకి నాయక
చైతన్య : అర్జున్‌రెడ్డి
కేపీఎస్: నేనే రాజు నేనే మంత్రి

గుత్తి
అమృత్: నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి
మంజు: నేనే రాజు నేనే మంత్రి
హనుమాన్ : జయ జానకి నాయక

ఘనంగా శ్రీ కృష్ణుడి ఊరేగింపు



శ్రీ కృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

గుత్తి: పట్టణంలోని కండోజిబావి సమీపంలో ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా గురు వారం శ్రీ కృష్ణుడి ఊరే గింపు నిర్వహించారు. వారం రోజు లుగా శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు చేప ట్టారు. సాయంత్రం శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రత్యేక రథంలో కొ లువుదీర్చి మేళాతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. వేడుకలకు గుత్తి చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలతో పా టు, కర్నూలు జిల్లా నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

గుత్తిరూరల్: మండలంలోని బసినేప ల్లి, బేతాపల్లి, జక్కల చెరువు, ఊటకల్లు, చెర్లోపల్లి, కొత్తపేట, బ్రాహ్మణపల్లి, కరిడి కొండ, పెద్దొడ్డి, వన్నేదొ డ్డి గ్రామాల్లో వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చే యాలని ఎంపీ డీఓ జలజాక్షి పేర్కొన్నా రు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యా లయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉ పాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ మండల వ్యాప్తంగా 2,025 మ రుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. ప్ర స్తుతం 998 మరుగు దొడ్లను పూర్తి చేశారన్నారు. మిగతావాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్ర మంలో ఈఓఆర్డీ శశికళ, ఏపీఓ రమేశ్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాతీ కార్య దర్శులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనులకు నిరసనగా ధర్నా

గుంతకల్లురూరల్: మండలంలోని నక్కనదొడ్డి గ్రామ సమీపంలో ఉన్న భాగే సుల్తాన్ దర్గా ఆవరణలోకి నాలుగు రోడ్ల వెడల్పు పనులకు నిరసనగా దర్గా కమిటీ సభ్యులు, భక్తులు గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా దర్గా క మిటీ సభ్యులు మాట్లాడుతూ ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా జాతీయరహదారి అథారిటీ అధికారులు దర్గా ఆవరణంలోని చెట్లను తొలగించడమే కాకుండా సమాధుల వ ద్ద రోడ్డు మార్కింగ్ వేయడం ముస్లింల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉందన్నారు. దర్గా వద్ద రహదారి నిర్మాణాన్ని నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి గంట పాటు నిర్వహించారు. డీఎస్పీ శ్రీధర్‌రావు, సీఐ రాజా, ఎస్‌ఐ బాబాజాన్ సిబ్బందితో వెళ్లి ముస్లింలకు నచ్చచెప్పారు. తహసీల్దారు హరిప్రసాద్ అక్కడికి చేరుకుని రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. అనంతరం డీఎస్పీ, సీఐ, తహసీల్దారు ముస్లిం పెద్దలు ద ర్గాలో గంట పాటు చర్చించారు. అధికారుల హామీ మేరకు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గాదిలింగేశ్వరబాబు, మైనార్టీ నాయకులు నూర్ నిజామి, ఫ్లయింగ్ మాబు, గుజరి రఫి,ఎంఎం రెహ మాన్, దౌలా, దర్గా కమిటీ సభ్యులు రసూల్, షఫీఉల్లా, డీ జోహర్, నూరి, దాదాబాష, ఖలందర్, జిలాని, ఖలీల్, హసేన్, హన్నూ, తదితరులు పాల్గొన్నారు.

పరిశీలించిన సీపీఐ జిల్లా కార్యదర్శి

మండలంలోని నక్కనదొడ్డి బాగే సుల్తాన్ దర్గా ఆవరణ లోని సమాధులు తొలగించకుండా నాలుగు రోడ్ల విస్తరణ పనులుచేయాలని సీపీఐ జిల్లా కార్యాదర్శి జగదీశ్ ఆర్‌అండ్‌బీ అధికారులను కోరారు. గురువారం ఆయన తమ పార్టీ నాయకులతో కలిసి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం ధార్వాడ్ నుంచి ఆంధ్ర రాష్ట్రంలోని క్రిష్ణ పట్నం వరకూ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం సంతోష దాయకమన్నారు. అయితే ముస్లింల దర్గాలోని సమాధు లను కూల్చకుండా పనులు చేయాలని ఆర్‌అండ్‌బీ, జాతీ య రహదారి అథారిటీ అధికారి రాఘవేంద్రరావును జగ దీశ్ కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోవిందు, అబ్దుల్‌వహాబ్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గాదిలింగేశ్వ రబాబు, నూర్‌నిజామిలు ఉన్నారు.

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

గుంతకల్లుటౌన్: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మూడవ విడత కింద అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవా లని ప్రిన్సిపాల్ ఎస్‌ఏ కరీముల్లా గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఈ నెల 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

30వ తేదీన ఒర్జినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఇంట ర్వ్యూలకు హాజరు కావాలని, ఇంట ర్వ్యూలకు ఎలాంటి కాల్‌లెటర్లు పంపమని తెలిపారు.

డంపింగ్‌యార్డుకు భూమి పూజ



డంపింగ్‌యార్డు భూమి పూజలో పాల్గొన్న ఎంపీడీఓ

గుత్తిరూరల్: మండలంలోని బసినేపల్లి గ్రామంలో డంపింగ్ యార్డుకు ఎంపీడీఓ జలజాక్షి గురువారం భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా గ్రామ శివారులో రూ. 4 లక్షలతో డంపింగ్ యార్డు నిర్మిస్తున్నామన్నారు. గ్రామం నుంచి వచ్చే చెత్తచెదా రాన్ని డంపింగ్‌యార్డుకు తరలించి వర్మీ కంపోస్ట్‌ను తయారు చే స్తామన్నారు. మరో ఎనిమిది గ్రామ పంచాయతీలకు డంపింగ్ యార్డులు మంజూరైనట్లు తెలిపారు. ఈఓఆర్డీ శశికళ, ఏపీఓ రమేశ్, టెక్నికల్ అసిసెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మామిడి చెట్లను పరిశీలించిన అడిషనల్ పీడీ



మామిడి చెట్లను పరిశీలిస్తున్న పీడీ

గుత్తిరూరల్: మండలంలోని ఊటకల్లు గ్రామంలో మామిడి చెట్లను గురువారం వాటర్‌షెడ్ అడిషనల్ పీడీ నరసింహారెడ్డి పరిశీలించారు. వాటర్‌షెడ్ కింద పది సంవత్సరాల క్రితం మామిడి మొక్కలను నాటారు. ఫారంపాండ్‌లను, గుట్టల్లోని సీతాఫలం, కానుగ మొక్కలను పరిశీలిం చారు. ఏఈ సాజుద్దీన్, సీఓ సాలయ్య, టీఓ రమేశ్‌బాబు, బాల ఉసేని, త్రివేణి, ఫీల్డ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

'దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

గుంతకల్లుటౌన్: ఏపీ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనావాస రెడ్డిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేస్తూ గురువారం డీఎస్పీ శ్రీధర్‌రావు, తహసీల్దార్ హరిప్రసాద్‌కు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పాతగర్ల్స్ హైస్కూల్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యుడు నాగార్జున మాట్లాడుతూ ఆసుపత్రికిలో విద్యార్థి తల్లిదండ్రు లను పరమర్శించడానికి వెళ్లిన శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు వీధి రౌడీల్లా చెలరేగి కార్లను ధ్వంసం చేసి, దాడిచేశారన్నారు. ఇలాంటి దుర్మార్గపు చర్య లను ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రై వేట్ స్కూల్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, విశ్వనాథ్, సభ్యులు పవన్‌కుమార్‌గౌడ్, మల్లి కార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా వెళుతున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు

ప్రైవేటు పాఠశాలల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

గుంతకల్లు: పట్టణంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠ శాలల యజమానుల సంఘ నూతన కార్యవర్గాన్ని గురువా రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుంతకల్లు అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బీఎస్ ప్ర భాకర్, ఉపాధ్యక్షుడిగా ఆసిఫ్, కార్యదర్శిగా బీ విశ్వనాథ్, సం యుక్త కార్యదర్శిగా సీహెచ్ మారుతీదాస్, కోశాధికారిగా కిషో ర్, కో-ఆర్డినేటర్లుగా మల్లికార్జునరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, చెన్నకేశవులు, ఎం శ్రీనివాసులును ఎన్నుకున్నారు.

ధర్నాకు తరలిరండి

కూడేరు: ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, రుణమాఫీ రైతులకు సక్రమంగా అందివ్వాలని కోరుతూ వచ్చేనెల 4,5 వ తేదీల్లో జేడీఏ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాకు రైతులు భారీగా తరలిరావాలని సీపీఎం అనుబంధ రైతు సంఘం మండల కార్యదర్శి సరస్వతి పిలుపునిచ్చారు. గురువారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమెతో పాటూ వీరప్ప, లక్ష్మిదేవి, ఇటికలప్ప తదితరులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో రైతులకు అన్యాయం చేసిందని మండిపడ్డారు. అధికారులు తప్పిదాల వల్ల రైతులకు అందాల్సిన పరిహారం అందకుండా పోయిందన్నారు. చిన్న, సన్నకారు రైతులకు తక్షణం రూ.5వేలు పింఛన్ ఇవ్వాలన్నారు.

కేసుల పరిష్కారానికి గడువు పొడిగించాలి



విధులు బహిష్కరించిన న్యాయవాదులు

గుంతకల్లుటౌన్: కేసుల పరిష్కారానికి హైకోర్టు విధించిన గడువును పొడిగించాలని గుంతకల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం గుంతకల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధు లను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012వ సంవత్సరాని కి ముందు ఉన్నటు వంటి కేసులన్నిటినీ 2018 మార్చి నెలలోపు పరిష్కరించాలని హైకోర్టు నిర్ణయించిందన్నారు. దీని వలన కక్షిదారుల కు సరైన న్యాయం జరగదన్నారు. గుంతక ల్లు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్ వీ కృష్ణారెడ్డి, కోశాధికారి సురేష్‌కుమార్, లైబ్రరీ కార్యదర్శి ఈదుర్‌వలి, కార్యదర్శి డీ కృష్ణ ప్రసాద్, న్యాయవాదులు పీజీఎస్ బా బు, రజాబ్‌వలి, గాదిలింగప్ప, చెన్నకేశవ, విద్యాసాగర్, వెంకటనాయుడు పాల్గొన్నారు.

లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి

- ఏఐఎల్ఆర్ఎస్ఏ



ఏడీఆర్ఎంతో సమస్యలపై చర్చిస్తున్న ఏఐఎల్ఆర్ఎస్ఏ నాయకులు

గుంతకల్లుటౌన్: రైల్వే డివిజన్‌లోని లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసి యేషన్ (ఏఐఎల్ఆర్ఎస్ఏ) నాయకులు ఏడీఆర్ఎం సుబ్బరాయుడుకు విన్నవించారు. తమ సమస్యలపై ఈ సంఘ నాయకులు, కార్యకర్తలు గురువారం ఉదయం స్థానిక డీఆర్ఎం కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం వీరు ఏడీఆర్ఎంను కలసి తమ సమస్యలను విన్నవించారు. ఏఐఎల్ఆర్ఎస్ఏ జోనల్ ఉపాధ్యక్షుడు ఆర్ బలరామయ్య, డివిజన్ అధ్యక్షుడు ఎస్ గంగాధర్, కార్యదర్శి ఎంసీ శేఖర్ మాట్లాడుతూ సరిగా పనిచేయని బ్రీతింగ్ ఎనలైజర్ల వల్ల లోకో రన్నింగ్ స్టాఫ్ తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. మొదటిసారి పరీక్ష చేస్తే ఆల్కాహాల్ పర్సెంటేజీని చూపే ఈ అనలైజర్ తర్వాత జీరో చూపుతోందన్నారు. అనలైజర్లు ఖచ్చితంగా పనిచేయని కారణంగా లోకో పైలెట్లు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారని తెలియజేశారు. వాకీటాకీలు కూడా సరిగా పనిచేయడంలేదన్నారు. ఏడవ పేకమిషన్‌లో 14.29 శాతం జీతం పెంపుదల చేయాలని, రూ.3,100 బేసిక్ పేను పెంచాలని, డీఏ, హెచ్ఆర్ఏతో కలిపి ఇవ్వాలని, ఆర్ఏసీ రన్నింగ్ అలవెన్సును 1980 ఫార్ములా ప్రకారం 30 శాతం పే, టీఏ అలవెన్సును ఇవ్వాలని, పనిభారాన్ని తగ్గించడానికి ఖాళీ పోస్టులను భర్తీచేయాలని, రెస్టు రూల్స్‌ను హెడ్‌క్వార్టర్సులో పాటించాలని కోరుతూ ఏడీఆర్ఎంకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎల్ఆర్ఎస్ఏ జోనల్ ఉపాధ్యక్షుడు ఆర్ బలరామయ్య, డివిజన్ అధ్యక్షుడు ఎస్ గంగాధర్, ఉపాధ్యక్షుడు ఎస్ హుమయూన్, కార్యదర్శి ఎంసీ శేఖర్, సాహాయ కార్యదర్శి డీ భరత్‌కుమార్, కార్యనిర్వాహక సహాయ కార్యదర్శి ఎస్ ఖయ్యూం బాషా, గుత్తి బ్రాంచ్ కార్యదర్శి రాజేశ్, కార్యదర్శి గౌరవ్‌కుమార్, రాయచూరు బ్రాంచ్ అధ్యక్షుడు దేవేందర్, కార్యదర్శి ఏకే రాయ్, రేణిగుంట బ్రాంచ్ ఏ శ్రీనివాసులు, ఏడీఎస్ ఎం శ్రీనివాసులు, నందలూరు శాఖ కార్యదర్శి ఎస్‌జేరావు పాల్గొన్నారు.

గుత్తి గేట్స్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్ దుర్గా ప్రసాద్

గుత్తి: గుత్తి శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు గేట్స్ కళాశాల అధినేత వీకే సుధీర్‌రెడ్డి అధ్యక్షత వహించగా జే ఎన్‌టీయూ ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. మంచి ఇంజనీర్లుగా రాణించాలన్నారు. జూనియర్లు, సీనియర్లు స్నేహితులుగా మెలగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ వీకే పద్మావతి, ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

మద్యం దుకాణం పెట్టరాదంటూ ధర్నా

గుత్తి: పట్టణంలోని జెండావీధిలో మద్యం దుకాణం పెట్టరాదం టూ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ వద్ద కేవీపీఎస్, సీపీఐ ఆధ్వర్యంలో ఆ కాలనీ వాసులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఇదివరకే జెండా కాలనీ సమీపంలో రెండు మద్యం దుకాణాలు వెలిశాయన్నారు. మరో దుకాణం పెట్టాలని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతంలో మద్యం దుకాణాలుపెట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంత రం సీఐ రాజశేఖర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.

గుంతకల్లులో వినాయక చవితి సందడి



వినాయకులను కొనుగోలు చేస్తున్న మహిళలు

గుంతకల్లుటౌన్: వినాయక చవితి పండగ సందర్భంగా గుంతకల్లు పట్టణంలో సందడి నెలకొంది. శుక్రవారం వినాయక చవితిని పురస్క రించుకుని విగ్రహాలు, పూజా సామగ్రిని కొనడానికి పట్టణ ప్రజలు గురువారం పెద్ద ఎత్తున తరలివచ్చారు.వీధులు, దుకాణాలు గురువారం కిటకిటలాడింది. ఎన్‌టీఆర్ సర్కిల్ నుండి గాంధీ విగ్రహం వరకు మట్టి వినాయకులు, చెరుకు గడలు, పండ్లు, పూలు, తదితర వస్తువులు విక్ర యించే అంగళ్లు వెలిశాయి. దీంతో ఈ మార్గంలో వాహనాలు వెళ్లడానికి సమస్య ఏర్పడింది. పది నిమిషాలకోసారి ట్రాఫిక్ జాంకాగా పోలీసులు ప్రయాసతో వాహనాలను తరలించారు. పూలు, పండ్ల ధరలు పెరిగాయి. కసాపురం రోడ్డు, పక్కీరప్ప కాలనీ, బెంచి కొట్టాలలో వినాయక విగ్రహాలు విక్రయించే ప్రాంతాలకు కొనుగోలుదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పెద్ద విగ్రహాలను కొన్నవారు జై గణేశా.. జైజైగణేశా అన్న నినాదాలు చేస్తూ ఆటోలు, ట్రాక్టర్‌లపై తీసుకెళ్లారు.

ఎంఈఓకు సన్మానం

గుత్తిరూరల్: మండలంలోని మాముడూరు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈఓ వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ వేణుగోపాల్ డీవైఈఓగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన్ను సన్మానించారు. అదేవిధంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచు తిమ్మారెడ్డి, ఉపాధ్యాయులు సురేష్‌కుమార్, ప్రసాద్, కృష్ణారెడ్డి, రామాంజినేయులు, చంద్రశేఖర్, సత్యనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణాల మంజూరు కోసం ఇంటర్వ్యూలు



గుంతకల్లులో ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు

గుత్తి: మున్సిపల్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం ఇంట ర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తులశమ్మ, కమిషనర్ ఇబ్రహీంసాబ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తోందన్నారు. నిరుద్యోగులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 700 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్, టీడీపీ పట్టణ కన్వీనర్ రవిశంకర్ గౌడ్, మెప్మా టీఎంసీ మనోప్రియ పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ము స్లిం, క్రిస్టియన్ మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ముస్లిం రుణాలకు 1282 అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోగా 814 మంది, క్రిష్టియన్ రుణాలకు 19 మందికి గాను 9 మంది అభ్యర్థు లు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

బెళుగుప్ప : మండలంలోని కోనంపల్లికి చెందిన జయమ్మ (52) పాముకాటుకు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతురాలి భర్త గంగప్ప, పోలీసులు తెలిపిన మేరకు... జయమ్మ ఈనెల 21న పశువుల మేత కోసం గడ్డివాము దగ్గరి నుంచి గడ్డి తెస్తూ పాము కాటుకు గురైంది. చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గంకు తీసుకెళ్లగా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం తరలించారు. మూడు రోజుల పాటు అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కార్మికులపై కక్ష సాధింపు మానుకోవాలి

గుంతకల్లుటౌన్: కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఎంప్లాయిూస్ యూనియన్ కమిటీ సభ్యుడు లోకేశ్ పేర్కొన్నారు. ఈయూ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్‌ను సస్పెండ్ చేయాలన్నారు. గుంతకల్లులో కార్మికులపై పక్షపాత ధోరణి మానుకోవాలన్నారు. సీసీ రాష్ట్రసభ్యుడు మల్లయ్య, డిపో అధ్యక్షుడు హెచ్ కే పీరా, కార్యదర్శి ఎంకే మూర్తి, డిపో కార్యదర్శి జీ కృష్ణ, గ్యారేజీ కార్యదర్శి ఎంఆర్ ఆంజనేయులు, ఈయూ నాయకులు పాల్గొన్నారు.

ఉరవకొండ: స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయిూస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం గేట్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈయూ నాయకులు ధర్మవరం డిపోలో ఎన్ఎంయూకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లకు అనుకూలంగా వేసిన డ్యూటీ చార్ట్‌ను రద్దు చేయాలన్నారు. కళ్యాణదుర్గం డిపో మేనేజర్ కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈయూ నాయకులు మాబు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గుత్తి జూనియర్ సివిలు జడ్జిగారి కోర్టులో
O.S.No: 279/2016

Between :-
ఎస్.షహనాజ్ బేగం ... వాది
మరియు
షేక్ మహమ్మద్ రియాజ్ S/o షేక్షావలి, మెకానిక్, D.No.23/516, భాగ్యనగర్, గుంతకల్లు, అనంతపురం జిల్లా ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

వాదికి, ప్రతివాదితో 05-05-2013వ తేదీన జరిగిన వివాహము రద్దు చేయవలసినదిగా పై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా నీ యొక్క హాజరు నిమిత్తము 28-8-2017 వ తేదికి వాయిదా వేసియున్నారు. అందులకు నీకు అభ్యంతరము వున్నయెడల సదరు దినము ఉదయం 10-30 గం॥లకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు యందు హాజరు కావలెను. లేనియెడల నీ పరోక్షము నందు పై దావాను విచారించి తీర్మానించెదరు.

జి.శ్రీకాంత్‌రెడ్డి,
వాదివకీలు, గుత్తి

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోండి : ఎస్‌ఐ

పరిగి : వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాలను, ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ శరత్‌చంద్ర తెలిపారు. పోలీసులు సూచించిన నియమాలను పాటించి ఉత్స వాలను ప్రశాంతంగా జరుపుకొనేందుకు సహకరించాలని ఆయన కోరారు. వర్షాలు పడుతున్నందున విగ్రహాలు మండపాలను, విద్యుత్ సరఫరా ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమజ్జన కార్యక్ర మానికి సంబంధించి మూడు, ఐదు రోజులు కేటాయించుకుని ఆ వివరాలను పోలీస్‌స్టేషన్‌కు అందజేయాలన్నారు.

29 నుంచి రుణమేళా

పరిగి : ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రు ణాల కోసం ఇటీవల ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న దరఖాస్తుదారులకు ఈ నెల 29నుంచి 31వరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 29న ఉదయం 10 గంటలకు హిందూపురం ఎస్‌బీఐ పరిధిలో దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు, మధ్యాహ్నం 2గంటలకు బీసీ, కాపులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. అలాగే పరిగి సిండికేట్ బ్యాంక్ పరిధిలో 30న ఉదయం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు, బీసీ, కాపులకు మధ్యాహ్నం 2గంటలకు, సేవామం దిరం సిండికేట్ బ్యాంక్, కొటాక్‌మహేంద్ర అభ్యర్థులకు 31న ఉదయం 10గం టలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. దరఖాస్తు నకలు, ఆధార్‌కార్డు, వయసు నిర్ధారణ సర్టిఫికెట్‌తో అభ్యర్థులు హాజరు కావాలన్నారు.

వినాయక చవితి ఏర్పాట్లలో యువత బిజీ




చిలమత్తూరులో వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం, పరిగిలో మండపాలు ఏర్పాటు చేస్తున్న యువకులు

చిలమత్తూరు : వినాయక చవితి పండగను పురస్కరించుకుని మండలంలోని వాడవాడలా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు. దీంతో గ్రా మాల్లో యువత ఏర్పాటు పనుల్లో బిజీగా మారారు. వేదికల ఏర్పాటు, విగ్రహాల తరలింపులో తీరికలేకుండా ఉన్నారు. కాగా వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పరిగి : వినాయక చవితి సందర్భంగా శుక్రవారం మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో విగ్రహాల ఏర్పాట్లలో యువత బిజీ బిజీగా ఉన్నారు. మండపాల ఏర్పాటు, విగ్రహాల తరలింపు వంటి కార్యక్రమాల్లో యువకుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. చిన్న పిల్లలు మట్టి గణపతులను ఉచితంగా పొంది ఇళ్లవద్ద ఏర్పాటుచేసుకోనున్నారు.

లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బఠాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరుచిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.275.00, (బైవోల్టిన్) 302.00, గరిష్ఠం(సీబీ)395.00, (బైవోల్టిన్) 478.00, సగటు (సీబీ) 460.00, (బైవోల్టిన్) 393.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ప్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు** - ఫిదా,
గురునాథ్- జయ జానకి నాయక, **అమృత్** - దండుపాళ్యం,
లక్ష్మి - లై, **బాలాజీ** - గౌతమ్ నంద

గాయపడ్డ వృద్ధుడి మృతి

చిలమత్తూరు : మండలంలోని మొరంపల్లిలో బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధుడు పెద్దింటి రామప్ప(70) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్‌ఐ జమాల్‌బాషా తెలిపారు. రోడ్డును దాటుతున్న మొరంపల్లివాసి రామప్ప ద్విచక్రవాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడన్నారు. అతడిని హిందూపురం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. నిందితుడు చేనేపల్లి నరసింహప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితుడు కొడికొండ నుంచి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు.

కుటుంబ సభ్యులు చనిపోయినా సెలవు ఇవ్వరా ? :ఈయూ

హిందూపురం అర్బన్: కుటుంబ సభ్యులు చనిపోయినా సెలవు ఇవ్వరా అని ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) నాయకులు యాజమాన్యాన్ని ప్ర శ్నించారు. ఆర్టీసీలో నెలకొన్న సమస్యలపై గురువారం యూనియన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు డిపో కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో ఈయూ నాయకులు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మి కుల కుటుంబ సభ్యులు చనిపోయినా సెలవు ఇవ్వకుండా వేధిస్తున్న కల్యాణదుర్గం డీఎంపై చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మవరం డిపోలో కార్మికులకు వ్యతిరేకంగా వేసిన డ్రైవర్, కండక్టర్ డ్యూటీ చార్టులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హిందూపురం డిపోలో చట్ట వ్యతిరేకంగా ఉన్న బళ్లారి-తిరుపతి, అనంతపురం -తిరుపతి డ్యూటీ లింకులను తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఈయూ నాయకులు ఇర్షాదుల్లా, వెంకటేష్, నాగరాజు, ఆనందప్ప, ఫక్రుద్దీన్, మోహన్, గంగాధర్, బాషా, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈగల నివారణకు చర్యలు



భూపసముద్రంలో ఈగలనివారణకు స్ప్రేచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు : మండలంలోని భూపసముద్రం, హస్నేహపురం తదితర గ్రామాల్లో ఈగల నివారణకు మండల అధికారులు చర్యలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఈగలు వ్యాప్తి చెందడంద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ 'బాబోయ్ ఈగలు' అన్న శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీఓ శివానందనాయక్, వైద్యాధికారి డాక్టర్ శ్రీక్రాంతి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి శివయ్య, ఈఓఆర్డీ శకుంతల, పంచాయతీ కార్యదర్శి లలితమ్మ తదిత రులు హుటాహుటిన హస్నేహపురం, భూపసముద్రం, దాదిరెడ్డిపల్లి తదితర గ్రామాలకు గురువారం తరలివెళ్లారు. ఆయా గ్రామాల్లో ఈగల సమస్యలపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత కర్ణాటక రాష్ట్రంలోని బందార్లపల్లికి వెళ్లి ఈ సమస్యపై కోళ్ల యజమానులతో చర్చించారు. వెంటనే ఈగల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లేదంటే ప్రజల ఆరోగ్యానికి కీడుచేకూర్చేవిధంగా వ్యవహరిస్తున్నందుకు చట్టపరమైన చర్యలు తీసు కుంటామని వారిని హెచ్చరించారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈగల నివారణకు ప్యారామార్ మందును కోళ్లఫారాల నిర్వాహకులచే స్ప్రేచేయించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

చిలమత్తూరు : స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల ఐదుగురు ఉపాధ్యాయులు ఇర్షాద్‌అహ్మద్, రహంతుల్లా, నౌషా దీఅలీ, ఓబులేసు, నజ్మా బదిలీ అయ్యారు. వారికి పాఠశాల సిబ్బంది గురు వారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి, శాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు కలీముల్లా, సురేష్‌బాబు, ఎస్‌ఎంసీ చైర్మన్ రహంతుల్లా, హెచ్‌ఎం రవి, టీడీపీ నాయకులు అన్వార్ అహ్మద్, సుబ్బు, అశ్వత్థ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిగి : కొనాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు గురువారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశులు అధ్యక్షత వహించారు. బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు కృపాసత్యరాజు, ఉపాధ్యాయులు తిమ్మప్ప, ప్రేమలత, తిరుమలేశ్‌ను ఘనంగా సన్మానించారు.

పాఠశాలను తనిఖీచేసిన ప్రథమ్ అధికారులు

చిలమత్తూరు : మండలంలోని కోడూరు, కొడికొండ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను గురువారం ప్రథమ్ జిల్లా మేనేజర్ జయరాం, కోఆర్డినేటర్ సజ్జప్ప తనిఖీచేశారు. పాఠశాలలో ప్రథమ్ కార్యక్రమం అమలుపై వారు ఆరాతీశారు. ఒత్తిడి లేకుండా ఆటాపాటల మధ్య విద్యాబోధన జరుగుతున్న తీరుపై ఆరాతీశారు.

నవోదయలో క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి

లేపాక్షి : స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం నుంచి మూడు రోజులపాటు జరిగే రీజనల్ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ తెలిపారు. క్రీడా పోటీలకు దక్షిణ భారతదేశంలోని కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల్లోని జవహర్‌నవోదయ విద్యాలయాల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులు 350 మంది పాల్గొనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలు శనివారం ఉద యం 9.30గంటలకు కలెక్టర్ వీరపాండ్యన్ ప్రారంభిస్తారన్నారు.

కిటకిటలాడిన రుణమేళా

హిందూపురం అర్బన్: రాయితీ రుణాలకోసం వచ్చిన లబ్దిదారులతో స్థానిక మున్సిపల్ కార్యాలయం గురువారం కిటకిటలాడింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 3327 మంది దరఖాస్తు చేసుకోగా 1864 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ జేపీకే రాము ప్రారంభించారు.

రైతు సేవలో రెవెన్యూశాఖ

చిలమత్తూరు : రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోడూరు, సుబ్బరావుపేటల్లో గురువారం రెవెన్యూ సిబ్బంది గ్రామసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసుపుస్తకాలకు కోడూరులో 6, సుబ్బరావుపేటలో 2 దరఖాస్తులను రైతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీంసాబ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బిలాల్, వీఆర్‌ఓ సురేష్‌బాబు పాల్గొన్నారు.

కంచిసముద్రంలో తూతూ మంత్రంగా...

లేపాక్షి : రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని అధికారులు కొన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగా ముగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు గురువారం కంచిసముద్రం గ్రామంలో నిర్వహించిన సభలో పట్టాదారు పాసుపుస్తకాని ఒకే ఒక్క అర్జీ రావడమే నిదర్శనం. పట్టాదారు పాసుపుస్తకాల కోసం మీసేవా కేంద్రాలు రైతులతో ఎప్పు డూ కిటకిటలాడుతుంటాయి. అయితే సంబంధిత అధికారులు గ్రామా ల్లో దండోర వేయకపోవడంతో విషయం తెలియక కంచిసముద్రం సమావేశానికి చాలామంది హాజరు కాలేకపోయారని పలువురు రైతులు తెలిపారు.

హిందూపురం రూరల్ : మండలంలోని కొటిపి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల నుంచి పలు సమస్యలపై 19దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. అక్కడికక్కడే ముగ్గురు రైతులకు ఈ పట్టాపాసుపుస్తకం అందజేశారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ నాగమ్మ, గ్రామ ప్రజలు, ఆర్‌ఐ రామాంజనేయులు, వీఆర్‌ఓలు మద్దిలేటి, అశ్వత్థప్ప, నాగమణి, సిద్దేశ్వర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

మలుగూరులో తాగునీరు అందించిన సర్పంచ్

హిందూపురం రూరల్ : మండలంలోని మలుగూరు పంచాయతీ గ్రామంలో గురువారం నీటి సరఫరా పైపులకు మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీరు అందించామని గ్రామ సర్పంచ్ రషీద్‌సాబ్ తెలిపారు. గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'మలుగూరులో తాగునీటి సమస్య' అనే కథనంపై ఆయన స్పందించారు. గ్రామాభివృద్ధిలో భాగంగానే నీటి పైపులు తొలగించామని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రైవేటు పాఠశాలలపై దాడులు అరికట్టాలని వినతి

హిందూపురం టౌన్: ప్రైవేట్ పాఠశాలలపై దాడులు జరగకుండా చూడాలని పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు ప్రిన్సిపాళ్లు కోరారు. పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలను గురువారం బంద్ చేసి కర్నూలు జిల్లాలో జరిగిన సంఘటనకు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు, ప్రిన్సిపాళ్లు, పట్టణంలో ర్యాలీ నిర్వహిం చి అనంతరం తహసీల్దార్ విశ్వనాథ్, ఎంఈఓ సురేష్ బాబు, వన్‌టౌన్‌సీఐ ఈదుర్‌బాషాకు వినతిపత్రాలు అందజేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల సంఘం నాయకులపై దాడిచేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాంచజన్య శ్రీనివాసులు, వేణుగోపాల్, ఎల్‌ఆర్‌జీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ విశ్వనాథ్‌కు వినతిపత్రం అదిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు

లేపాక్షి : విద్యార్థి సంఘా నాయకులు కర్నూలు జిల్లాలోని ఓ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్‌పై చేసిన దాడికి నిరసనగా గురువారం మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించా యి. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం మాట్లాడుతూ పాఠశాలలపై విద్యార్థి సంఘాల దాడులు అరిక ట్టాలన్నారు.





చవితి వేడుకలకు వస్తువులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

'పురం'లో పండుగ శోభ



విక్రయానికి సిద్ధంగా అలంకార సామాగ్రి

హిందూపురం అర్బన్: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని మార్కెట్‌లో నిత్యావసర సరుకులు, గణనాథులు పూలు, పండ్లు తదితర వస్తువుల ను కొనుగోలు చేయడానికి జనం భారీగా తరలివచ్చారు. గురువారం ఉదయం నుంచి పట్టణంలో ఏ రోడ్డు చూసి నా కొనుగోలు దారులతో కిటకిటలాడింది. రాత్రి 9 గంట లు అయినా అంబేద్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్, మెయిన్ బజార్‌తో పాటు రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.

కొలువుదీరనున్న భారీ వినాయకులు

వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలో భారీ గణనాథులు కొలవుదీరనున్నారు. సూరప్ప కట్ట మహాగణాధిపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 20 అడుగుల భారీ విగ్రహం సిద్ధమైంది. సాధుచెట్టి సంఘం ఆధ్వర్యం లో మరో 20 అడుగుల భారీ విగ్రహం తయారైంది. అదే విధంగా బాపూజీ నగర్‌లోని ఆదిజాంబవంత సేవా మండలి ఆధ్వర్యంలో 18 అడుగుల విగ్రంతో పాటు పట్టణ పరిధిలో చాలా చోట్ల వినాయక ప్రతిమలు వివిధ రూపాల్లో కొలువుదీర నున్నాయి.





కొలువుదీరనున్న మహా గణాధిపతి, ఆదిజాంబవంత గణనాథులు

26న న్యాయవిజ్ఞాన సదస్సు

పరిగి : హిందూపురం ఏడీజే ఆధ్వర్యంలో శనివారం పరిగి పంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 3గంటలకు, కొడిగెనహళ్లి పంచాయతీ కార్యాలయం వద్ద సాయం త్రం 4గంటలకు న్యాయవిజ్ఞాన సదస్సుల ను నిర్వహించనున్నారు. ప్రజలు విరివిగా పాల్గొని చట్టంపై అవగాహన పొందాలని ఏడీజే తెలిపారు.

సజావుగా ఉలవల పంపిణీ

పరిగి : ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభు త్వం వందశాతం సబ్సిడీతో అందిస్తున్న విత్తనాల పంపిణీ సజా వుగా సాగింది. గురువారం 30మంది రైతులకు 3క్వింటాళ్ల ఉల వలు పంపిణీ చేసినట్లు ఏఓ చైతన్య తెలిపారు. 2గంటల నుంచి సర్వర్ మొరాయిం చడంతో పంపిణీ కార్యక్రమానికి అంతరాయం కలిగింది.

లేపాక్షి : ప్రత్యామ్నాయ సాగు కోసం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏఓ సురేంద్రనాయక్ 45మంది రైతులకు వందశాతం సబ్సిడీతో అందజేసే ఉలవలు పంపిణీ చేశారు.

విత్తన పంపిణీలో అధికారుల ఇష్టారాజ్యం

- తూనికల్లో తేడాలంటూ రైతుల ఆగ్రహం

హిందూపురం రూరల్: ప్రభుత్వం ప్రకటించిన వందశాతం సబ్సిడీ విత్తన పం పిణీలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతు న్నారు. హిందూపురం రూరల్ మండలంలోని మలుగూరు, మణేసముద్రం, చలివెందు ల, బాలంపల్లి, బీరేపల్లి పంచాయతీల రైతులకు గురువారం ప్రత్యా మ్నాయ విత్తన పంపిణీ జరిగింది. దీంతో ఆయా గ్రామాల పరిధిలోని రైతులు ఉదయం 9 గంటలకే విత్తనం కోసం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయం ఎదుట క్యూ లో నిలుచున్నారు. అయితే అధికారులు తూకాల్లో మోసం చేస్తూ, ప్రతి రైతు వద్ద నుంచి రూ.20వసూలు చేస్తున్నారంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఉచితంగా విత్తనాలు పంపిణీ చేస్తుంటే అధికారులు ఇలా చేయడం గమనార్హమంటున్నా రు. సబ్సిడీ విత్తనాలు తీసుకు న్న రైతులు అధికారులతో వాగ్వాదం చేయడ మేకా కుండా నేరుగా వెళ్లి ఆయా గ్రామాల సర్పంచులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.

మట్టి ప్రతిమలే పవిత్రం

హిందూపురం టౌన్ : మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠిస్తే పవిత్రంగా ఉంటుందని వన్‌టౌన్ సీఐ ఈదుర్ బాషా అన్నారు. దీంతో పర్యావరణాన్ని కాపాడవచ్చన్నా రు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం 250 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీచేసినట్లు ఆయన తెలిపారు. మట్టి ప్రతిమలు నిమజ్జనానికి ఎంతో అనుకూ లమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది సునీల్, కేశవ, హిదాయతుల్లా, శ్రీనివాసు లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద పాఠశాలలో మట్టి గణపతులు, పండుగ సరుకులు వితరణగా అందిస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: విద్యతో వినయం వస్తుందని గోవా నార్తజోన్ కలెక్టర్ నవీన్ పేర్కొన్నారు. పట్టణ పరిధి లోని వివేకానంద మిలియనీయం పాఠశాలో కరెస్పాండెం ట్ బైసాని రాంప్రసాద్ అధ్యక్షతన గురువారం మట్టి వినా యకుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 25 మందికి మట్టి వినా యకులను, గౌరి పండుగ కోసం పేద కుటుంబీకులకు వం ట సరుకులు వితరణగా అందించారు. అంతకు ముందు వినాయకుడి చిత్రపటానికి పూజలు చేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో... పట్టణ పరిధిలోని గాంధీ చౌక్‌లో గురువారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో దాదాపు 200 మట్టి విగ్రహాలను ఉచితంగా అందించారు. కార్యక్రమానికి ట్రాఫిక్ ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుపట్ల శ్రద్ధ కలిగేలా చిన్నారులను తీర్చిదిద్దాలి

హిందూపురం అర్బన్: చదువు పట్ల శ్రద్ధ చూపేలా అం గన్‌వాడీ కేంద్రాల్లోన్ని చిన్నారులను తీర్చిదిద్దాలని సీడీపీఓ నాగమల్లీశ్వరి పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ, సడ్లపల్లి, పాత హస్నాబాద్ కేంద్రాల్లో గురువారం ఎల్లోబ్లూమ్‌డే ను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు గణపతి మాస్కులు వేసి వినాయక చవితి పండుగ గురిం చి వివరించారు. హస్నాబాద్ కేంద్రం లో వాతావరణ పరిరక్షణపై చిన్నారులకు వివరించారు, కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆనందమ్మ కార్యకర్తలు ఖాసింబి, మంజుల, లక్ష్మీదేవి, సునిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.









ఆంధ్రజ్యోతి
కదిరి
4
శుక్రవారం 25, ఆగస్టు 2017
● కదిరి ● తలుపుల ● తనకల్లు ● నల్లచెరువు ● నంబులపూలకుంట ● గాండ్లపెంట

సమస్యలు గుర్తించడానికే గ్రామాల పర్యటన : తహసీల్దార్

కదిరిరూరల్ : గ్రామాల్లో రైతులు , కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికే రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టిందని తహసీల్దార్ పీవీ రమణ తెలిపారు. గురువారం కదిరిరూరల్ మండలం కొండమనాయునిపాలెం గ్రామంలో ఆయన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసుపుస్తకాలు, భూ వివాదాలు, ఇంటి పట్టాల పై గ్రామస్థులు ఆయనకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, టీడీపీ నాయకుడు నాగూరి శ్రీనివాసులరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతుసేవలో రెవెన్యూశాఖ

నల్లచెరువు : మండలంలోని తవళమర్రి పంచాయతీలో గురువారం సర్పంచు జింక శివయ్య అధ్యక్షతన రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు తహసీల్దార్ ఏ కళావతి పేర్కొన్నారు. భూ సమస్యలపై రైతుల నుంచి మొత్తం పది ఫిర్యాదులు అందాయన్నారు. చిన్న, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామని తెలిపారు. మిగిలిన వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు దివ్య, సూరన్న, వీఆర్ఓలు రఘునాథ్, మల్లికార్జున, సర్వేయర్ మహబూబ్ బాష, గ్రామస్థులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట : మండలంలోని గ్రామాల రైతులు కార్యాలయం చుట్టూ తిరగకుండా గ్రామాల్లోనే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించి, సమస్యలు పరిష్కరిస్తున్నామని తహసీల్దార్ నాగరాజు తెలిపారు. గురువారం మండలంలోని వెలిచెలమల గ్రామంలో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. రైతులు 1బీ, అడంగల్‌లో పేర్లు మార్పులు, చేర్పుల పై ధరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళి, వీఆర్ఓ ఆంజనేయులు, వీఆర్ఏ సురేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి...

ముత్యాలచెరువు పరిశీలన


ముత్యాలచెరువు వద్ద అధికారుల బృందం పరిశీలన

కదిరిరూరల్ : కదిరి పట్టణంలో ప్రతిష్ఠించే వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించిన ముత్యాలచెరువును గురువారం అధికారుల బృందం పరిశీలించింది. డీఎస్పీ వెంకటరమణ, ఆర్డీఓ వెంకటేశులు, తహసీల్దార్ పీవీ రమణ, సీఐ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ తదితరులు పరిశీలించారు. ఈ ఏడాది భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నందున, నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా చెరువు వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

లోకల్ గైడ్
localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.20, టమోటా 50, బెండ 30, బీరకాయ 30, కాకరకాయ 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 65, ముల్లంగి 40, పచ్చిమిర్చి 30, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 30, మునగ 50, క్యాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - లై, **రాధిక** - నేనే రాజు నేనే మంత్రి
,వేమల - ఆనందో బ్రహ్మ , **మౌనిక** - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి టౌన్ : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా గురువారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

లక్షలు వెచ్చించినా.. నెరవేరని లక్ష్యం

అసంపూర్తిగా మురుగుకాలువల నిర్మాణం - దోమలకు నిలయంగా మారిన వైనం



కొక్కంటిక్రాస్ నేమ్‌బోర్డు




నర్సరీ వద్ద ఉన్న మోరీ కింద ఆగిపోయిన మురుగునీరు

తనకల్లు : ప్రభుత్వం ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు రూ.లక్షలు వెచ్చిస్తున్నా... లక్ష్యం నెరవేరడం లేదు. మండలం పరిధిలోని కొక్కంటిక్రాస్‌లో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇళ్లు, బంకులు, మరుగుదొడ్లు, మురికికాలువల ఆక్రమణలను అధికారులు తొలగించారు. విశాలమైన రహదారుల నిర్మాణం చేపట్టారు. రోడ్డుకు ఇరు వైపులా మురుగుకాలువల నిర్మాణం చేపట్టారు. అయితే వీటిని నిర్మాణంలో లోపం వల్ల మురుగు కాలువల గుండా నీరు సక్రమంగా బయటకు వెళ్లడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పైగా అసంపూర్తిగా వదిలివేశారు. దీంతో మురికి కాలువల గుండా వచ్చే నీరు బయటకు వెళ్లడానికి వీలు లేకుండా పోవడంతో నర్సరీ వద్ద ఉన్న జాతీయ రహదారి మోరీ కింద నాలుగు అడుగుల లోతు దాకా నీరు నిలబడుతోంది. దీంతో మురుగు కాలువల గుండా నీటితో పాటు వచ్చే చెత్తా, చెదారం మోరీ వద్ద ఆగిపోతోంది. దీంతో మురుగు కాలువల్లోనూ నీరు, చెత్తా చెదారం నిల్వ ఉంటోంది. ఇదిలా ఉండగా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మరుగుదొడ్ల గుంతలు కూడా పూడ్చివేశారు. దీంతో ఆ పరిసరాల్లో నివాసమున్నవారు మరుగుదొడ్లు, స్నానపుగదుల పైపులను కూడా మురికి కాలువలోకి ఏర్పాటు చేసు కున్నారు. ఆ నీరు కూడా మోరీ కింద నిలిచిపోతోంది. ఈ మురుగు నిల్వలో దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దోమల బెడదతో సాయంత్రం 5 గంటల తర్వాత మురికి కాలువల నుంచి దోమలు గుంపులుగుంపులుగా బయటకు వస్తున్నాయని, దుకాణాలు, ఇళ్లలో ఉండాలంటే భయమేస్తోందని వాపోతున్నారు. ఇళ్లలో ఉండాలంటే ఫ్యాన్ వేసుకోవడంతో పాటు దోమలను నిలువరించేందుకు దోమల చుట్టలు, కాయిల్స్‌తో పాటు విద్యుత్ బ్యాట్‌ను కూడా తప్పని సరిగా ఉపయోగించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మురుగు కాలువలను పూర్తి చేసి దోమల నివారణకు చర్యలు చేయాలని కోరుతున్నారు.

దోమల బారి నుంచి కాపాడండి



మోటర్ల రిపేరీ ద్వారాజీవనం సాగించే నేను... కొక్కంటిక్రాస్‌లో నర్సరీ సమీపంలో స్థలం కొన్నుక్కొని ఆరేళ్ల క్రితమే ఇల్లు కట్టుకున్నా. మురికి కాలువలు వస్తున్నాయంటే గ్రామంలో అందరం సంతోషపడ్డాం. కానీ వాటిని మోరీ వరకు నిర్మించి అసంపూర్తిగా ఆపివేశారు. దీంతో సాయంత్రం నుంచి దోమల నివారణకు మేము పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. రాత్రిపూట ఇళ్లలో ఉండలేక పోతున్నామని ఆవేదన చెందారు. వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ నీటిని బయటకు పంపే మార్గం ఆలోచించాలి. దోమల బారి నుంచి రక్షించాలి. లేకుంటే కొక్కంటి క్రాస్‌లో జనం కొత్తరోగాల బారిన పడక తప్పదు.

- ఉత్తన్ననాయక్, కొక్కంటిక్రాస్

అధికారులు స్పందించాలి



అధికారులు ప్రజా సమస్యలపై స్పందించాలి. దోమల బెడదతో సాయంత్రం పూట అంగడిలో కూర్చోలేక పోతున్నాం. రాత్రి పూట ఇళ్లలో ఉండలేక పోతున్నాం. దోమల నివారణ జాగ్రత్తలు ఎన్ని తీసుకున్నా.. ప్రయోజనం లేదు. అధికారులు వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న కాలువల నిర్మాణాలను పూర్తి చేయించి మురుగునీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దోమల నివారణకు చర్యలు చేపట్టాలి.

- బాగేపల్లి చలపతి,
టీడీపీ నాయకుడు, కొక్కంటిక్రాస్

అధికారుల ఉదాసీన వైఖరి ఫలితమే



జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పనులు చేప ట్టినప్పు డు మండల అధికారుల ఉదాసీన వైఖరి వల్ల ... ప్రజా ప్రతినిధులం ప్రజల చేత మాటలు పడాల్సి వస్తోంది. పైపులైన్ ఏర్పాటులో జాతీయ రహదారి విస్తరణ అధికారులు చేసిన పొరపాట్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువలను అసంపూర్తిగా వదిలివేయడంతో ఇక్కడ దోమలు పెరిగిన మాట వాస్తవమే. దీంతో జనం దోమల బారి న పడుతున్నారు. వాటి నివారణకు చేస్తున్న ప్రయ త్నాలు సరిపోవడంలేదు. మా ప్రయత్నంగా ఆరోగ్య శాఖాధికారులతో మాట్లాడి ఫాగింగ్ చేయిస్తాం. ముఖ్యంగా అధికారులు స్పందించి మురుగునీరు బ యటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలి.

- నిర్మల, సర్పంచు, బాలసముద్రం

'ఉద్యాన రైతులకు ఉచితంగా స్ప్రేయర్లు'

తనకల్లు : మండలంలో ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులకు స్ప్రేయర్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఉద్యాన శాఖాధికారి సునీల్ తెలిపారు. వంగ, బెండ, టమోటా, బీన్స్, కాకర, బీర తదితర కూరగాయల పంటలు రెండున్నర ఎకరాల్లో సాగు చేసి ఉండాలన్నారు. అలాంటి రైతులకు స్ప్రేయర్లు, పెట్రోల్ పంపులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలు సాగుచేసిన రైతులు ముందుగా 19,470 డీడీ చెల్లించాలని, రెండు నెలల తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మండలానికి 250 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు రూ. 1250 డీడీ తీసి కదిరి వెలుగు కార్యాలయం ఎదుట ఉన్న ఉద్యాన శాఖ కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. ముందుగా డీడీ లు కట్టిన వారికి అవకాశం ఉంటుందన్నారు. రైతులు డీడీతో పాటు, 1బీ, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'దళిత కాలనీ ఏర్పాటుకు మునుపే సాగు చేసుకొనేవాళ్లం'

నంబులపూలకుంట : మండలంలోని యర్రవంకవారిపల్లి దళితకాలనీ ఏర్పాటుకు మునుపే ఈ భూములను సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని గురువారం తహసీల్దార్ నాగరాజుకు రైతులు విన్నవించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళితులు నాలుగు రోజులుగా రిలేదీక్షలు చేస్తుండటంతో ఆ గ్రామంలోని సర్వే నెం. 543లో సాగులో ఉన్న రైతులకు నలుగురికి తహసీల్దార్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసిన వారిలో విజయలక్ష్మి, జయరామిరెడ్డి, సరోజమ్మ, గోపాల్‌రెడ్డి ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న యర్రవంకపల్లి గ్రామస్థులు ఇలా విన్నవించారు. ఎంతో కాలంగా ఈ భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్నామన్నారు. భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం రెవెన్యూ అధికారులకు అందించామన్నారు. కాలనీకి సంబంధించి దేవాలయం నిర్మాణానికి ఎంత స్థలం కావాలన్నా ఇవ్వడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గ్రామంలో అధికారులు విచారిస్తే అసలు విషయం వారికి తెలుస్తుందన్నారు.

పాఠశాలకు ఉపాధ్యాయుడి డుమ్మా

-ఎన్ని సార్లు మెమోలు జారీ చేసిన షరామామూలే : ఎంఈఓ

నల్లచెరువు : పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి భావి, భారత పౌరులుగా తీ ర్చిదిద్దాల్సిన మండలంలోని ఓ ఉపాధ్యాయుడు తరచూ పాఠశాలకు డుమ్మాకొడుతున్నట్లు తెలిసింది. దీనిపై ఎంఈఓ తిరుపాల్ నాయక్ తెలిపిన మేరకు ఇలా ఉన్నాయి. మండలంలోని రాజమోళ్ళపల్లితండాలో పనిచేస్తున్న ఉపాధ్యా యుడు రామాంజనేయులు తరచూ పాఠశాలకు ఢుమ్మాకొడుతున్నాడు. ఈ విషయం ఇప్పటికే పలుమార్లు గుర్తించిన అప్పటి ఎంఈఓలు ఆ ఉపాధ్యాయుడి కి మెమోలు జారీ చేశారు. మందలించారు. అయినా ఆయనలో మార్పు రాలేదు. తాజాగా గురువారం పాఠశాలకు డుమ్మా కొట్టాడన్న విషయం తెలుసుకున్న ఎంఈఓ తిరుపాల్‌నాయక్ పాఠశాలను తనిఖీ చేశారు. ఆ ఉపాధ్యాయుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా డుమ్మాకొట్టడం బయటపడింది. ఆయనకు మెమో జారీ చేయడంతో పాటు, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకె ళ్లనున్నట్లు ఎంఈఓ తెలిపారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కలెక్టర్ దృష్టికి తీసుకెళతానన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కదిరి టౌన్: మున్సిపాలిటి పరిధిలోని నాగిరెడ్డిపల్లికి చెందిన రామన్న కొడుకు శ్రీహరి విషద్రావకం తాగి గురువారం రాత్రి ఆత్మయత్నానికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా...కొన్ని రోజులుగా శ్రీహరి కిరాణా షాపు పెట్టుకుని జీవనం సాగించేవాడు. కౌలేపల్లికి చెందిన సుధాకర్‌కు ఒక సంవత్సరం కిందట రూ.5 లక్షలు అప్పుగా ఇచ్చారు. అయితే అడిగిన ప్రతిసారి లేదని మోరాయించాడు. దీంతో శ్రీహరికి అప్పుల భారం ఎక్కువై గురువారం రాత్రి ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతడిని స్థానికులు గమనించి కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఐదు ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు సీజ్ : సీఐ

కదిరిటౌన్ : పట్టణంలోజూట వీవర్స్ కాలనీ సమీపంలో గురువారం సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానం ఉన్న వాహనాల లైసెన్సులు, ఆర్‌సీలు, రికార్డులు పరిశీలించారు. ఆర్‌సీలు, లైసెన్స్‌లు లేక పోవడంతో ఐదు ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ద్విచక్ర వాహన దారులు వాహనాలు నడిపే టప్పుడు హెల్మెట్, లైసెన్స్‌లు, రికార్డులు తప్పని సరిగా దగ్గర ఉంచుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, గోపాలుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్న సీఐ, ఎస్ఐలు

అతి పెద్ద మట్టి వినాయకుడు

- కలకత్తా వాసులచే 25 అడుగుల విగ్రహం తయారీ

కదిరిటౌన్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టి విగ్రహాలనే వాడాలనే ఉద్దేశ్యంతోనే బంకమట్టితో 25 అడుగుల విగ్రహాన్ని పట్టణంలోని సింహకోటలో కలకత్తా వారిచే ప్రత్యేకంగా తయారు చేయించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో ప్లాస్టిక్ విగ్రహాలను ఏర్పాటు చేయకుండా.. కదిరిలోనే బంకమట్టితో చేయించారు. ఇందుకు రూ. 1,30,000 వ్యయం అయినట్లు నిర్వాహకులు టీ రమేష్, ఈశ్వర్, ప్రకాశ్, బాబ్జీ తెలిపారు. ఈ విగ్రహాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో సుందరంగా తయారు చేయించారు. జిల్లాలోనే ఇది అతి పెద్ద మట్టి విగ్రహమని స్థానికులు పేర్కొంటున్నారు. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం గొల్లదాని మఠం వద్ద భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి , ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటి వరకు పట్టణంలో 64 విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.



సింహకోటలో ఏర్పాటు చేసిన 25 అడుగుల భారీ గణనాథుడు

మట్టి వినాయకులను పూజిద్దాం



జైన్‌స్కూల్‌లో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వాణి

కదిరిఅర్బన్ : మట్టి వినాయకుడికి పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడుకుందామని కదిరి సీనియర్ సివిల్ జడ్జి వాణి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జైన్ స్కూల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్‌జడ్జి 50 మందికి పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలు క్షణాల్లో నీటిలో కరిగిపోతాయని, అవే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు కొన్ని నెలలు పడుతుందన్నారు. ఈ విగ్రహాలన్నింటినీ పాఠశాల విద్యార్థులే తయారు చేశారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్ర, సూర్యనారాయణ, షబాన, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో...



రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న అధ్యక్షుడు

కదిరిటౌన్ : రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో వంద మట్టివిగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టివిగ్రహాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎంఎస్ ప్రశాంత్, కార్యదర్శి అనీల్ కుమార్‌రెడ్డి, సభ్యులు పీ రాఘవ, మట్టారాజు, డాక్టర్ గణేష్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎన్ఆర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

తనకల్లు : మండల కేంద్రంలోని శ్రీ గోవిందు నరసింహారెడ్డి ప్రభుత్వ జూని యర్ కళాశాలలో గురువారం ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కదిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ముగ్గురు అనాథ విద్యార్థులను దత్తత తీసుకున్నారు. ద్వితీయ సంవత్సరంలో వారి చదువుకు అయ్యే ఖర్చులను రోటరీ క్లబ్ ద్వారా భరించనున్నట్లు తెలిపారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు, ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమ తులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు, పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ ప్రశాంత్, రోటరీక్లబ్ సెక్రటరీ అనీల్‌కుమార్‌రెడ్డి, కళాశాల అధ్యాపకురాలు శారద, అధ్యాపకులు వెంకటరమణ, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డే సందర్భంగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



పుష్పాలు ఇచ్చి ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతున్న ఎంఈఓ

తనకల్లు : మండలంలో బదిలీ అయిన 33 మంది ఉపాధ్యాయులకు స్థానిక ఎమ్మార్సీ భవనంలో గురువారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడు తూ... తాము పనిచేసిన కాలంలో ఆయా గ్రా మాల్లో చేసిన సేవా కార్యక్రమాలు చిరకాలం గుర్తుండి పోతాయన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించా రు. బదిలీ ఉపాధ్యాయులకు సన్మానంతో పాటు మండలానికి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌ను

ఉద్యోగం నుంచి తొలగించాలని సిఫార్సు

తనకల్లు : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పులి శ్రీనివాసులును ఉద్యోగం నుంచి తొలగించాలని ఎంపీడీఓ కార్యాలయం గురువారం సీఈఓకు సిఫార్సు చేస్తూ.. నివేదిక పంపింది. ఇందుకు సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నంబులపూలకుంట మండలం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదినారాయణ అనే ఉపాధ్యాయుడు పనిచేస్తూ మృతి చెందాడు. కారుణ్య నియామకాలలో భాగంగా ఆయన కుమారుడు శ్రీనివాసులుకు ప్రభు త్వం ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చింది. ఆయన 2017 మార్చి 3న తనకల్లు ఎంపీడీఓ కార్యాలయంలో చేరారు. 45 రోజులు మాత్రమే పనిచేసిన అనంతరం.. 2017 మే 11న పది రోజులు మెడికల్ లీవ్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అనుమతి తీసుకోకనే విధులకు గైర్హాజరయ్యాడు. ఆ తర్వాత మరో ఆరు నెలలు తనకు వ్యక్తిగత కారణాల వలన ఉద్యోగానికి రాలేనని, సెలవు మంజూరు చేయాలంటూ పోస్టు ద్వారా లేఖ పంపాడు. ఇది చట్టప్రకారం అంగీకరించని ఎంపీడీఓ 2017 మే 27న అతను ఇచ్చిన నంబులపూలకుంటలోని చిరునామా ప్రకారం 1/48 డోర్‌నెంబర్‌కు రిజిస్టర్ పోస్టు పంపారు. లీవు పొందడానికి అర్హత లేనందున వెంటనే ఉద్యోగంలో చేరాలని అందులో కోరారు. ఆ చిరునామా సరైనదికాదని తెలిసి 2017 జూన్ 14న మరో లేఖ పంపారు. అనంతరం 2017 జూన్ 28న షోకాజ్ నోటీసు జారీ చేశారు. మరలా 2017 జూలై 10న మరో లేఖ పంపారు. దీనికి స్పందించిన శ్రీనివాసులు 2017 జూలై 20 ఓ లేఖ పంపుతూ... తన తల్లి అనారోగ్యం, వ్యక్తిగత కారణాల వల్ల ఉద్యోగం చేయలేనని కొంత కాలం లీవు మంజూరు చేయాలని కోరారు. ఎన్పీకుంటలోని 4/389 ఇంట్లో తాను ఉన్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ రెడ్డెప్ప అక్కడకు వెళ్లి విచారించారు. అయితే అక్కడ శ్రీనివాసులు లేడని తేలింది. దీంతో ఎంపీడీఓ లీవు పొందడానికి చట్టప్రకారం అర్హత లేనందున అతడిని ఉద్యోగం నుంచి తొలగించాలంటూ జిల్లా పరిషత్ సీఈఓకు సిఫార్సు చేసినట్లు ఎంపీడీఓ కార్యాలయ అధికారులు తెలిపారు.

ఎదురుదొన వీఆర్ఏగా రమేష్

నంబులపూలకుంట : మండలంలోని ఎదురుదొన రెవెన్యూ గ్రామం వీఆర్ఏగా రమేష్‌కు గురువారం బాధ్యతలు అప్పగించినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. గతంలో పక్కీరప్ప వీఆర్ఏగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. పక్కీరప్ప కుమారుడు రమేష్‌కు వీఆర్ఏగా బాధ్యతలు అప్పగించిట్లు తహసీల్దార్ తెలిపారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

మడకశిర టౌన్: అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటిపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు రక్షణ విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఫైర్ ఆఫీసర్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణ సమీపంలోని మనోరా ప్యాకేజింగ్ ఇండస్ట్రీలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాద సమయంలో తక్షణం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరగకుండా ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి... తదితర వాటిని వివరించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ నిర్వాహకులు పవన్, ఆనంద్, ఫైర్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ నిలిపివేత

అమరాపురం : మీజిల్స్, రుబెల్లా వ్యాధులను అరికట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం చేపట్టింది. ఈ వ్యాక్సిన్‌లను ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 9వ తేది వరకు నిరంతరంగా వేయాల్సి ఉంది. అయితే మండలంలో సంబంధిత అధికారులు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్‌ల కార్యక్రమాన్ని నిలిపేశారు. వీరాపురం, వలస, విరుపసముద్రం, వలస బీసీ కాలనీ, అగ్రహారం నడులుడం గ్రామాల్లో వ్యాక్సిన్‌లు వేయలేదని ప్రజలు పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం సెలవు లేకుండా వ్యాక్సిన్ ప్రక్రియ ను గడువు ముగిసేంత వరకు కొనసాగించాల్సి ఉంది. అయితే సంబంధిత సిబ్బంది ఈ నెల 28వ తేది వరకు కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకువచ్చారు.

దౌర్జన్యాలు విడనాడాలి

మడకశిర టౌన్: నంద్యాలలో శిల్పాచక్రపాణిరెడ్డిపై దాడిచేయడం హేయమైన చర్య అని, అధికార పార్టీ దౌర్జన్యాలను విడనాడాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త పలమనేరు తిప్పేస్వామి, మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు అన్నారు. గురువారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు రోడ్డుపైకి వచ్చి దౌర్జన్యం చేసినా వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోవర్దన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రంగేగౌడు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై ఫ్లెక్సీలు

అమరాపురం: ట్రాఫిక్ నిబంధనలపై గురువారం ఎస్‌ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు, ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. తహసీల్దార్, సిండికేట్ బ్యాంక్, పాత గ్రామపంచాయతీ కార్యాలయం, జూనియర్ కళాశాలల సమీపాలలో వీటిని ఏర్పాటుచేశారు. వాహనాల రాకపోకల సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు అందులో వివరించారు.

ప్రజాసేవతోనే గుర్తింపు

గుడిబండ: ప్రజాసేవతోనే ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుందని రాళ్లపల్లి సర్పంచు రత్నమ్మ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండలంలోని రాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో బదిలీ అ యిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నజీర్, గ్రామస్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి డెంగీ

అమరాపురం: మండల పరిధిలోని విరుసముద్రం గ్రామానికి చెందిన బిందు (11) అనే విద్యార్థినికి డెంగి జ్వరం సోకి బెంగుళూరులోని వాణివిలాస్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నట్లు బంధువులు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీసాయి విద్యనికేతన్‌లో బిందు ఆరో తరగతి చదువుతోంది. విద్యార్థినికి తల్లిదండ్రులు లేకపోవడంతో పాఠశాల కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మీ సొంత ఖర్చులతో బెంగుళూరులోని వాణి విలాస్‌ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నట్లు తెలిపారు.

విస్తృతంగా ఎక్సైజ్ దాడులు

మడకశిర అర్బన్: మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మడకశిర, గుడిబండ మండలాల్లో ఎక్సైజ్ పోలీసులు గురువారం విస్తృతంగా దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ వాసుదేవచౌదరి తెలిపారు. మండలంలోని ఈ అచ్చంపల్లి గ్రామంలో ఓ వ్యక్తి వద్ద నుంచి 40 కర్ణాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గుడిబండ పట్టణంలో ఓ వ్యక్తి లైసెన్స్, బిల్లులు లేకుండా తొమ్మిది ఆంధ్రా మద్యం బాటిళ్లను కలిగి ఉండడంతో అతని వద్ద నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదుచేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో మడకశిర ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించండి

రొళ్ల: వినాయక ఉత్సవాలనుశాంతియుతంగా నిర్వహించాలని ఏఎస్‌ఐ భీమప్ప తెలిపారు. గురువారం ఈ విషయమై వినాయక ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు.

ఆంధ్రాబ్యాంక్ మేనేజరు బదిలీ రద్దు చేయాలి

గుడిబండ: మోరుబాగల్ ఆంధ్రాబ్యాంక్ మేనేజరుగా పనిచేస్తున్న లోకేష్‌ను ఇక్కడే కొనసా గించాలని ఖాతాదారులు, రైతులు గురువారం బ్యాంకు ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. లోకేష్ రైతులకు, ఖాతాదారులకు అందుబాటులో ఉంటూ సక్రమంగా పనిచేసేవారని, అలాంటి మేనేజరును ఇతర ప్రాంతాలకు ఉన్నతాధికారులు బదిలీ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, రైతులు ముద్దేగౌడు, ఎంపీటీసీ మంజమ్మ, మద్దన్న, కిష్టప్ప, షణ్ముక, రంగేగౌడు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కనకఅంబరం

కేజీ పూల ధర 1500
అమాంతం పెరిగిన పూలధరలు
కర్ణాటక, మహారాష్ట్ర మార్కెట్లకు తరలింపు

మడకశిర : ఎన్నడూలేని విధంగా వినాయక చవితి పండుగకు పూల ధరలు ఆకాశాన్నంటాయి. రెండు రోజుల క్రితం కేజీ కనకాంబరాల ధర రూ.200లు ఉండగా.. ప్రస్తుతం రూ.1500లకు చేరింది. మల్లెపూలు కేజీ రూ.800లు, కాగడాలు కేజీ రూ.850లకు చేరాయి. కేజీ పూలకు 10 బార్లు అవుతాయి. ఒక్కొక్క బారు రూ.120 నుంచి రూ.150ల వరకు వ్యాపారులు విక్రయిస్తారు. సామాన్య ప్రజలు పూలు కూడా కొనలేని పరిస్థితి నెలకొంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటిపోవడం, పూలతోటల సాగు తగ్గుతుండడం, దిగుబడి కూడా అంతంత మాత్రంగానే ఉండడం, వినాయక చవితి పండుగ సందర్భంగా పూల ధరలు కూడా పదింతలు పెరిగాయి. నియోజకవర్గంలోని అగళి మండల వ్యాప్తంగా నరసంబూది, మధూడి, కొమరేపల్లి, ఆలూడి, అగళి, గ్యారగొండనహళ్లి, ఎం.ఎం.పాళ్యం తదితర గ్రామాలలో పూలతోటలు సాగుచేశారు. ఐదారేళ్ల క్రితం మండల వాప్తంగా 700 ఎకరాలకు పైగా పూల సాగు ఉండేది. అయితే తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా క్రమేపి పూలసాగు తగ్గుతోంది. ప్రస్తుతం 500 ఎకరాలలో పూలతోటలు సాగు ఉంది. వ్యాపారి ఏసీ రంగనాథ్ మాట్లాడుతూ.. కనకాంబరాలు, మల్లెపూలు, కాగడాలను ఈ ప్రాంతం నుంచి గుల్బర్గా, బెల్గాం, గోకాక్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల మార్కెట్‌లకు పూలను తీసుకువెళ్తున్నారు.


అల్లిన కనకాంబరాలు, మల్లెలు

వినాయక చవితికి సర్వం సిద్ధం

మడకశిర అర్బన్ : వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బొజ్జగణపయ్యలను ప్రతిష్ఠించేందుకు గురువారం సర్వం సిద్ధం చేశారు. వాడవాడల బొజ్జగణపయ్యలు ఏర్పాటు చేసేందుకు పచ్చని తోరణాలు, పందిళ్లతో సుందరంగా మండపాలను ముస్తాబు చేశారు. శుక్రవారం ఉదయం బొజ్జగణపయ్యలను ప్రతిష్ఠించనున్నారు. అందుకోసం వాడవాడలా సర్వాంగసుందరంగా మండపాలను ముస్తాబు చేశారు. దాదాపు 20 చోట్ల బొజ్జగణపయ్యలు ప్రతిష్ఠించేందుకు విశేషంగా మండలపాలను అలంకరించారు. గణపయ్యలను ప్రతిష్ఠించేందుకు ఒక రోజు మాత్రమే ఉండడంతో గురువారం కూడా యువకులు గణపయ్యలను కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లారు. కాగా, వినాయక విగ్రహాలను రూ.2వేల నుంచి రూ.10వేల వరకు విక్రయిస్తున్నారు.



విగ్రహాన్ని తీసుకొని వెళ్తున్న యువకులు, వాల్మీకి సర్కిల్‌లో మండపం



అమరాపురం, రొళ్లలో గౌరీవ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా గౌరీపండుగ

రొళ్ల: మండలంలో గురువారం మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీ పండుగను ఆచరించారు. గౌరీ ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితికి ముందుగా ఈ గౌరీపండుగను నిర్వహించడం ఆనవాయితీ. ముత్తయిదువులను ఆహ్వానించి వాయినాలు అందించారు.
అమరాపురంలో... మండలంలో గౌరీవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు తమ భర్తలు ఆరోగ్యంగా ఉండాలని భక్తిశ్రద్ధ లతో వ్రతాన్ని ఆచరిస్తారు. ముత్తయిదువులకు వాయినాలు సమర్పించారు.
అగళి: మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు గౌరీపండుగ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ పూలతో అలంకరించి అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చన, కలశపూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, గాజులు, పూలతో వాయినమిచ్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

చురుగ్గా బూత్ కమిటీల ఏర్పాటు

రొళ్ల : మండలంలో టీడీపీ బూత్ కమిటీల ఏర్పాటు చురుగ్గా సాగుతోందని జడ్పీటీసీ సభ్యుడు వీఎం పాండురంగప్ప, టీడీపీ మండల కన్వీనర్ హనుమప్ప పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో 32 పోలింగ్ కేంద్రాలలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ బూత్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రత్నమ్మనరసింహప్ప, కో-ఆప్షన్‌మెంబరు మంజునాథ్, కాకి ఎంపీటీసీ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యుడు తదితరులు



నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

ఆర్టీసీ కార్మికుల నిరసన

మడకశిర టౌన్: డిపో మేనేజర్లు పాక్షపాతవైఖరిని విడిచిపెట్టాలని, సమస్యలను వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ధర్మవరం డిపో మేనేజరు ఎన్‌ఎంయూకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, యూనియన్ పక్షపాత వైఖరిని విడిచిపెట్టాలని, అదేవిధంగా కళ్యాణదుర్గం డిపో మేనేజరు రాజకీయాలను విడనాడి అందరికీ సమానంగా చూడాలని డిమాండు చేశారు. మడకశిర డిపో ముందు ఎన్‌ఎంయూ నాయకులు మిస్‌గైడ్ చేస్తూ డిపోలో పారిశ్రామిక శాంతికి భగం కలిగిస్తున్నారని, వాటిని అరికట్టాలని అన్నారు. పలు సమస్యలపై వారు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి సిద్దగంగప్ప, నాయకులు నరసింహులు, తిప్పేస్వామి, రమణ, పురుషోత్తం, ఖాన్, రాఘవేంద్ర, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా

పెనుకొండ : ఆర్టీసీ అధికారుల వేధింపులను నిరసిస్తూ స్థానిక ఆర్టీసీ కార్మికులు ధర్నా చేపట్టారు. గురువారం డిపో కార్యదర్శి వెంకటేశులు, అధ్యక్షుడు ఎస్‌వీ నాయక్, వెలిగేట్, కృష్ణా, ఆదినారాయణ ఆధ్వర్యంలో కార్మికులు డిపో ఎదుట ఈ ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ధర్మవరం డిపోలో ఎన్‌ఎంఎయుకు అనుకూలంగా వేసిన డ్రైవర్, కండక్టర్ల డ్యూటీ చార్ట్ రద్దు చేయాలని, కళ్యాణదుర్గం డీఎం కార్మికుల వేధింపులను అరికట్టాలని, పెనుకొండ, పావగడ రూట్‌సర్వేచేసి ఓటీ పెంచాలని, డిపో ప్రారంభంలో చేసిన డబుల్ డ్యూటీ డబ్బులు, ఓటీ డబ్బుల అరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ప్రతిమల పంపిణీ

పెనుకొండటౌన్ : మట్టి గణపయ్యలనే ప్రతిష్టిద్దాం.. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సవిత పెట్రోల్ బంకు వద్ద వంద మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ విగ్రహాలను టీడీపీ నాయకురాలు సవిత స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్‌ఐ జనార్దన్, సర్పంచ్ అశ్వర్థనారాయణతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సవిత మాట్లాడుతూ.. వినాయక చవితి పండగ జరుపుకోవడం ఎంత ముఖ్యమో... పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను ప్రతిష్టించకపోవడమూ అంతే ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం. మట్టివినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం సామాజిక బాధ్యతగా అందరూ భావించాలి. అనంతరం ఈ వినాయక ప్రతిమలను సవిత, ఎస్‌ఐ జనార్దన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు బొక్సంపల్లి రామక్రిష్టప్ప, మదర్‌మెమోరియల్ అధ్యక్షుడు అశోక్‌కుమార్, యువనాయకులు త్రివేంద్ర, బాబుల్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ సిబ్బంది పాల్గొన్నారు.



మట్టివినాయక విగ్రహాల పంపిణీలో పాల్గొన్న దాత సవిత, ఎస్‌ఐ జనార్దన్


పెనుకొండ, గోరంట్లలోని ప్రధాన కూడళ్లలో పండగ శోభ

వినాయక పండగ సందడి

పెనుకొండ : వినాయక పండగను పురస్కరించుకుని పట్టణంలోని ప్రధాన వ్యాపారకూడళ్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. గురువారం పట్టణంలోని వ్యాపార కూడళ్లలో ఉంచిన వినాయక విగ్రహాలు, పూలు, పండ్లు, అరటి, చెరుకుగడలు, మామిడాకులు, పత్రి, పూజాసామగ్రి కావడానికి మండల పరిధిలో పెద్దఎత్తున తరలిరావడంతో అంగళ్లన్నీ కొనుగోలు దారులతో కిక్కిరిసాయి.

గోరంట్ల రూరల్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాట్లపై నగరవాసులు బిజీబిజీగా గడిపారు. గోరంట్లలోని గాంధీ విగ్రహం పాత బస్టాండు కూడళ్లు గురువారం జనంతో కిటకిటలాడాయి. యువకులు ఉత్సాహంగా తమవాడల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటుచేయడంలో నిమగ్నమయ్యారు. మహిళలు, పెద్దలు మార్కెట్‌లో ఏర్పాటు చేసిన పూలు, అరటి గెలలు, తదితర పూజా సామగ్రిని విక్రయిస్తుండగా కొనుగోలుచేసే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాగా ఎస్‌ఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది ద్వారా తగిన చర్యలు చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక గౌరీ పూజలు

పెనుకొండ : గౌరమ్మ పండగను మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహికంగా నిర్వహించారు. గురువారం పండగ సందర్భంగా మహిళలు గౌరమ్మ చిత్రపటాలు ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. నిత్య సుమంగళిగా జీవించాలని, కుటుంబం సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుతూ ఈ వ్రతాన్ని ఆచరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అర్చకులు గిరిస్వామి, మహిళలతో ఈ వ్రతాన్ని చేపట్టారు.

రొద్దం : స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో గౌరీవ్రతం నిర్వహించారు. గౌరీమాతను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మహిళలు వాయినాలు మొదట అమ్మవారికి సమర్పించి ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహిళలు వాయినాలు, పూజాసామగ్రితో వచ్చి గౌరీమాతకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ నాగరాజు, డీసీఎల్ఎన్ గుప్తా, రమేష్, సూర్యనారాయణ, మహిళా సభ్యులు వీణ, పద్మావతి, మహిళలు పాల్గొన్నారు.


పెనుకొండ,రొద్దంలో నిర్వహించిన సామూహిక వ్రతంలో పాల్గొన్న మహిళలు

ఎంపీ డైరీ

గోరంట్ల రూరల్ : హిందూపురం నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప కొన్ని రోజుల పాటు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఆయన గురువారం గోరంట్ల నుంచి బయలుదేరి వెళ్లారు. ఎన్నికల ప్రచారం ముగిసేవరకు అక్కడే ఉంటారు.

పండగను ప్రశాంతంగా జరుపుకోండి : డీఎస్పీ

పెనుకొండ : వినాయక పండగను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని, మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని, విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ కరీముల్లాషరీఫ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో ఆయన సమావేశమయ్యారు. సమావేశంలో ఇన్‌చార్జ్ సీఐ శుభకుమార్, ఎస్‌ఐ జనార్దన్, సర్పంచ్ అశ్వర్థనారాయణ, డా.నీలిమారెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు వృథా



పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని తిమ్మాపురం సంపు వద్ద తాగునీరు వృథా అవుతోంది. గొల్లపల్లి నుంచి మోటార్లతో తిమ్మాపురం సంపుకు నీరు వదిలి పెనుకొండ చుట్టుపక్కల ప్రాంతాలకు తాగునీటిని వదులుతున్నారు. అయితే గురువారం సంపువద్ద పైపు పగిలి నీరు వృథా అయింది. సంబంధిత అధికారులు శాశ్వతంగా పైప్‌లైన్‌కు మరమ్మతులు నీరు వృథా కాకుండా అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్

పెనుకొండ : కర్నూలు కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల కరస్పాండెంట్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ పెనుకొండ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలలు నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, సంఘం నాయకులు ప్రగతి శ్రీనివాసులు, ఘనగిరి ఇలియాజ్, శాంతినికేతన్ శ్రీకాంత్‌రెడ్డి, లింగారెడ్డి, తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ యాజమాన్యానికి రక్షణ కల్పించాలని కోరుతూ ఆర్డీఓకు వినతిపత్రం అందించారు.

సోమందేపల్లి : సోమందేపల్లిలోని ప్రైవేట్ విద్యాసంస్థలన్నీ బంద్ పాటించాయి. గురువారం వారు ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. అనంతరం ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయరామప్ప, ఎంఈఓ ఆంజనేయులునాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, అనీల్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై నిఘా ఉంచండి : ఎక్సైజ్ డీసీ

పెనుకొండ : ప్రభుత్వం బెల్ట్‌షాపుల నిర్వహణను నిషేధించిందని, గ్రామాల్లో ఎక్కడా బెల్ట్‌షాపులు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ అనసూయాదేవి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో పెనుకొండ జిల్లా ఎక్సైజ్ పరిధిలోని 34 మండలాలకు సంబంధించిన సీఐలు, ఎస్‌ఐలతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. బెల్ట్‌షాపులు నిర్వహించకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, బెల్ట్‌షాపు నిర్వహిస్తూ పట్టుబడ్డ వారిపై క్రిమినల్ కేసులు బనాయించాలని అన్నారు. బెల్ట్‌షాపు నిర్మూలనకు ప్రతి మండలంలో కమిటీలు ఏర్పాటుచేసి ఇన్‌చార్జ్‌లను నియమించి షాపులు నిర్వహించకుండా పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఈఎస్ అనీల్‌కుమార్, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబ సభ్యులకు పరామర్శ

ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా కళ్యాణదుర్గంలో పనిచేస్తున్న పెనుకొండవాసి ఆంజనేయులు అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను గురువారం డీసీ అనసూయాదేవి పరామర్శించి సానుభూతి తెలిపారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

సోమందేపల్లి : స్థానిక సప్తగిరి కాలనీకి చెందిన నరహరి (4) అనే బాలుడు గురువారం ఉదయం తప్పిపోయాడు. వైజంక్షన్ వద్ద ఉండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్‌ఐ బాలుడిని గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వివరాలేమి చెప్పలేపోవడంతో సిబ్బందిని సోమందేపల్లి కాలనీల్లో వెళ్లి విచారించారు. అప్పటికే బాలుడు కనిపించలేదని తల్లిదండ్రులు స్టేషన్‌కు వచ్చారు. స్టేషన్‌లోనే బాలుడు ఉండటంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమక్షంలో పోలీసులు ఆ బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.


బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

రైతులు, చేనేతలపై ప్రభుత్వం చిన్నచూపు

సోమందేపల్లి : రైతులు, చేనేత కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని పలు ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం సోమందేపల్లిలో స్థానిక రైతులు, చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజినేయులు, సీపీఎం డివిజన్ కార్యదర్శి హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుంగోడులో రైతులకు వెంటనే భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో ఇటీవల పట్టుగాయిటీ పొందుతున్న వందలాది మంది కార్మికులను జాబితా నుంచి తొలగించారని తిరిగి వారి పేర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘాల నాయకులు రవీంద్ర, బాలరాజు, హనుమయ్య, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రుణ యూనిట్లు మంజూరు

గోరంట్ల రూరల్: వివిధ కార్పొరేషన్ల ద్వారా గోరంట్ల మండలానికి 2017-18 సంవత్సరానికి గాను 226రుణ యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీఓ జాన్ తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 51, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 18, బీసీ కార్పొరేషన్ ద్వారా 70, మైనార్టీ 27, కాపు కార్పొరేషన్ ద్వారా 60 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. మండలంలోని గోరంట్ల ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్, ఏపీజీవీతో పాటు పాలసముద్రం సిండికేట్‌బ్యాంక్, బూదిలి, గౌనివారిపల్లి, వానవోలు, పెడబల్లి, గ్రామీణ బ్యాంక్‌లో రుణ సదుపాయం కల్పిస్తారన్నారు. ఈనెల 29న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఐఐటీకి 'ప్రగతి గ్లోబల్‌జెన్' విద్యార్థుల ఎంపిక

పెనుకొండ : పెనుకొండ ప్రగతి గ్లోబల్ జెన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్నిగ్ధ, పవన్‌కుమార్‌లను ఐఐటీకి సీట్లు సాధించినట్లు కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శ్రీనివాసులు, అధ్యాపకులు అభినందిస్తూ భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు.


స్నిగ్ధ, పవన్‌కుమార్

ఆంధ్రజ్యోతి
పుట్టపర్తి
శుక్రవారం 25, ఆగస్టు 2017

రెడ్డిపల్లిలో వాహనాల తనిఖీ

నల్లమాడ : మండలంలోని రెడ్డిపల్లిలో ఎస్‌ఐ గోపీ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో యజమానులు, డ్రైవర్లు వాహనాలకు ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామని డ్రైవర్లకు హెచ్చరించారు. అధిక లోడుతో వెళ్తున్న నాలుగు ఆటోలను సీజ్ చేసి కదిరి ఆర్టీఓ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ గోపీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తచెరువులో సత్యసాయి పల్లకీసేవ

కొత్తచెరువు : మండల కేంద్రంలో భగవాన్ సత్యసాయిబాబా పల్లకీసేవను గురువారం చేపట్టారు. పలువురు భక్తులు సత్యసాయి చిత్రపటాన్ని పల్లకీలో అలంకరించి రాత్రి ఊరేగించారు. జగన్నాథయాత్ర పేరిట సత్యసాయిబాబా చిత్రపటాన్ని కొత్తచెరువు వీధుల్లో ఊరేగించారు. సత్యసాయి భక్తులు, భజనమండలి సభ్యులు ఊరేగింపు చేపట్టారు.

కుసుమవారిపల్లిలో ఉచిత వైద్య శిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

ఓబుళదేవరచెరువు : మండలంలోని కుసుమవారిపల్లిలో గురువారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో జ్వరాలు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యగా ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ వైద్యశిబిరానికి 22 మంది హాజరు కాగా.. వారిలో ఐదుగురికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరిసర ప్రాంతాలు , వ్యక్తిగత సుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ దేవలానాయక్, సూర్యనారాయణరెడ్డి, అబ్దుల్‌రసూల్, పార్వతమ్మ, కోమల, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల గేట్‌మీట్


నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

పుట్టపర్తి : ఆర్టీసీ కార్మిక సమస్యలను పరిష్కరించడంలో డిపో మేనేజర్ విఫలమయ్యారంటూ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక బస్‌డిపో వద్ద ఈయూ ఆధ్వర్యంలో కార్మికులు గేట్‌మీట్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపో నాయకులు మాట్లాడుతూ... రంజిత్‌నాయక్‌పై ఉన్న అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చార్ట్ ఏర్పాటులో ఈయూని విస్మరించారని, దీనివల్ల కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మోహన్, ముత్యాలు, కేశప్ప, శివ, నాగిరెడ్డి, ధనుంజయ, మునిస్వామి, ఆదినారాయణ, నజీర్, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

రహదారి అభివృద్ధి కోసం వినతి


ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న యువకులు

కొత్తచెరువు : స్థానిక బీసీ కాలనీ రహదారులు అధ్వానంగా ఉన్నాయని, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కాలనీకి చెందిన పలువురు యువకులు ఎంపీడీఓ రఘునాథగుప్తాను విజ్ఞప్తి చేశారు. ఆంజనేయస్వామి ఆలయం, పాఠశాల సమీపంలో గల రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, చిన్నపాటి వర్షం వచ్చినా చిత్తడిగా మారి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ఎగుడుదిగుడుగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయడంతో పాటు డ్రైనేజీని శుభ్రం చేయించాలని అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు వినతిపత్రంలో కోరారు.

గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


క్రీడాదుస్తులను పంపిణీ చేస్తున్న సోలంకి ట్రస్ట్ అధినేత

బుక్కపట్నం : గ్రామీణ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాలని సోలంకి వేమనారాయణ ట్రస్ట్ అధినేత వేమనారాయణ తెలిపారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు క్రీడాదుస్తులను ఆయన గురువారం పంపిణీ చేశారు. అదేవిధంగా మదర్‌థెరిస్సా బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు రక్తపరీక్షలు నిర్వహించి నమూనా నిర్ధారణ కార్డులు పంపిణీ చేశారు. పాఠశాలకు బొగ్గ శ్రీనివాసులు ఆర్‌ఓ వాటర్‌మిషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యార్థినులు సేవాదృక్పథంతో మెలగాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఓ నాగరత్న, బ్లడ్ సంస్థ సభ్యులు గణేశ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు



పుట్టపర్తిలో విక్రయానికి ఉంచిన ఉత్సవ విగ్రహాలు, ఓడీసీ మండలం నారప్పగారిపల్లిలో గణనాథుని విగ్రహం

పుట్టపర్తి : వినాయకచవితి సందర్భంగా ఉత్సవ విగ్రహాల ఏర్పాట్లకు ఉత్సవ సమితులు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. శుక్రవారం భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. చిత్రావతిరోడ్డు, సమాధి రోడ్డు, స్టేట్‌బ్యాంకు రోడ్డు, శివాలయం వీధి, గోవిందపేట, గోకులం ప్రాంతాల్లో ఇప్పటికే భారీ విగ్రహాలను తెచ్చి ఉంచారు. విగ్రహాలతో పాటు ప్రత్యేక అలంకరణలు చేశారు. శుక్రవారం ఉదయం వేదబ్రాహ్మణుల ఆధ్వర్యంలో పూజలు చేయించి విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా, పాదచారులకు ఇబ్బంది లేకుండా వేదికలను ఏర్పాటు చేసుకోవాలని అర్బన్ సీఐ సూచించారు.

పుట్టపర్తిరూరల్ : మండలంలోని గ్రామాల్లో వినాయక చవితిని ఘనంగా నిర్వహించడానికి ప్రజలు ఏర్పాటు చేసుకున్నారు. పలువురు పెద్దలు భారీభారీ విగ్రహాలను కొనడానికి పోటీ పడ్డారు. అయితే చిన్నారులు మాత్రం మట్టి విగ్రహాలను కొనుగోలుపై శ్రద్ధ చూపారు.


పుట్టపర్తిలో మట్టి విగ్రహాలు కొంటున్న చిన్నారులు

బుక్కపట్నం : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వినాయకచవితి సందర్భంగా వాడవాడలా వినాయకుడి విగ్రహాలను శుక్రవారం ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోని శివాలయం, బైపాస్‌రోడ్డు, న్యూక్వార్టర్స్ కాలనీల్లో వినాయకుడి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. మంటపాలను రంగురంగుల కాగితాలు, విద్యుద్దీపాలతో అలంకరించారు.

ఓబుళదేవరచెరువు : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గణనాథులు కొలువుదీరారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్, నారప్పగారిపల్లి తదితర గ్రామాల్లో గణనాథులు కొలువుతీరాయి. ఈ సందర్భంగా నారప్పగారిపల్లిలో గణనాథులకు పురోహితులు మురళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నాగిరెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఓబులేసు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతుల పడిగాపులు



ఓబుళదేవరచెరువు : రాష్ట్ర ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో అందిస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రెండవ రోజు గురువారం రైతులు వ్యవసాయ కార్యాలయం వద్ద బారులు తీరారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సర్వర్ పనిచేసినప్పటికీ మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు సర్వర్ మొరాయించింది. దీంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. రెండవ రోజు 63 మంది రైతులు 13.3 క్వింటాళ్ళ ఉలవలు, 17 మంది రైతులకు 3.56 క్వింటాళ్ళ అలచంద, నలుగురు రైతులకు 0.68 క్వింటాళ్ళ పెసర పంపిణీ చేసినట్లు ఏఈఓ రాఘవేంద్రనాయక్, ఎంపీఈఓ సుధాకర్‌నాయక్ తెలిపారు.

పేద కుటుంబాలకు సరుకుల పంపిణీ

కొత్తచెరువు : మండలంలోని 25 నిరుపేద కుటుంబాలకు పూర్వ విద్యార్థులు నిత్యావసర వస్తువులను గురువారం పంపిణీ చేశారు. 1994-95 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు గత ఏడాది అక్టోబర్‌లో సమ్మేళనం నిర్వహించారు. సమాజానికి ఉపయోగపడేలా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో హెడ్‌మాస్టర్ శివయ్యచౌదరి అధ్యక్షతన మండలంలోని దివ్యాంగ, నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. 25 కిలోల బియ్యంతో పాటు కంది, గోధుమపిండి, బెల్లం తదితర ఎనిమిది రకాల వస్తువులను అందించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణయ్య, పూర్వ విద్యార్థులు పీవీఎస్.నాగేంద్ర, పీవీ.సుధీర్, లక్ష్మీనారాయణ, ఎల్‌వీసీ శ్రీనివాసులు, లక్ష్మీనరసింహయ్య, శ్రీధర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న పూర్వవిద్యార్థులు

పులగంపల్లిలో రెవెన్యూ గ్రామ సభ

నల్లమాడ : మండలంలోని పులగంపల్లి పంచాయతీ కార్యాలయంలో గురువారం రెవెన్యూ గ్రామ సభను తహసీల్దార్ అబ్దుల్‌హమీద్ నిర్వహించారు. పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్, అసైన్డ్ భూముల పట్టాలు తదితర సమస్యలపై రైతులు అధికారులకు వివరించారు. రైతులు చేసుకున్న దరఖాస్తులను అధికారులు పరిశీలించి పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ హమీద్, ఆర్‌ఐలు నాగరాజు, శ్రీధర్, వీఆర్‌ఓలు సోమశేఖర్‌రెడ్డి, ముబారక్, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

29న సర్వసభ్య సమావేశం

కొత్తచెరువు : మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఘునాథగుప్తా తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, మండలస్థాయి అధికారులందరూ తప్పక హాజరుకావాలన్నారు.

పశుగ్రాస క్షేత్రాల పరిశీలన

రామగిరి: మండలంలో ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ క్షేత్రాలను పశువైద్యశాఖ జేడీ సన్యాసిరావు గురువారం పరిశీలించారు. పెనుబోలులో ముగ్గురు రైతులు 5 ఎకరాల్లో పశుగ్రాస పెంపకానికి సిద్ధంగా ఉండటంతో వారికి ప్రభుత్వ ఉత్తర్వులను అందజేశారు. వీటికి జియోట్యాగింగ్ చేశారు. అనంతరం ముత్యాలంపల్లిలో బుధవారం పంపిణీ చేసిన సూడి గేదెలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రామగిరి పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. పశుగ్రాస కొరత తీర్చేందుకు పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

వినాయక చవితికి ముస్తాబైన పల్లెలు

రాప్తాడు: వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. విగ్రహాల ఏర్పాటుకు వేదికలు ముస్తాబు చేశారు. చిన్నారులు, యువతీ, యువకులు పండుగ పనుల్లో నిమగ్నమయ్యారు. మామిడి ఆకుల తోరణాలు, టెంకాయ పట్టలు కట్టడాలు, పుష్పాలతో ప్రత్యేకంగా వేదికలను అందంగా అలంకరించారు. శుక్రవారం ఉదయం వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించి పూజలు చేయనున్నారు.


సీకేపల్లిలో మంటపాన్ని ఏర్పాటు చేస్తున్న యువకులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలం పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి పండుగ సందడి నెలకొంది. యువతీ యువకులు గణపయ్య విగ్రహ ప్రతిష్ఠ పనుల్లో నిమగ్నమై కనిపించారు. మరికొందరు పూజా సామగ్రి, పండుగ సరుకుల కొనుగోలులో బిజీ అయ్యారు.

ఆత్మకూరు: స్థానికంగా వినాయకచవితికి మట్టి వినాయకులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రామయ్య తెలిపారు. వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక పాఠశాలలో మట్టి వినాయకులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కనగానపల్లి: వినాయకచవితికి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో మంటపాలు సిద్ధమయ్యాయి. పోలీసుల అనుమతి ఉన్న గ్రామాల్లో మాత్రమే ఈ ఏడాది ఉత్సవ మంటపాలు ఏర్పాటయ్యాయి. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రామారావు పేర్కొన్నారు. నిమజ్జనంలో పిల్లలు, వృద్ధులు పాల్గొనరాదన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాల ప్రతిష్ఠకు ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. శుక్రవారం ఉదయాన్నే మంటపాల్లో ప్రతిమలు ఏర్పాటు చేసి విశేష పూజలు చేయనున్నారు. పలు గ్రామాల్లో యువకులు, ఉత్సవకమిటీలు గురువారం మంటపాల ఏర్పాటులో బిజీబిజీగా గడిపాయి. ధర్మవరం, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి ప్రతిమలను తీసుకొచ్చారు.

హంద్రీనీవా నీటితో చెరువులు నింపాలి : సీపీఐ

రాప్తాడు: హంద్రీనీవా కాలువ ద్వారా హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను నీటితో నింపాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లికార్జున కోరారు. గురువారం స్థానిక ఆర్డీటీ పాఠశాలలో నియోజకవర్గ సీపీఐ నాయకులతో సమావేశం నిర్వహించారు. వర్షాలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేసి హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రాంతాల చెరువులకు 12 టీఎంసీల నీటిని అధికారికంగా కేటాయించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వేమయాదవ్, రామకృష్ణ, రమేష్, సుధాకర్, నాగరాజు, వన్నారెడ్డి, గోవిందు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు

కనగానపల్లి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో అందజేస్తున్న రుణాల కోసం గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, బ్యాంకర్లు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఈఓఆర్డీ మమతాదేవి, సూపరింటెండెంట్ నాగేంద్ర పర్యవేక్షించారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం గురువారం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్ల ద్వారా రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో కిటకిటలాడింది.. మండలంలోని 25 గ్రామ పంచాయితీలకుగానూ 16 పంచాయితీలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ ఓబుళమ్మ, ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ, సూపరింటెండెంట్ రత్నబాయి, ఉషా అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలించారు.

రాష్ట్రస్థాయి ఓబీసీ సదస్సు పోస్టర్ల విడుదల

అనంతపురం కలెక్టరేట్ : విజయవాడలో ఈనెల 28వతేదీ జరిగే రాష్ట్రస్థాయి ఓబీసీ సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. గురువారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అంకాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, శ్యాంసుందర్, వెంకటేశ్వరరావు, దాసరి రామ్మూర్తి, ఓబులేసు, మహేంద్ర పాల్గొన్నారు.

డీఎస్ఓ కార్యాలయం అటెండర్ మృతికి సంతాపం

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా పౌరసరఫరాల శాఖ (డీఎస్ఓ) కార్యాలయం అటెండర్ శివానంద (48) అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందాడు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు జయరామప్ప, నీలకంఠారెడ్డి, కలెక్టరేట్ విభాగం నాయకులు నాగభూషణం, కిరణ్, సొసైటీ నాయకులు రామాంజినేయులు హమాలీ కాలనీలోని అటెండర్ నివాసానికి వెళ్లి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

అనాథ మృతదేహాలకు సంజీవిని అంత్యక్రియలు

అనంతపురం కలెక్టరేట్ : సంజీవిని హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో గురువారం రెండు అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. టీచర్స్ కాలనీ సమీపంలో రైల్వే లైన్‌పై ఈనెల 21వతేదీన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. అదే విధంగా రెండు రోజుల క్రితం రాజీవ్ కాలనీ సమీపంలోని రైల్వే లైన్‌పై మరో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఆయా ప్రాంతాల్లోని స్థానికుల సమాచారం మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. మృతి చెందిన బంధువుల ఆచూకీ లభించలేదు. దీంతో ఇద్దరు మృతదేహాలకు సంస్థ వ్యవస్థాపకులు రమణారెడ్డి, కమిటీ సభ్యులు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

వైద్యాధికారులపై డీఎంఈ ఆగ్రహం

అనంతపురం వైద్యం : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 99 మంది జూనియర్ వైద్యులకు స్టైపండ్ అందక నిరసనకు దిగడం పట్ల డీఎంఈ గురువారం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సమస్యను పరిష్కరించే దిశగా దృష్టిసారించపోవడం సరైంది కాదని సంబంధిత సూపరింటెండెంట్‌ను ఫోన్‌లో డీఎంఈ హెచ్చరించినట్టు సమాచారం. ఈనెల 22 నుంచి విధులు బహిష్కరించి వారు సమ్మె బాట పట్టారు. దీంతో రోగులకు అందించే సేవల్లో తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్టైఫండ్ కోసం వినతిపత్రం అందజేసి వారంరోజులైన చెల్లించకపోతే ఎలా అన్ని డీఎంఈ ప్రశ్నించినట్లు తెలిసింది. పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని మాటుగా హెచ్చరించినట్లు ఆశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి


మాట్లాడుతున్న సాకే నరేష్

అనంతపురం జిల్లా పరిషత్తు : చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి(బీసీఆర్‌పీఎస్)రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ డిమాండ్ చేశారు. గురువారం సమితి కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రిత్వశాఖ, ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, క్రిమీలేయర్ ఎత్తివేత తదితరవాటిపై రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీ యాక్ట్ తీసుకురావాలని కోరారు.

27న రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం

అనంతపురం జిల్లా పరిషత్తు : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27వతేదీ గుంటూరులో రాష్ట్ర సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్ తెలిపారు. గురువారం సంఘం కార్యాలయంలో బీసీల సమావేశం నిర్వహించారు. బీసీల అభివృద్ధిజీఈపై రాష్ట్రంలోని అన్ని పార్టీల మెతకవైఖరిపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఎల్ఈడీ లైట్ల ప్రారంభం

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నాయక్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఎల్ఈడీ లైట్లను ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, ఈరన్న, మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రాయల్‌మురళీ, ఆదినారాయణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

ఆత్మకూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాల్లో గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని ఎంఈఓ నరసింహారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తోపుదుర్తి గ్రామంలో గురువారం ఎంఈఓ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. బోధన ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

అనారోగ్యంతో విద్యార్థి మృతి

కనగానపల్లి: మండలంలోని ముక్తాపురం గ్రామానికి చెందిన అకే జయప్ప, భాగ్యమ్మ దంపతుల ఏకైక కుమార్తె నాగమణి(15) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విద్యార్థిని మామిళ్లపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

రామగిరి: మండలంలోని కొండాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులు బండి రాణి, కొండన్నలను గురువారం ఘనంగా సన్మానించారు. హెచ్ఎం రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సుధాకర్, షెహనాజ్, మమత పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

గంగలకుంట (రాప్తాడు): రైతు సేవలో రెవెన్యూ గ్రామ సభల్లో భూసమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. గురువారం గంగలకుంటలో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ బోగన్నగౌడ్, వీఆర్ఓ సుధాకర్ పాల్గొన్నారు.

బోధనేతర ఉద్యోగుల ఎన్నికలు

ఎస్కేయూ : బోధనేతర ఉద్యోగుల ఎన్నికల నగారా మోగింది. ఉద్యోగులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఎస్కేయూ ఎలక్షన్లు సందడి నెలకొంది. అభ్యర్థులు బైక్‌లతో ర్యాలీగా వెళ్లి నాన్ టీచింగ్ భవనంలో నామినేషన్ దాఖలు చేసి ప్రచారం నిర్వహించారు. 26న దరఖాస్తులు పరిశీలిస్తారు.

కరస్పాండెంట్‌పై దాడి అమానుషం

నార్పల: కర్నూల్‌లో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌పై విద్యార్థి సంఘాలు దాడిచేయడం అమానుషం అని ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు వాల్మీకి శ్రీనివాసులు, మెరుగు సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం కరస్పాండెంట్‌పై దాడిని నిరసిస్తూ ప్రైవేట్ పాఠశాలలు బంద్‌చేసి నార్పల డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏఎస్‌ఐ రామచంద్రారెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఏదైనా పాఠశాలలో సమస్యలుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు చిలమకూరి సుధాకర్, ఆకుల శివ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

శింగనమల: మరుగుదొడ్ల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీఓ ఆర్ జయరాములు హెచ్చరించారు. శుక్రవారం పెరవలి, సోదనపల్లి, నాయనవారిపల్లి గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రఫి, ఐకేపీ నీలామణి పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలో గురువారం వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించినట్లు ఈఓఆర్‌డీ శివాజీరెడ్డి తెలిపారు. వెన్నపూసపల్లి, గడ్డంవారిపల్లి గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించామన్నారు. నిర్మాణాలు జరుగుతున్న వాటిని వెంటనే పూర్తిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ సెక్రెటరీలు, ఫీల్డుఅసిస్టెంట్లు పాల్గొన్నారు.

భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



లబ్ధిదారులతో మాట్లాడుతున్న జేసీ రమామణి

పుట్లూరు : మండలంలోని శనిగలగూడూరు రెవెన్యూ గ్రామంలో భూమి కొనుగోలు పథకం కింద ఎంపికైన భూములను గురువారం జాయింట్ కలెక్టర్ రమామణి పరిశీలించారు. భూములు ఇచ్చిన రైతులతో ఆమె మాట్లాడారు. తమ భూములు చాలా సారవంతమైనవని, ఎకరాకు రూ.3లక్షలు కేటాయించాలని కోరగా, అలాంటిదేమీ లేదు, ప్రభుత్వపరంగా రూ.2లక్షలే ఇస్తున్నామని తెలిపారు. అనంతరం పథకంలోని లబ్ధిదారులతో మాట్లాడారు. భూములను సాగుచేసుకుంటూ ఆర్థికపరంగా ఎదగాలన్నారు. అనంతరం మండలకేంద్రంలోని కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో మలోలా, తహసీల్దార్ పుల్లన్న, ఆర్‌ఐ విజిత, సర్వేయర్ చంద్రశేఖర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

చిన్నజలాలపురం (శింగనమల): వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాన ఉండాలని వైద్య సిబ్బంది అన్నారు. గురువారం మండలంలోని చిన్నజలాలపురం గ్రామంలో వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. సిబ్బంది గ్రామాల్లోని తొట్టెల్లో నీటిని పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

భూసమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

కల్లుమడి (శింగనమల): గ్రామాల్లో రైతులు దీర్ఘకాలిక భూసమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ జీ నాగేంద్ర తెలిపారు. గురువారం మండలంలోని కల్లుమడి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులందరూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శివారెడ్డి, దేవపుత్ర, వీఆర్‌ఓ దాదాపీర్ పాల్గొన్నారు.

గార్లదిన్నెలో : రైతు సమస్యలను పరిష్కరించేందకు ప్రభుత్వం చేపట్టిన రైతు సేవలో రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని జంబులదిన్నె, ఓబుళాపురం గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కిరణ్మయి పాల్గొన్నారు.

పుట్లూరులో : మండలంలోని చాలవేముల గ్రామంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూములకు సంబంధించిన పలు సమస్యలపై రైతులు అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ నాగేంద్రప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆరు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. కల్లూరు, గొడ్డుమర్రి గ్రామాల్లో సదస్సులు నిర్వహించామన్నారు. కల్లూరులో అడంగళ్ మార్పు కోసం 4, గొడ్డుమర్రిలో 2 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వీఆర్వో మన్మథరెడ్డి పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ ఆత్మహత్యాయత్నం

గార్లదిన్నె: మండల పరిధిలోని సిరివరం గ్రామంలో ఆటో డ్రైవర్ నల్లప్ప గురువారం రాత్రి ఆత్మహత్యకు యత్నించినట్లు 108 సిబ్బంది తెలిపారు. సిరివరం గ్రామానికి చెందిన నల్లప్ప, సూలోచన దంపతులు. నల్లప్ప ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు అతనిని 108లో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.







కొలువుదీరిన రైతు వినాయకుడు, బుక్కరాయసముద్రం, యల్లనూరులో వినాయక విగ్రహాలను తరలిస్తున్న యువకులు

వినాయక చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం

బుక్కరాయసముద్రం : మండలంలో వినాయక చవితి వేడుకలకు ఉత్సవ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. గ్రామ గ్రామాన వినాయకలను కొలువు తీర్చారు. ఇప్పటికే చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా కలిసి కట్టుగా వినాయక విగ్రహాలను కుర్చోబెట్టి ప్రత్యేక పూజలకు సిద్ధం చేశారు. మండపాలకు విద్యుత్ దీపాలు, ప్రత్యేక ఆలంకరణలు, సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 230 విగ్రహాలకుపైగా కొలువు కానున్నట్లు పోలీసులు తెలిపారు. వీటితో పాటు వినాయక నిమజ్జనం శింగనమల చెరువులో ఆదివారం చేయాలని ఎస్‌ఐ సుధాకర్ యాదవ్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఐదో రోజు విగ్రహాలను నిమజ్జనం చేయకూడదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గార్లదిన్నెలో : వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక విగ్రహాల ఏర్పాటులో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ హెచ్చరించారు. గురువారం పలు గ్రామాల ప్రజలతో ఎస్‌ఐ మాట్లాడారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నార్పలలో : వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు ప్రత్యేకంగా మందిరాలు నెలకొల్పారు. ఆయా గ్రామాల్లో, కాలనీల్లో వినాయక విగ్రహాలను తీసుకువచ్చి విద్యుత్ దీపాలు, రంగురంగుల పేపర్లతో ప్రత్యేకంగా అలంకరించారు. మండల వ్యాప్తంగా 43 విగ్రహాలకు అనుమతులు ఇచ్చినట్లు ఏఎస్‌ఐ రామచంద్రారెడ్డి తెలిపారు.

శింగనమలలో : వినాయక చవితి సందుగ సందర్భంగా మండలంలో గ్రామగ్రామాన వినాయక మండపాలు ముస్తాబయ్యాయి. అన్ని గ్రామాల్లో రంగురంగులతో వినాయకులను సిద్ధం చేశారు. గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటుచేయడానికి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్‌ఐ హమీద్‌ఖాన్ సూచించారు.

యల్లనూరు : వినాయకచవితిని పురస్కరించుకొని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు గురువారం సన్నాహాలు చేశారు. విగ్రహాలు ఏర్పాటుచేసే చోట ప్రత్యేక మంటపాలు ఏర్పాటుచేసి అలంకరణలతో సిద్ధంగా ఉంచారు. విగ్రహాలను కూడా కొనుగోలు చేసి తీసుకొచ్చి మంటపాల్లో ఉంచారు. శుక్రవారం ఉదయం స్వామివారి పూజా కార్యక్రమాలు మొదలవుతాయని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

నార్పల: మండలంలోని బీ పప్పూరు ప్రభుత్వ పాఠశాలలో గురువారం టీఎన్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. దాతలు మల్లికార్జున రెడ్డి, అశోక్ మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం తమవంతు సహాయ సహాకారాలు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి : సీపీఐ

బుక్కరాయసముద్రం : వరుస కరువులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ విమర్శించారు. వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టకపోతే రైతులు పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద సీపీఎం అధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని జీపుజాతా చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాంభూపాల్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అదుకోవడంలో విఫలమైందన్నారు. వరుస కరువులతో పంటల పండక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. వెంటనే రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు కరువు పింఛన్ రూ.5వేలు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం కరువు ఉంటే బ్యాంక్‌లలో బంగారు వేలాలు నిలిపి వేయాలన్నారు. వీటితో పాటు మండల పరిధిలోని రేగడి కొత్తూరు గ్రామంలో నష్టపోయిన మొక్కజొన్న రైతులుకు ప్రభుత్వం వెంటనే పరిహారం ఇవ్వాలన్నారు. ఈ ఏడాది వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. వెంటనే ప్రత్యామ్నయ పంటలు సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.పది వేలు రైతుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి బాలరంగయ్య, మండల సీపీఎం కార్యదర్శి కుళ్లాయప్ప, రైతు సంఘం నేతలు శ్రీనివాసులు, సీపీఎం నేతలు అక్బర్, పుల్లయ్య పాల్గొన్నారు.

నార్పలలో : మండల కేంద్రంలో గురువారం సీపీఎం డివిజన్ కార్యదర్శి బాలరంగయ్య ఆధ్వర్యంలో జీపుజాతాను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతుల రుణాలను మాఫీ చేసి నెలకు రూ.5వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. పంటల బీమా, పంటనష్టపరిహారం, వేరుశనగ పంటను ఫసల్‌బీమాలో చేర్చాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ప్రభుదాస్, అక్బర్, శ్రీనివాసులు, పుల్లయ్య, ప్రభాకర్, బొట్టునల్లప్ప, రాజు పాల్గొన్నారు.



జీపుజాతాను ప్రారంభిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

నిరుద్యోగలకు ఉచిత శిక్షణ

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని రోటరీపురం గ్రామంలో సత్యసాయి మేడ శకుంతలమ్మ సదన్, అభయ ఫౌండేషన్ అధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా ఉపాధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యసాయి సంస్థప్రతినిధి హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో నిరోద్యగ యువతీయువకులకు పలు రంగాల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. వీటితో పాటు మహిళలకు కుట్టుశిక్షణ, పురుషులకు 30 రోజుల పాటు డ్రైవింగ్‌లో శిక్షణ ఉంటుందన్నారు. వీటితో పాటు సెప్టెంబర్ 3న రోటరీపురం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశామన్నారు. నేత్రాలు, ఎముకల, దంత సమస్యలున్న వారు శిబిరంలో పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ షీలావతి పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతుల పాట్లు



విత్తనాల కోసం క్యూలో ఉన్న రైతులు

గార్లదిన్నె: ప్రభుత్వం రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలు అందజేస్తోంది. వాటిని తీసుకునేందుకు రైతులు పలు ఇబ్బందులు పడుతున్నారు. విత్తనాలు నాలుగు రోజుల నుంచి వ్యవసాయ కార్యాలయంలో ఇస్తున్నారు. సర్వర్ సమస్య ఉండడంతో రైతులకు తిప్పలు తప్పడంలేదు. విత్తనాలు తీసుకునేందుకు మండలంలోని పలుగ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సర్వర్ సమస్య ఉండడంతో రైతులు టోకన్ల కోసం క్యూలో బారులు తీరిరారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ చర్యలు తీసుకున్నారు.

శింగనమలలో : వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ మూడవ రోజు కొనసాగింది. మండలంలోని జూలాకాలువ, రాచేపల్లి, చక్రరాయపేట, పెరవలి గ్రామాలకు చెందిన అన్నదాతలకు ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులకు అందించారు. విత్తనాల కోసం రైతులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఏఓ సత్యనారాయణ, ఏఈఓ శైలజా, ఎంపీఈఓ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు రుణమేళా



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

పెద్దవడుగూరు : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిరుద్యోగ యువతీయువకులకు ఎంపీడీఓ వెంకటాచలపతి, ఈఓఆర్‌డీ అలివేలమ్మ ఆధ్వర్యంలో రుణమేళా నిర్వహించారు. ఎస్సీలకు 55, ఎస్టీలకు 2, బీసీలకు 70, కాపులకు 36, బీసీ ఫెడరేషన్‌కు 6, మైనార్టీలకు 9, వికలాంగులకు 1 యూనిట్ మంజూరయ్యాయన్నారు. మొత్తం 179 యూనిట్లకు 1300 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో అర్హులైనవారిని గుర్తించి ఆయా బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు మంజూరు చేస్తామన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ

యాడికి : మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులకు గురువారం ఎస్‌ఐ కత్తి శ్రీనివాసులు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వినాయకచవితి పండుగ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు తన వంతు సాయంగా కమ్యూనిటీ పోలీసు వ్యవస్థలో భాగంగా దత్తత తీసుకున్న పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశానన్నారు. ఇలాంటి సహకారం మున్ముందు కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషలాఫీసర్ నిర్మల, ఏఎస్‌ఐ మల్లికార్జున, లయన్స్‌క్లబ్ సభ్యులు రజాక్, లియోక్లబ్ సభ్యులు విశ్వనాథ్, పోలీసు సిబ్బంది కులశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బాషా పాల్గొన్నారు.

గేట్స్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జేఎన్‌టీయూ ప్రొఫెసర్

పెద్దవడుగూరు : మండలపరిధిలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్‌టీయూ మెకానికల్ విభాగాధిపతి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాటలతో అలరించారు. చివర్లో ముఖ్యఅతిథి దుర్గాప్రసాద్‌ను అధ్యాపక బృందం శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సుధీర్‌రెడ్డి, డైరెక్టర్ పద్మావతమ్మ, ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సతీష్ పాల్గొన్నారు.

నేడు నాటక ప్రదర్శన

తాడిపత్రిటౌన్ : స్థానిక నంద్యాల రోడ్డులోని ఆర్‌కే కాంప్లెక్స్ వద్ద శుక్రవారం వినాయకచవితి సందర్భంగా నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు పర్యవేక్షకులు కావలి పెద్దయ్య తెలిపారు. తిప్పారెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందన్నారు.

జాయింట్ కలెక్టర్ పర్యటన



అధికారులతో మాట్లాడుతున్న జేసీ రమామణి

తాడిపత్రిరూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ రమామణి పర్యటించినట్లు తహసీల్దార్ యల్లమ్మ తెలిపారు. మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో ఏపీఐఐసీ కంపెనీకి భూమి కేటాయించడం, అదే గ్రామంలో ఏపీ టూరిజంకు స్థలం కేటాయించడం, పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్‌లో పెట్రోలు పంప్ కేటాయించడం కోసం స్థలాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి పౌరుడు తప్పకుండా డీజీ లాకర్ ద్వారా వారికి చెందిన ధ్రువీకరణపత్రాలు పొందుపరుచుకోవడంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ భూములు తప్పక వెబ్‌ల్యాండ్‌లో చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మలోలా, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్‌ఐ మల్లేష్, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల్లో చైతన్యం రావాలి : తహసీల్దార్

యాడికి : మహిళల్లో చైతన్యం రావాలని, అప్పుడే వారి పిల్లలు, కుటుంబాలు బాగుపడతాయని తహసీల్దార్ కుమారస్వామి పేర్కొన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో పొదుపు సంఘాల లీడర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలే కుటుంబ గౌరవాన్ని కాపాడేవారన్నారు. వారికి సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం నుంచి మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకొని కుటుంబాన్ని ఉన్నత స్థానంలోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఆపద్బంధు పథకం గురించి, రైతు బలవన్మరణాలు చేసుకుంటే ప్రభుత్వం నుంచి చేకూరే లబ్ధి గురించి వివరించారు. చంద్రన్న బీమా ద్వారా కూడా కుటుంబంలోని వ్యక్తి చనిపోతే ప్రమాద మరణానికి రూ.2లక్షలు, సాధారణ మరణానికి రూ.30వేలు వస్తాయన్నారు. సమావేశంలో వెలుగు ఏపీఎం హేమలత, ఆర్‌ఐ వాసుదేవ రావు, పలువురు గ్రామైక్య సంఘాలు, పొదుపుసంఘాల లీడర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రదానం

పెద్దవడుగూరు : మండలంలోని కిష్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీలకు 12 జట్లు పాల్గొనగా మిడుతూరు జట్టు మొదటి స్థానం, కిష్టిపాడు రెండో స్థానంలో నిలిచాయి. వీరికి గ్రామసర్పంచ్ దస్తగిరి మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఖాశీంసాహెబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

తాడిపత్రిరూరల్ : మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో గురువారం రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేసినట్లు ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర తెలిపారు. 233మంది రైతులకు 21క్వింటాళ్ల జొన్నలు అందజేశామన్నారు. విత్తనం తీసుకున్న రైతులు విత్తనాన్ని తప్పకుండా విత్తుకుంటామని, దుర్వినియోగం చేసుకోమని ధ్రువీకరణపత్రాన్ని సమర్పించాలన్నారు. శనివారం మండలంలోని వంగనూరు, బొందలదిన్నె, కావేటిసముద్రం, సజ్జలదిన్నె రెవెన్యూ గ్రామాల్లోని రైతులకు విత్తన పంపిణీ చేస్తామన్నారు. పచ్చజొన్నలు, కొర్రలు, పెసలు, అలసందలు, ఉలవలు వందశాతం సబ్సిడీపై ఇస్తున్నామన్నారు.

యాడికిలో : మండలకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో గురువారం 20మంది రైతులకు వందశాతం సబ్సిడీతో ఉలవలు, అలసందలు పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారిణి లీనావసుంధర తెలిపారు. సకాలంలో వర్షాలు కురవక వేరుశనగ, పత్తి లాంటి పంటలు సాగు చేయలేకపోవడంతో ప్రత్యామ్నాయ పంటలైన ఉలవలు, అలసందలు రైతులు సాగుచేసుకునేందుకు వందశాతం సబ్సిడీతో అందచేస్తున్నట్లు తెలిపారు.





తాడిపత్రి, యాడికిలో విత్తనాలు తీసుకుంటున్న రైతులు

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-15, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడు కాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహాల్ : ఆనందో బ్రహ్మ (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: లై (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్షి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: అర్జున్‌రెడ్డి (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: వివేకం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం
(సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.150, స్కిన్‌లెస్ చికెన్ : 170, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 340 హెచ్‌పీ గ్యాస్ : 330

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

‘తాడిపత్రిలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు’



విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్‌ఛైర్మన్, నాయకులు

తాడిపత్రి : పట్టణ ప్రజలు గుండెల మీద చెయ్యేసుకొని ప్రశాంతంగా నిద్రపోతున్నారని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జిలాన్‌బాషా తెలిపారు. స్థానిక కార్యాలయంలో టీడీపీ నాయకులు జాకీర్, షెక్షావలి, కౌన్సిలర్లు వరదయ్య, చంద్రశేఖర్, రఘులతో కలిసి వైస్‌ఛైర్మన్ విలేకరులతో మాట్లాడారు. రాజకీయాలకతీతంగా తాడిపత్రిలో అందరూ ప్రశాంతంగా ఉన్నారన్నారు. కేవలం వైసీపీ నేతలు అశాంతిని సృష్టించేందుకు అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. వైసీపీ మద్దతుదారులు కూడా ఎలాంటి భయం లేకుండా జీవిస్తున్నారన్నారు. వైసీపీ నేతలు అధికారపార్టీ అరాచకాలను అడ్డుకొని కార్యకర్తలకు అన్నివిధాల అండగా ఉంటామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తాడిపత్రి ప్రాంతంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎవరైనా క్షమించవద్దని ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పోలీసులను ఆదేశిస్తున్నారన్నారు. దశాబ్ద కాలంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదన్నారు. కేవలం కొందరు స్వార్థప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

తాడిపత్రిటౌన్ : డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగులు ధర్మవరంలో చేపట్టిన నిరవధిక దీక్షలకు మద్దతుగా స్థానిక ఆర్టీసీ డిపో ముందు గురువారం ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. వారు తమ డిమాండ్లు వినిపించారు. ధర్మవరంలో ఎన్‌ఎంయూలకు అనుకూలంగా వేసిన కండక్టర్లు, డ్రైవర్ల చార్ట్‌ను రద్దుచేయాలన్నారు. కళ్యాణదుర్గం డిపో మేనేజర్ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు బ్రహ్మానందరెడ్డి, ఆదినారాయణరెడ్డి, బాషా, పుల్లయ్య, మహబూబ్‌బాషా, అల్లాబకాష్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై పోరాడుదాం

తాడిపత్రిరూరల్ : మండలంలోని రైతు, చేనేత, హమాలీ, కార్మికుల సమస్యలపై పోరాడుదామని సీపీఐ పట్టణ కార్యదర్శి నరసింహారెడ్డి తెలిపారు. గన్నెవారిపల్లికాలనీలోని నాయిబ్రాహ్మణ ఫంక్షన్ హాలులో గురువారం సీపీఐ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం సరైన సయమానికి వర్షాలు రాకపోవడంతో పంటలు వేసుకోలేదన్నారు. అలాగే ముఖ్యమంత్రి చెప్పినట్లు రుణమాఫీ ఇంతవరకు పూర్తిగా కాలేదని, వెంటనే మంజూరు చేయించాలన్నారు. చేనేత కార్మికులకు సబ్సిడీ పాసుపుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి, చేనేత కార్మిక సంఘం నాయకులు చౌడయ్య, హమాలీ నాయకులు గుండన్న, ఈరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ప్లేట్ల పంపిణీ

పెద్దపప్పూరు : మండలంలోని చాగల్లు యూపీ హైస్కూల్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు హరినాథరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ మాధవ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని పదిమందికి ఉద్యోగవకాశాలు కల్పించేస్థాయికి ఎదగాలన్నారు. పెద్దపెద్ద మహానుభావులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారేనని, వారిని ఆదర్శంగా తీసుకోలన్నారు. కార్యక్రమంలో దాత దామోదర్‌బాబు, లయన్స్‌క్లబ్ సభ్యులు మైనుద్దీన్, నాగేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, రాజానాయుడు, కిశోర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్‌లో : పట్టణంలోని గాజులకిష్టప్ప వీధిలో సత్యసాయి సేవాట్రస్టు కార్యాలయంలో గురువారం ట్రస్టు ఆధ్వర్యంలో మెకానికల్ కిట్లు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు రూరల్ ఒకేషనల్ ట్రైనింగ్ పేరిట 3 నెలల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మెకానిక్, మోటార్ రివైండింగ్, ఎలక్ట్రికల్ వైరింగ్ తదితరవాటిలో శిక్షణనిచ్చారు. వీరు శిక్షణ ముగించుకున్న సందర్భంగా పదిమందికి వృత్తివిద్యకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి జిల్లాధ్యక్షుడు రామాంజినప్ప, సభ్యులు శ్రీవాణి విద్యాసంస్థల అధినేత గంగాధర్, టంగుటూరు క్రిష్ణమోహన్, శ్రీనివాసులు, విజయభాస్కర్‌రెడ్డి, బాబా ఫకృద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పండగ రోజుల్లో ప్రతిరోజూ నీళ్లివ్వండి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

తాడిపత్రిటౌన్ : వినాయకచవితి పండుగ రోజుల్లో పట్టణ ప్రజలకు ప్రతిరోజు మంచినీటిని సరఫరా చేయాలని బీజేపీ నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణకు వినతిపత్రం ఇచ్చారు. అలాగే విగ్రహ మంటపాల సమీపంలో అపరిశుభ్రత లేకుండా చర్యలు చేపట్టాలని, ప్రతిరోజు ఉదయాన్నే చెత్తను సేకరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆంజనేయులు, నాగేంద్రబాబు, రామాంజనేయులు, జయచంద్ర, రిషికేశవ పాల్గొన్నారు.

క్రెడిట్ క్యాంపు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

పుట్లూరు : మండలంలోని గరుగుచింతలపల్లి గ్రామానికి సంబంధించి గురువారం వివిధ కార్పొరేషన్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, బీసీ, ఓసీ లబ్ధిదారులను ఇంటర్వ్యూలు చేశారు. గ్రామంలో మొత్తం 42మంది దరఖాస్తు చేసుకోగా 27 మంది హాజరైనట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్‌బాబు తెలిపారు.

శింగనమలలో : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు గ్రూపు రుణాల ఇంటర్వ్యూలు ముగిసినట్లు ఎంపీడీఓ ఆర్ జయరాములు తెలిపారు. శింగనమల సిండికేట్ బ్యాంకు, సలకం చెరువు, కల్లూరు స్టేట్‌బ్యాంకు, తరిమెల, గార్లదిన్నె అనంత ప్రగతి గ్రామీణ బ్యాంకు పరిధిలో రుణాలు తీసుకోవడానికి లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయగా, వారికి బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మినారాయణ, ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.







వినాయక ప్రతిమలను కొనుగోలు చేస్తున్న దృశ్యం, బండ్లపై పండ్లను విక్రయిస్తున్న వ్యాపారులు, వినాయక ప్రతిమలను తరలిస్తున్న నిర్వాహకులు

వినాయక చవితి సందడి

- కొలువుదీరిన బొజ్జగణపయ్యలు
- కొనుగోలుదారులతో మార్కెట్లు, రోడ్లు కిటకిట
- ఆకాశాన్నంటుతున్న విగ్రహాల ధరలు

తాడిపత్రిటౌన్ : పట్టణంలో వినాయకచవితి పండుగ సందడి మొదలైంది. పలు రహదారులు, వీధుల్లో వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. ఐదు రోజుల పాటు పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది అధికంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసినట్లు కనిపిస్తోంది. నూతన మార్కెట్, నంద్యాల రోడ్డు, కడప రోడ్డు, సీబీ రోడ్డు, పోలీస్‌స్టేషన్ సర్కిల్ తదితర చోట్ల వినాయక విగ్రహాలు, పూజాసామగ్రి దుకాణాలు, బండ్లు పెద్దఎత్తున వెలిశాయి. విగ్రహాలు కొనడానికి వచ్చినవారు, పూజాసామగ్రి కొనడానికి వచ్చినవారిలో ఈ ప్రాంతాలన్నీ జనాలతో కిటకిటలాడాయి. కొనుగోలు చేసిన విగ్రహాలను ట్రాక్టర్లలో ఆయా గ్రామాలకు తీసుకువెళుతున్నారు.

విగ్రహాల ధరలకు రెక్కలు : వినాయక విగ్రహాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గతంతో పోలిస్తే ఈసారి భారీగా ధరలు పెరిగాయి. విగ్రహాలు కొనుగోలు చేయడానికి వచ్చిన ప్రజలు ధరలను చూసి అవాక్కవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేస్తున్నారు. ఇళ్లలో ఏర్పాటుచేసుకునేందుకు చిన్న విగ్రహం తీసుకున్నా రూ.100 కంటే తక్కువ ధరకు రావడంలేదు. ఇక వీధుల్లో ఏర్పాటుచేసే పెద్ద విగ్రహాల సంగతి చెప్పక్కర్లేదు. వీటి ధరలు వేల రూపాయల్లో ఉంటున్నాయి.

ధరలు అధికంగా ఉన్నాయి : ఆదినారాయణ



వినాయక విగ్రహాలు ధరలు అత్యధికంగా ఉన్నాయి. ఇంట్లో ప్రతిష్ఠించడానికి విగ్రహం కొనేదుఉకు వచ్చాను. చిన్న విగ్రహం రూ.100కు పైనే చెబుతున్నారు. పూజలకు ఉపయోగించే గరిక, చెరుకుగడ, పూలు, పండ్ల ధరలు కూడా అధికంగా ఉన్నాయి. ఇవన్నీ కలిపి కొనాలంటే రూ.300-400 ఖర్చవుతోంది.

రెండింతల రేట్లు పెరిగాయి : ఓబులేసు



గతేడాది కంటే విగ్రహాల ధరలు రెండింతలు పెరిగాయి. ఏ చిన్న బొమ్మ కొనాలన్నా రూ.100 నుంచి మొదలుకొని ధరలు పలుకుతున్నాయి. దీంతో పాటు పూలు, పండ్లు, ఇతర వస్తువుల ధరలు కూడా అమాంతం పెంచేశారు. రూ.200లోపే కొనవచ్చు అనుకొని వచ్చాను. తీరాచేస్తే రూ.400 అయ్యింది.

ఎక్కువ ధర పెట్టి విగ్రహాలు కొన్నాం : జయచంద్ర



గతేడాది కంటే ఈసారి విగ్రహాల రేట్లు పెరిగాయి. తాము కూడా ఎక్కువ ధరలు పెట్టి ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకున్నాం. రవాణా చార్జీలకు కూడా అదనంగా ఖర్చుపెట్టాం. అందుకే విగ్రహాల ధరలు పెంచక తప్పలేదు. తక్కువ ధరకు అమ్మితే నష్టం వస్తుంది.

కావేరి మండల సమాఖ్య అధ్యక్షురాలిగా చెన్నమ్మ

యల్లనూరు : మండల కావేరి సమాఖ్య అధ్యక్షురాలిగా గడ్డంవారిపల్లికి చెందిన చెన్నమ్మ ఎన్నికైనట్లు ఏపీఎం సాంబశివుడు తెలిపారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. ఉపాధ్యక్షురాలిగా కోడిముర్తికి చెందిన భారతి, కార్యదర్శిగా యల్లనూరుకు చెందిన ఓబుళమ్మ, కోశాధికారిగా పాతపల్లికి చెందిన లక్ష్మీదేవి, ఉప కార్యదర్శిగా తిరుమలాపురంకు చెందిన జానకిలను ఎన్నుకున్నామన్నారు. వీరి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. మండల సమాఖ్య అభివృద్ధి చెందడానికి తమవంతు కృషిచేస్తామని సభ్యులు తెలిపారు.

శింగనమలలో : స్థానిక వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలిగా నాగులగుడ్డం తండాకు చెందిన నాగమ్మను ఎన్నుకున్నట్లు కో-ఆర్డినేటర్ నాగరాజు తెలిపారు. వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘాల సమావేశం నిర్వహించి నూతన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షురాలిగా నాగలక్ష్మి(మట్లగొంది), కార్యదర్శిగా వరలక్ష్మి(వెస్టు నరసాపురం), కోశాధికారిగా ధనలక్ష్మి(ఇరువెందుల), సహాయ కార్యదర్శిగా మల్లక్క(నాగులగుడ్డం) ఎంపిక చేశామన్నారు.

పశువులకు టీకాలు

పుట్లూరు : మండలంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారి శివసాగర్‌రెడ్డి తెలిపారు. 26 నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు టీకాలు వేస్తామన్నారు. వర్షాకాలం, చలికాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధి సోకడం వల్ల పశువులు ఆహారం తీసుకోలేక, నడవలేక అనారోగ్యానికి గురవుతాయన్నారు.

విధుల్లోకి చేరిన రెవెన్యూ అధికారులు

శింగనమల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యుటేషన్‌పై వెళ్లిన ముగ్గురు అధికారులు గురువారం తిరిగి విధులకు హాజరయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ రామాంజనేయులు, ఆర్ఐ మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ విధుల్లో చేరిన వారిలో ఉన్నారు.

కొలువుదీరిన గణనాథులు

పెద్దవడుగూరు : మండలంలోని గ్రామాల్లో శుక్రవారం వినాయకచవితి పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మంటపాల్లో ప్రతిమలు ఏర్పాటుచేశారు. మొత్తం మండలంలో 280 ఉత్సవ విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఎస్ఐ రమణారెడ్డి గ్రామాల్లో పర్యటించి వినాయకచవితి పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

యాడికిలో : మండలకేంద్రంలో, మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను కొలుదీర్చారు. ఆయా కాలనీలు, గ్రామాల్లో నిర్వాహకులు మంటపాలను ప్రత్యేకంగా అలంకరించి విగ్రహాలను ఏర్పాటుచేశారు. ప్రత్యేకపూజలు నిర్వహించారు. మూడురోజుల పాటు విశేష పూజలు నిర్వహించి శనివారం సాయంత్రం కోన చెరువులో నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





పెద్దవడుగూరులో ఏర్పాటు చేసిన వినాయకుడు, యాడికిలో పూజలు చేస్తున్న ప్రజలు

షిర్డీసాయి బాబాకు ప్రత్యేక పూజలు

వజ్రకరూరు: స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిరాట్టుకు క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, ఆకుపూజ, అర్చనలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం స్వామి వారికి పల్లకీసేవ, కాగడ హారతి, సంధ్యాహారతి, మహామంగళ హారతినిచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

పెండింగ్‌లో ఉపాధి బిల్లులు... ఆందోళనలో కూలీలు

కూడేరు: మండలంలోఉపాధి బిల్లులు రాక పనులు చేసిన కూలీలు లబోదిబోమంటున్నారు. గత రెండు నెలలుగా ఉపాధి హామీ కిందచేసిన పనులకు దాదాపు రూ. కోటికి పైగా పెండింగ్‌లో ఉంది. కూలీలకు అందాల్సిన బిల్లులు సకాలంలో రాకపోవడంతో కూలీల ఒత్తిడి తాళలేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మండలంలోని చోళసముద్రంలో రూ. 7,32,486, అరవకూరులో రూ.8,74,841, గొట్టుకూరు రూ.2,38,944, జల్లిపల్లి రూ.8,35,112, కళగళ్ళ రూ. 4,01705 లక్షలు, కమ్మూరు రూ.18,27,335, కొర్రకోడు రూ. 5,25,661, కూడేరు రూ. 23,52,967, మరుట్ల రూ.8,63,614, ముద్దలాపురం రూ.6,56,463, పి నారాయణపురం రూ. 4,28,954, తిమ్మాపురం రూ.2,81,667, ఉదిరిపికొండ రూ. 7,44,523, ఇప్పేరు రూ.11,61,113లు సొమ్ము కూలీలకు అందాల్సి ఉంది.ఒక్కొక్క కూలీ ఐదారు వారాలు పనులు చేసి బిల్లులు అందక ఇబ్బంది పడుతున్నాడు. ఉపాధి హామీ పథకం, వాటర్ షెడ్ పనుల్లో పారంఫాండ్స్, కొండల్లో కందకాలు తదితర పనులు చేసినా బిల్లులు ఇంకా అందలేదు. ఈ విషయం పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. అధికారుల స్పందించి కూలీలకు అందాల్సిన బిల్లులు వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సందడే సందడి

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు యువత ఉత్సాహం

పండగ నేపథ్యంలో కిక్కిరిసిన ప్రధాన కూడళ్లు



అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన విగ్రహాలు



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఉరవకొండ: మండల కేంద్రంలో గురువారం వినాయక చవితి సందడి నెలకొంది. టవర్ క్లాక్ కూడలి గ్రామీణులతో కిక్కిరిసింది. పండగ సామగ్రి కొనుగోలుకు ప్రజలు బారులు తీరారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ ఏడాది విగ్రహాల కొనుగోలు తగ్గిందని వ్యాపారులు తెలిపారు. వినాయక చవితికి ఉపయోగించే పూజా సామగ్రి ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ఉరవకొండలో గణేశుడిని కొలువు దీర్చే మండపాలను అలంకరించే పనుల్లో యువత, పిల్లలు బిజీబిజీగా కనిపించారు. 45 విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నారని ఎస్ఐ నాగేశ్‌బాబు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్లలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. కాణి పాక వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. 25వ తేదీన స్వామి వారి విగ్రహం ఊరేగింపు, రూ.10 నాణేలతో తులాభారం, 26న హోమాలు, 27న స్వామివారి కల్యాణం, 28న లడ్డు వేలంపాట, 29న శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

మట్టి విగ్రహాలే శ్రేయస్కరం

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే శ్రేయస్కరమని లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం ఆ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అలాగే ఆపద్బాంధవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కూడా వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు జీకే శ్రీధర్, సూర్యనారాయణ, నజీర్, యేళ్ల ప్రభాకర్ నాయుడు, ఎంసీ నాగభూషణం, గణేష్, శ్రీధర్, బీరే మల్లయ్య, ఎం చంద్రమౌళి, ఆపద్బాంధవ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: వినాయక చవితి పండగను శుక్రవారం ఘనంగా జరుపుకునేందుకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాడవాడలా ఈ పండుగను జరుపుకునేందుకు యువకులు ఉత్సాహంగా ఉన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా వినాయకున్ని కొలువు తీర్చేందుకు ఏర్పాటుచేసిన మంటపాలే దర్శనమిచ్చాయి. చెరుకు గడలు, పండ్లు, పూలు, విగ్రహాలను గ్రామాలకు తీసుకెళ్లారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం తరలివచ్చిన రైతులు



విత్తనం కోసం ఎండలోనే క్యూకట్టిన రైతన్నలు

బెళుగుప్ప : సర్వర్ మొరాయించడంతో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ గురువారం మందకొడిగా సాగింది. పలువురు రైతులు విత్తనాలు తీసుకోకనే వెనుదిరిగారు. 80మందికి మాత్రమే పంపిణీ చేశారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు విత్తనాల కోసం పలు గ్రామాల నుంచి రైతులు పెద్దఎత్తున తరలివచ్చారు. గతంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు తీసుకోని రైతులందరికి ప్రస్తుతం ఉచితంగా విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వర్షాలు బాగా కురవడంతో విత్తనాల కోసం రైతులు వ్యవసాయ కార్యాలయానికి వచ్చారు. అధికసంఖ్యలో రైతులు తరలిరావడంతో రెండు పంపిణీ కేంద్రాలను ఏర్పాటుచేసి సజావుగా కొనసాగేందుకు ఏఓ పృథ్వీసాగర్, ఎంపీఈఓలు చర్యలు తీసుకున్నారు. శనివారం కాలువపల్లి, కోనంపల్లి గ్రామాల రైతులకు విత్తనాలు పంపిణీచేయాల్సి ఉంది. సాంకేతిక కారణాలతో సర్వర్ పనిచేసే అవకాశాలు లేకపోవడంతో ఈ గ్రామాల రైతులకు సోమవారం పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

విడపనకల్లు: మండల కేంద్రంలో రైతులకు ప్రత్యామ్నాయ విత్తన పంపిణీని ఎంపీపీ ప్రతాప్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందించే ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి 100 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు వచ్చాయన్నారు. అవసరమైన రైతులందరికీ ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో కొట్టాలపల్లి సొసైటీ అధ్యక్షుడు భీమలింగప్ప, వ్యవసాయాధికారి రాఘవేంద్ర, మండల టీడీపీ నాయకులే చిన్నమారయ్య, హనుమంతు, రామాంజినేయులు, వన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయడానికి అవసరమైన విత్తన పంపిణీ జరుగుతోంది. గురువారం కమ్మూరు, అరవకూరు గ్రామాలకు పంపిణీ చేసినట్లు ఏఓ నాగేంద్ర తెలిపారు. వేరుశనగ విత్తనాలు తీసుకోని రైతులకు మాత్రమే ఇవి అందజేస్తున్న ట్టు తెలిపారు. దాదాపు 10 మందికి మాత్రమే పంపిణీ చేశారు.



విత్తనాన్ని పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రతాప్‌నాయుడు

వీఆర్‌ఓ అవకతవకలపై ప్రాథమిక నివేదిక

బెళుగుప్ప: ఒకరి భూములను మరొకరి పేరున ఆన్‌లైన్‌లో నమోదు చేసి అవకతవకలకు పాల్పడిన గంగవరం వీఆర్‌ఓ గంగన్నపై ప్రాథమిక నివేదిక పంపినట్లు డిప్యూటీ తహసీల్దార్ గోవిందరాజులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారించి ప్రాథమిక నివేదికలు పంపినట్లు డీటీ తెలిపారు. గ్రామానికి చెందిన రైతు పోతన్న సర్వేనెంబర్ 80లో ఆరు ఎకరాల 71సెంట్ల భూమిని 1987లో కొనుగోలు చేశారని, 2016 జూన్‌వరకు ఆన్‌లైన్‌లో పోతన్న పేరు ఉందని, అనంతరం అదే భూమి శ్రీకాంత్ పేరున ఆన్‌లైన్‌లో నమోదైందన్నారు. ఈ భూములకు ఎలాంటి ఆధారాలు ఉన్నాయో తీసుకురావాలంటూ సంబంధిత రైతు శ్రీకాంత్‌కు నోటీసులు ఇస్తున్నామన్నారు. తహసీల్దార్ రాగానే పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

అనాథాశ్రమాన్ని తనిఖీ చేసిన పర్యవేక్షణాధికారి



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఉరవకొండ: మండల కేంద్రంలోని అనాథాశ్రమాన్ని జిల్లా పర్యవే క్షణాధికారి రామసుబ్బారెడ్డి గురువారం తనిఖీ చేశారు. రికార్డులు, పిల్లల వివరాలను నిర్వాహకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్జీఓహోం గుర్తింపు కోసం ఈ సంస్థ నిర్వాహకులు దరఖాస్తు చేసుకున్నారని దీనిపై విచారణ చేయడానికి వచ్చామన్నారు. ఎన్జీఓ హోం నడిపేందుకు జేజే యాక్టు కింద సంరక్షణ, ఆహారం బాగుండాలన్నారు. లేని పక్షంలో ఆ సంస్థలపై 42 యాక్టు కింద జరిమా నా, సంవత్సరం జైలు శిక్ష ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 32 ఆశ్రమాల నుంచి గుర్తింపు కోసం దరఖాస్తులు అందాయన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంరక్షణాధికారి వెంకటేశ్వర్లు, సోషల్ వర్కర్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరు కోసం ఇంటర్వ్యూలు

వజ్రకరూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జాషువా ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని పీసీ ప్యాపిలి, చాబాల, ధర్మపురి, జరుట్లరాంపురం, చిన్నహోతూరు గ్రామాలకు చెందిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్సీ 16, బీసీ 18, కాపు 8 యూనిట్లు మంజూరైనట్టు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల నుంచి 82 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీఓ తెలిపారు. అర్హులకు త్వరలో రుణాలు మంజూరవుతాయన్నారు.

పారిశుధ్య కార్మికుల రిలే నిరాహార దీక్ష

వజ్రకరూరు: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మి కులు, వాటర్ సప్లయ్ కార్మికులు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ దీక్షలకు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, హమాలీ సంఘం, జన విజ్ఞానవేదిక నాయకులు మద్దతు తెలిపారు. పారిశుధ్య, కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్యామల శిబిరానికి చేరుకుని చర్చించారు. కార్మికుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వారు దీక్షను విరమించారు.

ప్రమాదకరంగా కల్వర్టు



శిథిలావస్థలో ఉన్న కల్వర్టు

బెళుగుప్ప: మండలంలోని తగ్గుపర్తి గ్రామ శివార్లలో ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడం ప్రమాదకరంగా మారింది. పైకప్పు కూలిపోవడంతో వాహనచోదకులు భయం భయంగా వెళ్లాల్సిన పరిస్థితి. పైకప్పు కూలి శిథిలావస్థలో ఉండడంతో ప్రత్యామ్నాయంగా కల్వర్టు పక్కనే మట్టిరోడ్డు ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ రోడ్డు కూడా కోతకు గురైంది. బెళుగుప్ప నుంచి అనంతపురం, గుంతకల్లు, తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ రోడ్డుపైనే వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం కురిసిన వర్షాలకు ఈ కల్వర్టు పూర్తిగా దెబ్బతింది. ఎప్పుడు కూలుతుందో ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారు. పట్టణాలకే కాకుండా తగ్గుపర్తి గ్రామానికి చెందిన రైతుల పొలాలు రామసాగరం గ్రామం వైపు ఉన్నాయి. పంటను గ్రామానికి చేర్చుకోవడానికి కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. అధికారులు స్పందించి కల్వర్టు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలంటూ తగ్గుపర్తి గ్రామస్థులతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు.